VISALANDHRA VIJAYAWADA PHONE No. 376

విశాలాంధ్ర

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. H-208

విజయవాడ] 18-2-1964 • మంగళవారం [సంపుటి 13 సంచిక 320

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	పీఠంద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2.60



కంకిపాడు ఉప ఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థి ఘన విజయం

కాంగ్రెస్ అభ్యర్థిపై 1869 ఓట్ల మెజార్టీతో శ్రీ మైనేని లక్ష్మణస్వామి గెలుపు

విజయవాడ, ఫిబ్రవరి 17

కంకిపాడు నియోజక వర్గం నుండి ప్రదేశ్ శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ మైనేని లక్ష్మణ స్వామిగారు 1869 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రైతాంగంపై పన్నుల భారం పెంచి, బంజర్లను పంచక, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానం పట్ల ఓటర్ల నిరసన ఈ ఉప ఎన్నికలో వ్యక్తమైంది

శ్రీ చెన్నుపాటి రామకోటయ్య మృతివల్ల ఈ ఉప ఎన్నిక జరిగింది.

కాంగ్రెస్ తరపున శ్రీ చెన్నుపాటి శేషగిరి రావు, (మాజీ కాంగ్రెసు శాసన సభ్యుని సోదరుడు) కమ్యూనిస్టు పార్టీ తరపున శ్రీ మైనేని లక్ష్మణస్వామి, రిపబ్లికన్‌పార్టీ తరపున శ్రీ యన్. లక్ష్మీనారాయణగారలు పోటీచేశారు

గత ఎన్నికలో శ్రీ మైనేని లక్ష్మణ స్వామి కేవలం 83 ఓట్ల తేడాతో ఓడిపోయారు

1952 ఎన్నికలలో శ్రీ మైనేని లక్ష్మణ స్వామి ఇదే నియోజకవర్గంలో గెలుపొందారు

కృష్ణారావు వాఖ్య

అఖిలపక్ష కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ వై. వి. కృష్ణారావుగారు కంకిపాడు ఉప ఎన్నికపరితం వినగానే ఇలా వ్యాఖ్యానించారు

'ప్రభుత్వ పన్నుల విధానంపైనా, తదితర ప్రజా వ్యతిరేక విధానాలపైనా ఇది ప్రజల తీర్పు ప్రభుత్వం ఇప్పుడైనా ఈ విషయం గమనించి, సత్యాగ్రహోద్యమ కోర్కెలను అంగీకరించడం ఉచితంగా ఉంటుంది."

పదవ తేదీన పార్వతీపురంలో పోలీసు లాఠీఛార్జి ఫలితంగా గాయపడినవారు

'ఇప్పటికైనా ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం మన్నించాలి'

సత్యాగ్రహోద్యమం కమ్యూనిస్టుపార్టీ ప్రదర్శన కాదనేది రుజువైనదని శ్రీ వై. వి. కృష్ణారావు ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 16

"అదనపు శిస్తురద్దు బంజర్ల సత్వర పంపకంకోసం ఫిబ్రవరి 3 వ తేదీన రాష్ట్రంలో ప్రారంభమైన సత్యాగ్రహోద్యమం కేవలం కమ్యూనిస్టుప్రదర్శనం మాత్రమేనని ప్రభుత్వం చేసిన ప్రకటన ఎంత సత్యదూరమైనదో రోజురోజుకు విస్తృతమై, విశాల ప్రజా ఉద్యమంగా ఇది రూపొందిన దానినిబట్టే రుజువు అయింది. ఉద్యమంలో కమ్యూనిస్టుపార్టీతోబాటు అనేక మంది కాంగ్రెసువాదులు, ప్రజా పార్టీవారు, ఇండిపెండెంట్లు, సర్వోదయవాదులు, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాలు, మహిళలు పాల్గొన్నారు వదకొండురోజులలో 19 జిల్లాలకు ఉద్యమం వ్యాపించింది 10 వేలమంది సత్యాగ్రహం చేశారు 2 వేలమంది అరెస్టు అయారు. అందుచేత ప్రభుత్వం ఇప్పుడైనా వాస్తవిక దృష్టి ప్రదర్శించి, ఈ రెండు కోర్కెలను అంగీకరించమని కోరుతున్నాను" అని అఖిలపక్ష కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ వై. వి. కృష్ణారావుగారు నేడు ఒక ప్రకటన చేశారు

పార్టీవిభేదాలకు నిమిత్తం లేకుండా రైతులు [illegible] సత్యాగ్రహంలో పాల్గొన్నవారందరికీ అభినందనలు తెలుపుతూ, ఈ కోర్కెలను ప్రభుత్వం అంగీకరించేవరకు ఉద్యమాన్ని మరింత దీక్షతో సాగింపవలసిందని ఆయన విజ్ఞప్తిచేశారు

శ్రీ వై.వి. కృష్ణారావుగారు తనప్రకటనలో ఇలా తెలియజేశారు

ఈ నెల 3 వ తేదీన 9 జిల్లాలలో 18 కేంద్రాలలో ప్రారంభమయిన రైతుకూలీ సత్యాగ్రహం మొదటివారం పూర్తి అయ్యేటికి 14 జిల్లాలకు వ్యాప్తిచెందింది. 8 వ తారీఖున 47 కేంద్రాలలో 1100 మంది సత్యాగ్రహంలో పాల్గొన్నారు, రెండవ వారంలో ఈ ఉద్యమం మరికొన్ని క్రొత్తజిల్లాలకు, కొత్త కేంద్రాలకు వ్యాపించింది

14 వ తేదీన 19 జిల్లాలలో 78 కేంద్రాలలో 2150 మంది సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

ఈ సత్యాగ్రహోద్యమం కమ్యూనిస్టు ప్రదర్శన మాత్రమేనని ప్రభుత్వం చేసిన ప్రకటన ఎంతసత్యదూరమైనదో రోజురోజుకు విస్తృతమై విశాలప్రజాఉద్యమంగా రూపొందుతున్న పైఘటనలే రుజువు చేస్తున్నాయి

ఈ ఉద్యమంలో కమ్యూనిస్టుపార్టీతో పాటుగా, ప్రజాపార్టీ పాల్గొంటున్నది రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు సత్యాగ్రహాలను ఎక్కువగా సమీకరిస్తున్నాయి

కాంగ్రెసువాదులుతాడేపల్లిగూడెం, జనగామ, పరిటాల, సూర్యాపేట, ఉరవకొండ కేంద్రాలలో తమ జండాలను చేతబూని సత్యాగ్రహం చేయడం అభినందించతగిన విషయం.

500 మందితో మాజీ శాసనసభ్యుడు శ్రీ ఉసవ మానయ్యగారు జోగిపేటలో సత్యాగ్రహం చేశారు ప్రత్తిపాడులో శాసనసభ్యులు శ్రీయం వీరరాఘవరావుగారు, నందికొట్కూరులో శాసనసభ్యులు శ్రీ పి వి కృష్ణారెడ్డిగారు, యలమంచిలిలో సర్వోదయ నాయకులు శ్రీ గెడ్డం సన్యాసిరావుగారు, భీమవరంలో ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు సుబ్బరాతరాజుగారి కుమారుడు శ్రీ, విజయకుమార్ గారు సత్యాగ్రహోద్యమంలో పాల్గొనడం సంతోషదాయకమైన విషయం.

అనేక ప్రాంతాలలో మహిళాదళాలు పాల్గొనటం ఉద్యమ విస్తరణకు మరొక నిదర్శనం.

ప్రదేశ్ యువజన సంఘం పిలుపు నందుకొని అనేక ప్రాంతాలలో యువజన దళాలు పాల్గొనడం శుభదాయకం

ఇంతవరకు 10 వేల మందికిపైగా సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్నారు ఇందులో 2400 మంది అరెస్టు చేయబడి, తరువాత విడుదల చేయబడ్డారు. అనేక ప్రదేశాలలో పోలీసులు అకారణంగా రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరించారు. సత్యాగ్రహులపైన ప్రదర్శకులపైన లాఠీఛార్జి చేయటం జరిగింది.

అదనపుశిస్తు రద్దుకు, బంజరుభూముల సత్వర పంపకం కొరకు కార్యాచరణసమితి పిలుపునందుకొని ఈ ఉద్యమంలో పాల్గొని సత్యాగ్రహం చేసిన సత్యాగ్రహులందరికీ నా హృదయకృతజ్ఞతా పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను

ఉత్సాహంతో పాల్గొని ఉద్యమ నిర్వహణలో అనేకవిధాల సహాయపడిన ప్రజానీకానికి నా కృతజ్ఞత తెలియజేస్తున్నాను. పార్టీ విభేదాలతో నిమిత్తం లేకుండా రైతుకూలీ కోర్కెల కొరకు సత్యాగ్రహంలో పాల్గొంటున్న కాంగ్రెసువారికి నా ప్రత్యేక అభినందనలు.

ప్రభుత్వం మన న్యాయమైన రెండుకోర్కెలను అంగీకరించేవరకు ఉద్యమాన్ని మరింత పట్టుదలతో, నూతన కేంద్రాలకు, రాష్ట్రంలోని నలుమూలలకు తీసుకొనిపోవలసిందిగా ప్రజలందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రభుత్వం ఇప్పుడయినను వాస్తవికదృష్టిని ప్రదర్శించి న్యాయమైన ఈ రెండు కోర్కెలను అంగీకరించాలని కోరుతున్నాను"

శ్రీ కొరటాల ప్రకటన

రేపల్లె, ఫిబ్రవరి 16

అదనపు శిస్తురద్దుకు, బంజర్ల సత్వర పంపిణీకి రాష్ట్రమంతటా సాగుతున్న సత్యాగ్రహోద్యమంలో 14వ తేదీనుండి గుంటూరు జిల్లాలో పాల్గొన్న సత్యాగ్రహులను, వారికి అండగా ఊరేగింపులలో, ప్రదర్శనలలో పాల్గొను [illegible] గుంటూరుజిల్లా అఖిలపక్ష కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ కొరటాల సత్యనారాయణ నేడొక ప్రకటన చేశారు.

గుంటూరు జిల్లాలో ప్రజలు సంతోషంతో స్వేచ్ఛగా వస్తులు చెల్లిస్తున్నారని కలెక్టరు చేసిన ప్రకటన వాస్తవానికి పూర్తిగా విరుద్ధమనీ, శిస్తుకోసంగ్రామగ్రామానరైతుల ఆస్తిని జప్తులు చేయడం, రైతులపై కేసులు పెట్టడం జరుగుతున్నదనీ, వసూలు కావలసిన ఇకాయిల్లోనూ, ఈ సంవత్సరం శిస్తుల్లోనూ నూటికి 40 పాళ్ళు మాత్రమే ఇప్పటికి వసూలయిందనీ శ్రీ సత్యనారాయణ వెల్లడించారు.

శ్రీ సత్యనారాయణ తన ప్రకటనలో ఇలా అన్నారు.

ఇప్పటికి జిల్లాలోని ఏడు కేంద్రాల్లో అనగా గుంటూరు, రేపల్లె తెనాలి, నరసరావుపేట అద్దంకి, గురజాల పట్టణాలలో మొత్తం 112 మంది సత్యాగ్రహం చేశారు. వందలాది ప్రజలు వారికి ఘనంగా వీడ్కోలిచ్చి సన్మానించారు. వేలాదిప్రజలు సత్యాగ్రహోద్యమానికి అండగా ఊరేగింపులు, సభలు జరిపారు. వారందరికి అఖిలపక్ష కార్యాచరణసమితి తరపున అభినందనలు అందజేస్తున్నాను

దిట్టిచ్చి పత్రికలలో అర్థరాత్రియజీవోమెంట్ల ద్వారా రాష్ట్ర రెవెన్యూమంత్రి ప్రచారంచేస్తున్న విషయాలు వాస్తవంకాదని గుంటూరు జిల్లా పరిస్థితులు రుజువుచేస్తున్నాయి. పెట్టబూములపై జిల్లాలో 61-62 లో 55 లక్షలున్న శిస్తు, 62-63 లో 85 లక్షలకు పెరిగింది ఒక్కమాగాణిభూములవిషయంలోఅరుపాయలతరంగల భూములశిస్తు 2-3½ రెట్లు పెరిగింది.లంక భూములకు, చెరువులు, బావులక్రింద భూములకు ఈడట్టం వర్తిస్తుంది. ఈవిధంగా జిల్లాలో శిస్తు గతంలోకన్న 85 లక్షలు పెరిగిందంటువల్ల శిస్తు వసూలుకాక, ప్రభుత్వం జప్తులు చేయవలసి వస్తూంది. ప్రతి గ్రామంలోను ఇలా జప్తులు జరుగుతూనే వున్నాయి.

ఇక బంజరుభూముల విషయం తీసుకొంటే జిల్లాలోని లక్ష ఎకరాలలో 15 వేల ఎకరాలే పంచిపెట్టబడినట్లు ప్రభుత్వ ప్రకటన తెలియజేస్తున్నది ఇందులో 12 వేల రాజకీయ బాధితులకు పంచిపెట్టారు. పేదలకు దక్కింది 3 వేల ఎకరాలే.

అన్ని ప్రజాపోరాటాలలో ప్రథమ శ్రేణిలో నిల్చొన్న గుంటూరుజిల్లా ప్రజానీకం ఈ ఉద్యమంలో కూడ గర్వించదగిన పాత్ర నిర్వహించి, ఉద్యమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను

ప్రభుత్వ పన్నుల విధానం అక్రమమని ప్రజల తీర్పు

విజయవాడ, ఫిబ్రవరి 17

కంకిపాడు నియోజక వర్గం నుండి ప్రదేశ్ శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ మైనేని లక్ష్మణ స్వామిగారు 1869 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు రైతాంగంపై పన్నుల భారం పెంచి, బంజర్లను పంచక, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానం పట్ల ఓటర్ల నిరసన ఈ ఉప ఎన్నికలో వ్యక్తమైంది

శ్రీ చెన్నుపాటి రామకోటయ్య మృతివల్ల ఈ ఉప ఎన్నిక జరిగింది.

కాంగ్రెస్ తరపున శ్రీ చెన్నుపాటి శేషగిరి రావు, (మాజీ కాంగ్రెసు శాసన సభ్యుని సోదరుడు) కమ్యూనిస్టు పార్టీ తరపున శ్రీ మైనేని లక్ష్మణస్వామి, రిపబ్లికన్‌పార్టీ తరపున శ్రీ యన్. లక్ష్మీనారాయణగారలు పోటీచేశారు

గత ఎన్నికలో శ్రీ మైనేని లక్ష్మణ స్వామి కేవలం 83 ఓట్ల తేడాతో ఓడిపోయారు

1952 ఎన్నికలలో శ్రీ మైనేని లక్ష్మణ స్వామి ఇదే నియోజకవర్గంలో గెలుపొందారు

కృష్ణారావు వాఖ్య

అఖిలపక్ష కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ వై. వి. కృష్ణారావుగారు కంకిపాడు ఉప ఎన్నికపరితం వినగానే ఇలా వ్యాఖ్యానించారు

'ప్రభుత్వ పన్నుల విధానంపైనా, తదితర ప్రజా వ్యతిరేక విధానాలపైనా ఇది ప్రజల తీర్పు ప్రభుత్వం ఇప్పుడైనా ఈ విషయం గమనించి, సత్యాగ్రహోద్యమ కోర్కెలను అంగీకరించడం ఉచితంగా ఉంటుంది."

20 వ తేదీన రాష్ట్రంలో 2 వేల కార్యకర్తల ఉపవాసం

హైద్రాబాద్, ఫిబ్రవరి 17

కార్మిక సంఘాల అఖిలభారత కార్యాచరణ సమితి పిలుపు మేరకు, రాష్ట్రమంతటా 2,000 మంది ట్రేడ్‌యూనియన్ కార్యకర్తలు యీ నెల 20 వ తేదీన వివిధ కేంద్రాలలో మూడురోజులపాటు నిరశనవ్రతం పూనగలరని ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ యన్ సత్యనారాయణ నిన్న యిక్కడ తెలియజేశారు.

రాష్ట్ర శాసమండలి ప్రతిపక్ష నాయకులు ఆంధ్రప్రదేశ్ ఆర్. టి. సి. పనివారి యూనియన్ నాయకులు శ్రీమద్గుంమెహబ్బీన్ తాము ఆరోజు రాజధానిలో పారిశ్రామిక ప్రాంతానికి చేరువలోవుండే చార్మినార్ రోల్లకూడలిలో నిరాహార వ్రతానికి పూనుకమించగలమనికూడా ఆయన వెల్లడించారు

'మన తీరజలాలలో ఏ విదేశీ నౌక వచ్చే సమస్య లేదు'

అలా వస్తే ఆక్షేపణ తెలియజేస్తామని లోక్ సభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

భారత భూభాగానికి చెందిన సముద్రజలంలో ఏ విదేశనౌక ప్రవేశించే సమస్యలేదని, ఒకవేళ అదే జరిగినట్లయితే తమ తీవ్ర అభ్యంతరం తెలుపుతామని లోక్ సభలో ప్రధాని నెహ్రూ ప్రకటించారు

అణ్వస్త్రాలతో కూడిన ఏ విదేశ నౌకను తమ భూభాగ జలంలోనికి ప్రవేశించేందుకు అనుమతివ్వమని, అదే విధంగా మరే ఇతర తటస్థ దేశానికి చెందిన భూభాగపు జలంలోకి అటువంటి నౌక ప్రవేశం జరగకుండా ఉండేందుకు తాము చొరవతో ప్రయత్నింపగలమని సింహళ ప్రధాని సిరిమావో చేసిన ప్రకటన భారత ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? దానికి భారత ప్రభుత్వం సమ్మతమేనా? అని సభ్యులొకరు లేవదీసిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ పై విధంగా సమాధానమిచ్చారు.

సింహళ ప్రభుత్వం తీసుకునే చొరవలో తాము భాగస్వాములయ్యే విషయం తనకు తెలియదని అయితే ఏ విదేశనౌక తమ భూభాగ జలములో ప్రవేశించే సమస్య లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

104 కేంద్రాలకు సత్యాగ్రహ వ్యాప్తి

రాజోలు, మంగళగిరి, బాపట్ల, వినుకొండ, గన్నవరం తదితరకొత్త కేంద్రాలలో పికెటింగ్

శ్రీ మాదాల నారాయణస్వామి, పర్వ సత్యనారాయణ, పులుపులు శివయ్య, వేమయ్య, మొదలగువారి నాయకత్వాన

విజయవాడ, ఫిబ్రవరి 17

అధిక శిస్తు చట్టం రద్దుకు, బంజరు భూముల సత్వర పంపిణీకై రాష్ట్ర వ్యాప్తంగా సాగుతున్న సత్యాగ్రహం. ఇప్పటి కందిన వార్తలనుబట్టి నేడు 104 కేంద్రాలలో జరిగింది.

ఒక్క తెలంగాణా ప్రాంతాలోనే 1245 మంది పాల్గొన్నారు. వీరిలో 105 మంది అరెస్టుచేశారు పార్లమెంటుసభ్యులు శ్రీ మాదాల నారాయణస్వామి, శాసన సభ్యులు శ్రీ పర్వా సత్యనారాయణ, పులుపుల వెంకటశివయ్య, శ్రీ కె. రామచంద్రారెడ్డి, శ్రీ స్వర్ణవేమయ్య ప్రభృతులు నేటి సత్యాగ్రహంలో పాల్గొన్నారు

భీమునిపట్నం రాజోలు, బాపట్ల, వినుకొండ, గన్నవరం, జమ్మలమడుగు, గుత్తి, సుల్తానాబాద్ మొదలగుకేంద్రాలలో కొత్తగా సత్యాగ్రహం ప్రారంభమయింది.

మంగళగిరి మండాయతీ అధ్యక్షుడు, బ్లాక్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామక్రిష్ణయ్య, కాంగ్రెసువాది, పిరుకొండ మండాయతీ అధ్యక్షుడు శ్రీ పుస్పవరపు నాగయ్యగార్లు నాయకత్వాన 24 గురు నేడు మంగళగిరి తహసీలు కార్యాలయముముందు సత్యాగ్రహం చేశారు.

అంతకుముందు 300 మందితో పట్టణంలో ఊరేగింపు జరిగింది.

తెనాలి

గుంటూరుజిల్లా తెనాలిలో నేడు 47 మంది వలంటీర్లు రెండు దళాలుగా తాలూకా ఆఫీసు ముందు సత్యాగ్రహం ప్రారంభించారు.

ఒక దళానికి ఈమని బ్లాక్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ రోకం వెంకటేశ్వరరావుగారు, మరో దళానికి తాలూకా వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ కుంచర్ల కోటయ్యగారు నాయకత్వం వహించారు.

పట్టణంలో ఊరేగింపు అనంతరం యీ రెండు దళాలు పుదయం 10 గంటల నుండి తాలూకా ఆఫీసు ముందు పికెటింగు ప్రారంభించాయి.

తహసీల్దార్ తమ సిబ్బందితోసహా కార్యాలయం వైపునే నిలిచిపోయారు, ఆయన సత్యాగ్రహులతోబాటు తమ కార్యాలయం వరాండాలోనే వున్నారు.

బందరులో

బందరు పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మోపర్తుమూడి శ్రీహరిరావుగారి నాయకత్వాన నేడిక్కడ ఒక దళం సత్యాగ్రహం ప్రారంభించింది.

ఈదళంలో వారితో పాటు సత్యాగ్రహం చేస్తున్నవారిలో మృతవీరులు రామారావు తల్లి శ్రీమతి భోగాదుల నాగరత్నమ్మ (70 సం॥), 60 వసోవృద్ధుడు ఉప్పు సత్యాగ్రహ మోదుడు శ్రీ పేర్నీను రాంభొట్లు స్వర్తకారులు శ్రీ దుర్గుహరి చంద్రం పేరిశెట్టి విద్యయ్య (పైర్‌మెన్) గారలున్నారు.

పోలీసులు వారిని అరెస్టుచేసి చిలకలూడి పోలీసుస్టేషన్ గొనిపోయారు.

రేపు మరో పది మంది వ్యవసాయ కార్మికులు జట్టుజట్టుగా సత్యాగ్రహం చేయనున్నది

తాలూకా అంతటా మూడు దళాలు సత్యాగ్రహ ప్రచారం చేస్తున్నవి సత్యాగ్రహ నిధికి ధనధాన్యాదులవలో విరాళాలు సేకరిస్తున్నారు

గుంటూరులో

పెదకాకాని బ్లాక్‌నుండి 31 మంది. శ్రీ పల్లార్లి గంగాధరరావుగారి నాయకత్వాన

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం

హైద్రాబాద్‌లో 21వ తేదీ

హైద్రాబాద్, ఫిబ్రవరి 16

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ఈ నెల 21 వ తేదీ మధ్యాహ్నం 3 గం॥ లకు హైద్రాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జరుగుతుందని, సభ్యులూ, ఆహ్వానితులూ హాజరుకావలెననీ కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారు తెలియజేస్తున్నారు

కరీంనగర్, నిజామాబాద్ వరంగల్ చిత్తూరు, కడప, హర్కాపురం, అనంతపురం శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లా, విజయవాడ దక్షిణ నెల్లూరుజిల్లా ఖమ్మం అదిలాబాద్, మెదక్ జిల్లా కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా కార్యదర్శి కోరుతున్నారు ఈ ప్రకటనే నోటీసుగా భావించవలె ననిహాజ కోరుతున్నారు

సత్యాగ్రహుల కోర్కెలను ప్రభుత్వం గుర్తించాలి

విజయనగరంమండలకాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

విజయనగరం, ఫిబ్రవరి 12

విజయనగరం మండల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎం. వి ఎస్ ఆచారి ఈ విధంగా ప్రకటిస్తున్నారు

"అదనపు శిస్తు చట్టానికి వ్యతిరేకంగా ప్రారంభమయిన సత్యాగ్రహం అంతకంతకు తీవ్రం అవుతూంది మంత్రుల మాటలూ, పువ్వన్నాలు ప్రజల్ని మరింత రెచ్చగొడుతున్నాయి ఏనికి తోడు రెవెన్యూ అధికారుల నిర్బంధచర్యలకు అడుపుఅపులేకుండావుంది అవసరవస్తువుధరలన్నీ పెరగడంతో ప్రజలు దిక్కుతోచకుండా తయారయ్యారు అ నిరాశతో సత్యాగ్రహంలోకి పెద్దఎత్తున వచ్చి చేరుతున్నారు.

ఈ పరిస్థితి కొనసాగితే సత్యాగ్రహాన్ని ఎవ్వరూ నిలపలేరు ప్రజలలో ఎంత ఆవేశం, ఉత్సాహమూవుందో నేను అనేక కేంద్రాలలో చూశాను దీనికితోడు గ్రామాధికార్లు దస్త్రాలు అప్పగింత పెట్టడంఒటి. ప్రభుత్వంఇప్పటికేనా కిక్కు తెచ్చుకుందా లేక రోము తగులబడుతూంటే ఫిడేలు వాయించుకుంటూ కూర్చున్న నీరోలాగ వ్యవహరిస్తుందా? ప్రజాభిప్రాయానికి తలఒగ్గడం ప్రభుత్వానికి అవ

(మిగతా 5 వ పేజీలో)

కంకిపాడు ఉప ఎన్నికలో ఓటింగు వివరాలు

విజయవాడ, ఫిబ్రవరి 17

శ్రీ మైనేని లక్ష్మణస్వామి (కమ్యూనిస్టు)	22,775
శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు (కాంగ్రెస్)	20,906
శ్రీ ఎస్ లక్ష్మీనారాయణ (రిపబ్లిక్)	454

చైనా ఈశాన్య ప్రాంతంలో గింజోవోలో పెద్ద పెద్ద మూలు గనులు ఉన్నట్టు కనుగొనబడింది

భీమవరంలో సత్యాగ్రహదళం తాలూకా ఆఫీసు ఆవరణలోప్రవేశిస్తున్నదృశ్యం

బీహార్ జైళ్ళలో కమ్యూనిస్టు డివెన్యూల దారుణ స్థితి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

కమ్యూనిస్టు డివెన్యూలను, హజారీబాగ్ జైల్‌లోని త్రిపుర శాసన సభ్యులతో పశువులవాడుణంగా చూస్తున్నారనీ, వారిని అనేక యిబ్బందులు పెడుతున్నారనీ, కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా నేడు రాజ్యసభలో విమర్శించారు.

డివెన్యూల నిరాహార వ్రతానికి దారితీసిన ఆ జైల్‌లోని దారుణ పరిస్థితులపట్ల కేంద్ర ప్రభుత్వం వెంటనే తగుదర్శ తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు.

రాజకీయ ఆరోపణలపై నిర్బంధింప బడిన శాసన సభ్యులను పార్లమెంటు సభ్యులను మర్యాదగా చూడాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎ డి మణి, కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చిమన్ లాల్ ప్రభుత్వానికి హితవు చెప్పారు.

బిహార్ జైళ్ళలో డివెన్యూలను అట్టి పెట్టిన తరగతినిబట్టి వారికి సౌకర్యాలుకలిగింతబడుతున్నవనీ, అంతకుమించి నిర్దిష్టమైన ఎర్పాటు లేదైనాపుంటే ప్రభుత్వం విరిచివేస్తుందని శ్రీహజర్నవీస్ సమాధానమిచ్చారు

గుంటూరు కలక్టర్ ఆఫీసువద్ద సత్యాగ్రహం చేశారు. ఈ దళంలో హేమలతా టెక్స్‌టైల్స్ మిల్స్ కార్మికులుకూడా వున్నారు.

గుంటూరు పట్టణంనుండి 21 మంది పట్టణ కమ్యూనిస్టు నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కోట వెంకటేశ్వర్లుగారు ఈ దళానికి నాయకత్వం వహించారు. సత్యాగ్రహులతోపాటు పట్టణ ప్రజల కార్మికులు పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం నుండి ఊరేగింపుగా కలక్టర్ ఆఫీసు పోయారు ఈ రెండు దళాలు కలక్టర్ ఆఫీసులో నినాదాలు ఇచ్చారు. ఆ సందర్భంగా కలక్టరు ఆఫీసు బంద్ అయింది. సత్యాగ్రహులకు పిక్కెటింగు సందర్భంగా ఉదయం 9 గంటలకు పట్టణ ఆఫీసువద్ద జరిగిన సమావేశంలో శ్రీ కనపర్తి నాగయ్యగారు మాట్లాడారు.

ఈరోజు రేపల్లెలో 47 మందితో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పట్టణ కమ్యూనిస్టు నాయకులు

(మిగతా 5 వ పేజీలో)

విశాలాంధ్ర

సైప్రస్‌లో బ్రిటన్ అమెరికాల కుట్రలు

మధ్యధరా సముద్రం తూర్పు ప్రాంతంలో సైప్రస్ దీవి కీలక స్థానంలో వుంది బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఆ దీవిని ఆక్రమించి ఆసియా ఖండంలో తమ సామ్రాజ్యాన్ని కాపాడుకునేందుకు సైనిక స్థావరంగా వినియోగించుకుంటూ వచ్చారు.

సైప్రస్ ప్రజలు విషప్ మకారియాస్ నాయకత్వాన వీరోచిత పోరాటాలు జరిపారు రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఉప్పొంగిన జాతీయ విముక్తి విప్లవాల వెల్లువలో సైప్రస్ ప్రజలు ఎట్టకేలకు బ్రిటిష్ పాలనిసత్వ సంకెళ్లను బద్దలు చేశారు జాతీయ స్వాతంత్ర్యాన్ని స్థాపించుకున్నారు.

కాని బ్రిటిషువారు నిర్మించే సమయంలో భారతఖండంలో మత కలహాల చిచ్చుపెట్టినట్లుగానే, సైప్రస్‌లో గ్రీకు - టర్కిష్ ప్రజల మధ్య తంపులు పెట్టారు. ఈ తగాదాను ప్రజ్వలింపజేయడానికి వీలయినప్పుడల్లా సామ్రాజ్యవాదులు ప్రయత్నించుతూనే వున్నారు.

ఈ మధ్య జరిగిన అలాంటి ఘర్షణను ఆస్కారంగా చేసుకుని సైప్రస్‌లో 'శాంతిరక్షణార్థం బ్రిటిష్ అమెరికన్ ప్రభుత్వాలు తమ సైన్యాలను దించడానికి ప్రయత్నించ సాగాయి. ఈ మంతనాలు జరుపడానికి అమెరికా ఉప విదేశాంగ మంత్రి జార్జి బాల్ ప్రత్యేకంగా వచ్చాడు ఒకవైపు బ్రిటిష్ మంత్రులతో సంప్రదించుతూ రెండోవైపు సైప్రస్ అధ్యక్షుడు విషప్ మకారియాస్‌పై ఒత్తిడి తేవడానికి తీవ్రమైన కన్నాగాలు ప్రారంభించారు

అట్లాంటిక్ యుద్ధ కూటమిలో సభ్యత్వంగల టర్కీని ఈ కుట్రలో పాలికగా సామ్రాజ్యవాదులువినియోగించు చుంటున్నారు సైప్రస్ దీవిలో అల్పసంఖ్యాకులైన టర్కిష్ జాతీయులకు రక్షణపేరుతో పదివేల మంది ఆంగ్లో-అమెరికన్ సైనికులను దించాలని ఒక పథకం వేశారు.

సైప్రస్‌లోసామ్రాజ్యవాదులకుట్రలను వ్యతిరేకించుతూ సోవియట్ ప్రధాని నికితాక్రుశ్చేవ్ తీవ్రనిరసన తెలియజేశారు సైప్రస్‌దీవిలో ఆంగ్లో అమెరికన్ సేనలను దించడమంటే మధ్యధరా సముద్ర ప్రాంతంలో శాంతికి విఘ్నం కలిగించడమేనని ఖండించారు సైప్రస్ సర్వసంహాధికారాన్ని భగ్నంచేసే ప్రయత్నాలను సోవియట్ ప్రభుత్వం సహించబోదని తీవ్రంగా హెచ్చరించారు.

ఈ ప్రకటన సైప్రస్ ప్రజలకు వైర్యోత్సాహాలను కలిగించింది. సైప్రస్ ప్రభుత్వాధ్యక్షుడు మకారియోస్ అట్లాంటిక్ సేనలుతమదేశంలో దిగడానికి సుతరామూ అంగీకరించ లేదు. తమ తగాదాను ఐక్యరాజ్య సమితికి తీసుకువెళ్లడానికి, భద్రతా సమితి ఆధ్వర్యాన శాంతిరక్షణ దళాలనుఏర్పర్చడానికిసైప్రస్‌ప్రభుత్వం అంగీకరించింది, తగాదాపరిష్కారం నిమిత్తం ఆసియా, ఆఫ్రికాఖండాల్లో తటస్థరాజ్యాల,ఐక్య అరబ్‌రిపబ్లిక్, ఇండియావంటిదేశాల- సహాయాన్ని తీసుకోడానికి సైప్రస్ ప్రజలు సుముఖంగా వున్నారు

తమ పన్నాగాలు విఫలమవడంతో బ్రిటన్, అమెరికాలకు కంటగింపుగా వుంది న్యూయార్క్ టైమ్స్‌పత్రికఫిబ్రవరి 9 తేదీలసంచికలో సి యల్. సుల్జ్‌బెర్గర్ యిలా వ్రాశాడు :

"దీర్ఘకాలం అక్కడఅంతర్జాతీయ పోలీసుదళం వుండాలి అట్లాంటిక్ కూటమి నాయకురాలుగా వున్నఅమెరికా యిందులో పాల్గొని తీరాలి కూటమి చీలిపోకుండా కాపాడే బాధ్యతను నాయకత్వం తీసుకోవాలిసిందే.'

ఈ మాటలను బట్టి గ్రీసు-టర్కీల మధ్య శాంతి రక్షణపేరుతో సామ్రాజ్యవాదులు తమ సైనిక స్థావరాన్ని సైప్రస్‌లో నిర్మించాలని తాపత్రయపడుతున్నారని తేటతెల్లమవుతుంది అందుచేతనే ఈ పన్నాగాన్ని బట్టబయలు చేస్తూ సైప్రస్ పత్రిక 'నీకెరీ' యిలా వ్రాసింది

"ఈ పథకం కేవలం సామ్రాజ్యవాదుల దురాక్రమణ ప్లానులను ప్రోత్సాహం చేస్తూంది మా దీవిలో అట్లాంటిక్ సేనలను దిగనివ్వమనేదే దీనికి సైప్రస్ ప్రజల సమాధానం "అని హెచ్చరించింది.

ఈ రోజు వార్తలను బట్టి సైప్రస్ ప్రభుత్వం ఈ సమస్యను భద్రతా సమితి చర్చించాలని కోరిందని తెలుస్తూంది రెండోవైపున ఘర్షణలు జరిగాయనే వంకతో టర్కీ సేనలు సైప్రస్ బయలుదేరబోతున్నాయనే వార్తలు కూడ వస్తున్నాయి.

సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతోనే టర్కీ తయారవుతూందా ? అనే సందేహం సహజంగా కలుగుతోంది. ఏమైనా ప్రపంచ ప్రజలు మాత్రంసామ్రాజ్యవాదులుసైప్రస్‌లో కొత్తరకం వలనపెత్తనాన్ని పునః ప్రతిష్ఠించడాన్ని సహించరు భద్రతా సమితి, ఐ. రా. న. కూడ ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని గమనించుతుందనీ, ఆసియా, ఆఫ్రికా దేశాలు, సోషలిస్టు రాజ్యాలు కలసి బ్రిటన్ - అమెరికాల కుట్రలను భగ్నం చేయగలవని ఆశించుతున్నాం. భారత ప్రభుత్వం తన పలుకుబడిని యిందుకు వినియోగించాలని హెచ్చరించుతున్నాం. భారత - పాకిస్తాన్ తగాదాలో బ్రిటన్ - అమెరికాలు దుర్మార్గంగా వ్యవహరించుతున్నట్లుగానే సైప్రస్‌లో కూడా వ్యవహరించుతున్నాయనే సంగతిని భారత ప్రజలంతా సులభంగానే గ్రహించగలరు

పోలీసులకు ప్రజలకు మధ్య ఘర్షణ

కలకత్తా, ఫిబ్రవరి 17

కలకత్తా మధ్యప్రాంతంలో ఒక పెద్ద జనసమూహానికి ఒక పోలీసు జట్టుకు మధ్య నున్న ఘర్షణ జరిగిన సందర్భంగా పోలీసులు 25 మంది పౌరులను అరెస్టు చేశారు.

భారత రక్షణదళ్ళంక్రింద యిడుపుడు వ్యక్తులను అరెస్టు చేయడానికి పోలీసులు ఆ ప్రాంతానికివెళ్లిన సందర్భంలో ఈ ఘర్షణ జరిగినట్లు చెబుతున్నారు

మొహ్మద్ సలాహుద్దీన్ అనే ఒక మున్సిపల్ కార్పొరేటర్‌ను అరెస్టుచేసే పోలీసులు తీసుకొని వెళ్ళుతుండగా, జనసమూహం పోలీసులపై రాళ్ళురప్పలతో దాడిచేసినట్లు తెలుస్తున్నది

పోలీసు వ్యాన్‌ను నడుపుతున్న డ్రైవరును బాగా గాయాలుతగిలి ఆసుపత్రిలో చేర్చబడ్డాడు

అ తదుపరి పోలీసులు పెద్దబలంతో తిరిగి వచ్చి, ఆ ప్రాంతంలోని 25 మందిని అరెస్టు చేసి తీసుకొని పోయారు

రెండు చోట్ల కాల్పులు

పోర్ట్‌స్మిత్ సియోల్లా ప్రాంతాలలోనూ యిలాంటి ఘర్షణలే మరో రెండు జరిగినట్లు, పోలీసులు జరిపిన కాల్పులలో యిద్దరు వ్యక్తులు గాయపడినట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలో ఒక పోలీసు కానిస్టేబుల్‌కు గూడా గాయాలు తగినట్లు చెబుతున్నారు.

మౌలానా వసీం అహ్మద్ అనే అధ్యక్షుడు రక్షణ దళ్ళంక్రింద రాష్ట్రాన్ని విడిచి వెళ్ళవలసిందిగా పోలీసులు వత్తిడి చేశారు ఆయన నిన్ననే హౌరానుండి రైలులో బయలుదేరి పోయారు. అయితే, ఆయన ఎక్కడకు వెళ్తున్నదీ పోలీసులు చెప్పలేక పోతున్నారు.

ఐ.యన్.టి.యు.సి మధ్యప్రదేశ్ శాఖరద్దు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మధ్యప్రదేశ్ శాఖను రద్దుచేయడానికి ఐ.యన్.టి.యు.సి కార్యనిర్వాహకవర్గం నేడు నిర్ణయించింది

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ వి.వి. ద్రావిడ్‌ను రాష్ట్ర సంఘం వ్యవహారాలను చూడటానికి నియమించింది. తన మంత్రి పదవికి రాజీనామా యివ్వటానికి శ్రీ ద్రావిడ్ అంగీకరించాడు

ఇందోర్ మిల్‌మజ్దూర్ సంఘ్ పనిని చూడటానికి కాశీనాథ్ పాండేను ఐ.యన్.టి.యు.సి నియమించింది.

దేశమంతటా సమైక్య కార్మిక పోరాటానికి దారితీసే కార్యాచరణ

ధరలు పన్నులు విపరీతంగా పెరిగినందువల్ల, వీటిని పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమయినందువల్ల ప్రజలు తీవ్రంగా అసంతృప్తి చెందారు ఈ విషయాన్ని అందరూ అంగీకరించారు చివరకు ధరల స్థిరీకరణ సాధనలో ప్రభుత్వం విఫలమయిందని .జీవనవ్యయం చుక్కల సందుకుందనీ ప్రజలను దుర్భర కష్టాలు పాలుచేసిన గుత్తాధిపతులు కోట్లు గడిస్తున్నారని కాంగ్రెస్ నాయకత్వంకూడ అంగీకరించింది మరి ఏమిటి దీనికి విరుగుడు ?

దీనికి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించే కార్మికోద్యమం, అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు చెందిన కార్మిక సంఘాలు స్పష్టమైన ఎజండానాన్నిచ్చాయి. వేతనాలు కరువుభత్యం, బోనసు, రైతులకు గిట్టుబాటుధరల బ్యాంకుల జాతీయకరణ సమస్యలపై కార్మికులు, రైతులు క్రమంచే మధ్యతరగతి ప్రజలు కార్యరంగంలోకిదూకారని, 1963 సెప్టెంబరు 13న ఢిల్లీకి జరిపిన మహాయాత్ర ప్రజల సంసిద్ధతను స్పష్టం చేసింది.

ఆ తరువాత తీసుకోవలసిన చర్య, వేతనాల సమస్యపైన అనేక కేంద్రాలలో మోసపూరితమైన జీవన వ్యయ సూచికలను సంస్కరించి కరువుభత్యాన్ని సూచికలతో జోడించటంపైన కార్యాచరణకు పూనుకోటం, ఈ మోసపు జీవనవ్యయ సూచికకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమం అద్భుతమైన శక్తిగా రూపొందింది. ముఖ్యంగా భారతదేశంలో గుత్త పెట్టుబడికి ప్రధాన కేంద్రాలనదగిన బొంబాయి, అహమ్మదాబాద్ నగరాలలో ఈ ఉద్యమం మరింత బలాన్ని పుంజుకుంది 1963 ఆగస్టు 20 న బొంబాయి నగరంలో ఒకరోజు సార్వత్రిక సమ్మె జరిగింది

కార్మిక సంఘాల అఖిలభారత మహాసభను ఎ.ఐ.టి.యు.సి ప్రారంభించింది అధిక ధరలు, అధికపన్నుల తగ్గింపుకు, వేతనాలు కరువుభత్యం పెరుగుదలకు, జాతీయకరణకు, సాగే జాతీయ ఆందోళన కార్యక్రమాన్ని డిసెంబరు 13 వ తేదీన ఈ మహాసభ ఆమోదించింది, ఆ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జాతీయఆందోళనకమిటీ నొకదానినినియమించడం జరిగింది తమ డిమాండ్సును నెరవేర్చడానికి తగు చర్యలు తీసుకోవటంలో ప్రభుత్వం గుత్తాధిపతులు విఫలమయితే అఖిలభారత స్థాయిలో సార్వత్రిక సమ్మె జరగగలదని, జాతీయ సమ్మె, హర్తాల్ అనివార్యమవుతాయని వారికి ఆ మహాసభ హెచ్చరించింది.

బొంబాయి, అహమ్మదాబాద్ నగరాలలో ఈ ఆందోళన విజయాలను సాధించింది. నిపుణుల కమిటీ ముందు జీవనవ్యయసూచి మోసమని నిరూపించబడింది, ఈ ఆందోళన విస్తృతమవటం, పెద్ద పెద్ద బహిరంగసభలు, ప్రదర్శనలు జరగటాన్ని గమనించిన మహారాష్ట్రా, గుజరాత్ ప్రభుత్వాలు రెండూ, పెంచిన కరువుభత్యాన్ని చెల్లించవలసిందిగా పరిశ్రమల యజమానులకు ఉత్తరువులిచ్చింది.

ఉద్యమం రోజురోజుకీ విస్తృత మవుతున్నదిఎప్పుడైతే బొంబాయి అహమ్మదాబాద్ సూచికలు మోసమనినిరూపించబడ్డాయో అఖిలభారత సూచికకూడ మోసమని నిరాకరించలేని పరిస్థితి ఏర్పడింది అయితే కొన్ని నగరాలలో ఇంకా పరిశీలన జరగవలసివుంది. పలితంగా ప్రభుత్వోద్యోగులు కూడ ప్రదర్శనలు చేయడం ప్రారంభించారు

ఈ విధంగా రూపొందుతున్న పెద్ద ఉద్యమాన్ని, డిమాండ్సు అరికట్టేందుకు నెలకు ప్రమోజనమా పొందలేదు చిన్నరకం పరిశ్రమలలో ఎనిచేసే కార్మికులు వేతనాలపెరుగుదలకై తమ పొంతభాగాన్ని అనుసరించవలసిఉంది

ప్రభుత్వరంగంలోని పరిశ్రమలు, ఇనుము, ఉక్కు పరిశ్రమలు, బొగ్గుగనులకు చెందిన కార్మికులు ఇంకా కార్యరంగంలోకి దుముకవలసిఉంది నికరకరువు భత్యపద్ధతిని బద్దుగొట్టాలి కలకత్తా జంషెడ్‌పూర్, మద్రాసు తదితర నగరాలలోని సూచికలను బహిర్గతంచేయాలి, యజమానులమంది పెంచిన కరువుభత్యాన్ని పొందాలి బోనసు కమిషన్

శ్రీ యస్.ఎ. డాంగే

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి

రు 110 జీతం గల ప్రభుత్వ ఉద్యోగులకరువు భత్యం రు 2 లు పెంచుమా భారత ప్రభుత్వం ప్రకటించింది అదేవిధంగా ఇతర ఉద్యోగులకు రూ 10 రూ వరకు కరువుభత్యం పెంచుతూ ప్రకటించింది ఆ విధంగా జీవన వ్యయసూచికల్లోని లోపాన్ని పరోక్షంగా ప్రభుత్వంకూడ అంగీకరించింది

ఉద్యోగులలో అధిక సంఖ్యాకులు ఈ రెండు రూపాయల కరువుభత్యం పెరుగుదలను వ్యతిరేకించటం పరియైనదే, వారు దీనికి తీవ్ర అసమ్మతిని భాయంగా తెలియచేస్తారు.

కాని, అఖిలభారత వ్యాప్తిగాగల ఉధృత ఆందోళన రూపాన్ని ఇంకా ఆ ఉద్యమం పొందలేదు. మిగిలిన పెద్ద పెద్ద పారిశ్రామిక కేంద్రాలు ఇంకా కార్యాచరణలోకి దిగలేదు. నికరమైన కరువు భత్యాన్ని పొందుతున్న కార్మికులు మోసపు జీవనవ్యయ సూచి బూర్జుతమయినప్పటికి దానివలన ఎటువంటి తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. దానికి వ్యతిరేకంగా యజమానులు అప్పుడే తమ నీద ప్రదర్శాన్ని ప్రారంభించారు.

అఖిలభారత మహాసభ నియమించిన జాతీయ ఆందోళన కమిటీ ఫిబ్రవరి 3 న హైదరాబాద్‌లో సమావేశమయి పరిస్థితిని సమీక్షించింది. మూడు దశలతో కూడిన కార్యాచరణ కార్యక్రమాన్ని ఆ కమిటీ రూపొందించింది ఫిబ్రవరి 20 నుండి 23 వరకు నిరాహారదీక్ష, మార్చి 7 న ప్రదర్శనలు, ఏప్రియల్ 6 న పార్లమెంటు ముందు కార్మిక సంఘాల అఖిలభారత సత్యాగ్రహం జరపాలని ఆ సమావేశం నిర్ణయించింది

మన కార్మికులనుండేగాక, ఇతరులనుండి కూడ ఈ కార్యక్రమ ప్రకటన కొన్ని ప్రశ్నలను లేవనెత్తింది

సాధారణ సమ్మె

అఖిలభారత సాధారణ సమ్మె నినాదాన్ని ఆందోళన కమిటీ ఎందుకివ్వలేదు ? ఆ మాటన లేక అటువంటి కార్యక్రమ అస్త్రం మహాసభ తీర్మానంలోనే ఇమిడివుంది

బొంబాయి తదితర కేంద్రాలలో ఈ సమస్యపై సాధారణసమ్మె జరుగగా నిరాహార దీక్షను ప్రారంభించటం ఎందుకు ?

జాతీయ ఆందోళనకమిటీ ముందు ఈ సమస్యలన్నీ ఉన్నాయి

అఖిలభారత స్థాయిలో సాధారణ సమ్మె జరపటం తేలికైన విషయం కాదు. అది తీవ్రమైనది విస్తృత ప్రయత్నంలో కూడినదీను పైగా ఇప్పుడున్న పరిస్థితులలో ఒకే ఒక్క సంస్థ అందుకు పూర్తి బాధ్యత వహించడం చిన్న విషయమేమీకాదు. అందుచేత దానిని మన లక్ష్యంగా పెట్టుకున్నాం దానికై మన మంతా ఇతోధికంగా ఉద్యమాన్ని పదపాలి

నిర్బంధబోనుస పథకానికి, పన్నులకు వ్యతిరేకంగా గత సంవత్సరం మనం ఉద్యమం ప్రారంభించినప్పటినుండి దేశంలో అన్ని ఆలోచనా ధోరణులకు చెందిన కార్మిక సంఘాలన్నీ కార్యాచరణకు పూనుకొంటున్నాయి కాని ఈ కార్మిక సంఘాలన్నిటి కార్యాచరణ ఒక సమైక్య అఖిలభారత రూపాన్ని ఇంకా పొందవలసివుంది. ఎందుచేతనంటే, రాజకీయ విభక్తతలు నిర్మాణ సంబంధమైన పోటీలు, అభివృద్ధి నిరోధకుల విఘ్నకర పాత్రను అధిగమించవలసి వుంది.

ఈ అవరోధాలున్నప్పటికి ఉద్యమం పెరుగుతోంది. అఖిలభారత స్థాయిలో కార్యాచరణకు దిగాలని బాంబే కేంద్ర సంఘాలు తమకు తామాగా యోచిస్తున్నాయి కనీసం స్వతంత్రంగా నైనప్పటికి అఖిలభారత స్థాయిలో అంగీకృతమైన కాలంలో ఒకేసారి సమిష్టి కార్యాచరణకు ఈ సంఘాలన్నీ అంగీకరించే పక్షంలో, ఈ దేశంలోని గుత్త పెట్టుబడులను ప్రజాసీకం కంపింప చేయగలదు అందుచేతనే వెనువెంటనే అఖిలభారత సమ్మెకు ఆందోళన, కమిటీ ఏలుపివ్వకుండా సన్నాహక కార్యక్రమాన్ని రూపొందించింది.

ఉన్నత కార్యాచరణ స్థాయికి చేరని లేక మరొక విధంగా ఆటంకపరచబడ్డ పరిశ్రమలు (గనులు లేక ఇనుము పరిశ్రమ) ను దృష్టిలో ఉంచుకొని నిరాహార దీక్షను ఎంచుకోటం జరిగింది

పార్లమెంటుపైన, దృష్టిని కేంద్రీకరించేందుకు, పన్నులు, బడ్జెటు, అఖిలభారతస్థాయి లక్ష్యసరాలపైన సంప్రదాయక సత్యాగ్రహ రూపాన్ని ఎంచుకోవటం జరిగింది.

పార్లమెంటు శాసనసభలు సమావేశమవుతున్న ఈ సందర్భంలో, పైగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే సమయంలో ప్రజలందరి దృష్టి అంతా పన్నులపైనే ఉంటుంది అధిక ధరలకు గుత్తాధిపతుల సంపద పెరుగుదలకు, ప్రజల కష్టాలకు ఈ పన్నులు మూలకందాలు,

అదుచేత బట్టలు, కిరసనాయిలు, టీ, కాఫీలపైన నున్న ఎక్సైజ్ పన్నులను తగ్గించాలని ఆందోళనకమిటీ డిమాండ్ చేసింది. వచ్చే కొద్దిరోజులలో పన్నులకు వ్యతిరేకంగాను, జాతీయకరణకు అనుకూలంగాను మన మంతా

చాకో రాజీనామా వార్త

తనవద్ద సమాచారంలేదని శ్రీ స్కాడార్ ప్రకటన

మద్రాసు ఫిబ్రవరి

కేరళ హోంమంత్రి శ్రీ చాకో రాజీనామా చేయడానికి తన సంసిద్ధతను తెలియజేశారు విషయం తమకేమీ తెలియదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌నాడార్ నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు

కేరళ రాష్ట్ర శాసనసభా పార్టీ సమావేశం అనంతరం తనకా విషయం వర్తమానం రావచ్చని ఆయన అన్నారు.

కార్యాచరణకు దిగాలి

ఐక్యతే విజయ

ఆందరూఐక్యమయితే అఖిలభారతసమ్మె ప్రారంభిద్దాం దేశంలో అటువంటి సమ్మె జరగటం ప్రపంచమం భారత కార్మికోద్యమానికి ఇది తోడ్పడుతుంది.

మన డిమాండ్సును మనం సాధించి తీరతాం. బొంబాయి అహమ్మదాబాద్‌లో జరిపిన పాక్షిక కార్యాచరణపల్లతలెండువ్రాంతాలలో కార్మికులు దాదాపు 5 కోట్ల రూపాయల కరువుభత్యాన్ని పొందగలిగారు ఇది స్వల్ప విషయంకాదు ప్రజావిజయాలు గణంగా కార్మికుల మనస్థైర్యం అధికతరంగా పెరిగింది.

అఖిలభారత కార్యాచరణ ఇంకా మహత్తర విజయాలను పొందుతుంది. ఎంతచేతనంతో ధ్యాంతింగు పరిశ్రమ బలగుత్తాధిపతులు వెన్నెముక బ్యాంకుల జాతీయకరణద్వారానూ ప్రభుత్వవిధాన మార్పిడిద్వారాను దానినిబద్దలు కొట్టనిదోకోట్లాచిత్రమజీవులకునిజమైన సౌఖ్యం లేదు ఈ విజయానికిగాను, ఆందోళనకమిటి రూపొందించిన మూడుదశల కార్యక్రమాన్ని ఎ.ఐ.టి.యు.సి సంఘాలు, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నిర్వహించాలి ఈ ఎజండాను కార్మికులందరినీ ఐక్యపరచాలి ఈ కార్మికవర్గం, రైతాంగం, మధ్యతరగతి ప్రజాసీకం ముఖ్య డిమాండ్సు సాధనకై అఖిలభారత కార్యాచరణ - సాధారణసమ్మెను జయప్రదమయ్యేలా రూపొందించడంలో అభివృద్ధికర పార్టీలను, కార్మిక సంఘాల కేంద్రాలన్నిటిని ఆమోదించేయాలి.

1 కార్యాచరణ దిగ్విజయమయ్యేటానికై అందరూ సహకరించండి.

2. డిమాండ్సు సాధనకై అఖిలభారత కార్యాచరణ జరగాలి

3. మా డిమాండ్సు ప్రజల ప్రయోజనాలకు తీర్చటానికేగాక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా, జాతీయ గుత్తపెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ఆర్థిక వ్యవస్థను రక్షించటం సంక్షోభంనుండి దేశాన్ని కాపాడటం కూడ నెరవేరుస్తాయి

—('న్యూయేజ్' ఫిబ్రవరి 16)

తూర్పుజర్మనీ ప్రభుత్వాన్ని భారత దేశం గుర్తించవలసిన ఆవశ్యకత

జర్మన్ డెమోక్రటిక్ రిపబ్లిక్ (తూర్పు జర్మనీ) నుండి ఉప ప్రధానమంత్రి బ్రూనో బూష్నర్ నాయకత్వాన ఒక అధికార ప్రతినిధివర్గం జూన్ 14 వ తేదీనాడు భారత ప్రభుత్వం అతిథులుగా భారత దేశానికి వచ్చారు.

చరిత్రలో మొదటి జర్మన్ శాంతి రాజ్యమైన సోషలిస్టు జర్మనీకి భారతదేశానికి మధ్య పెరుగుతున్న ఆర్థిక సాంస్కృతిక సంబంధాలకు చిహ్నం ఈ ప్రతినిధివర్గ ఆగమనం.

ఇండోనేషియా, కాంబోడియా, బర్మా, సింహళ దేశాలు సందర్శించిన తర్వాత యీ ప్రతినిధి వర్గం భారతదేశం చేరుకుంటున్నది

ఈ దేశాలలోని ప్రెసిడెంటు సోకర్నో, నరోదమ్ సిహానొక్, జనరల్ నేవిన్, ప్రధాని సిరిమావో బండారనాయకే మొదలైన అనేక ప్రముఖ రాజకీయ వేత్తలతో ఈ ప్రతినిధి వర్గం చర్చలు జరిపింది.

జర్మన్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడాన్ని గురించీ, తూర్పుజర్మనికి ఈ దేశాలకూ మధ్య ఆర్థిక సాంస్కృతిక సంబంధాలను అభివృద్ధి పరిచే తర్యాల గురించీ, జర్మన్ ప్రతినిధివర్గం ఈ దేశాల ప్రముఖ రాజకీయ వేత్తలతో ఉపయోగకరమైన దీర్ఘ సంభాషణలు జరిపింది ఈ ప్రాంతంలో జర్మన్ శాంతి రాజ్యాన్ని అలక్ష్యం చేయరాని యథార్థంగా గుర్తిస్తున్నారనే విషయాన్ని ఈ శాంతి దూతలకు లభించిన ప్రశంసలు ధృవపరుస్తున్నాయి.

ఎల్బిమజర్మనీనుండి భారత దేశానికి 'సౌహార్దయాత్రలు' చేసేవాళ్ళతో పోల్చి చూస్తే యీ తూర్పు జర్మనీ రాజకీయవేత్తలకు, అనన్య సామాన్యమైన రాజకీయ చరిత్ర వున్నట్లు తెలుస్తుంది.

సోషలిస్టు జర్మనీ ప్రతినిధులు ఫాసిస్టు వ్యతిరేక పోరాటం జరిపినవాళ్లు జాతీయ విముక్తి ఉద్యమాలవల్ల గాఢమైన సానుభూతిగలవాళ్లు, భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రత్యక్షంగా మద్దతు యిచ్చిన వ్యక్తులు

ఉదాహరణకావాలంటే, 1939 సెప్టెంబర్‌లో కాంగ్రెస్ కార్యవరం ఫాసిజాన్ని హిట్లర్ దురాక్రమణనూ నిర్ద్వంద్వంగా ఖండిస్తూ చరిత్రాత్మకమైన వార్తాతీర్మానం చేసినప్పుడు, మహాత్మా గాంధీ అత్యంత తీవ్రంగా హిట్లర్‌ను ఖండించినప్పుడు, అంతకుముందు ఆఫీసు ఉద్యోగిగా వుండిన లూష్నర్, హిట్లరు రాజ్యంలో జైల్లో ప్రస్తుతంవుండినాడు, అనేక దేశాలు వేలాది దేశభక్తులు ప్రాణాలు గోల్పోయిన కాన్సెంట్రేషన్ కాంపుల్లో లూష్నర్ మొత్తం తొమ్మిది సంవత్సరాలు గడిపినాడు

హెడ్ విష్నర్ అనే మరొక ప్రతినిధి 1938 లో మహాత్ముని వార్తా ఆశ్రమంలో సత్యాగ్రహం వుండినాడు జర్మనీ నుండి భారత దేశానికి వస్తూనే ఆయన నేరుగా పైజాపూర్ కాంగ్రెసు మహాసభకు పోయినాడు మన జాతీయ ఉద్యమంలోని అనేక పైకి విదులమనూ, రాజకీయ విదులనూ మహాత్ముని వ్యక్తిత్వాన్నీ ఆయన చాలా ప్రశంసించి భారత స్వాతంత్ర్య పోరాటానికి సహాయపడాలనుకున్నాడు గాంధీజీకి ఆయనమీద అభిమానం కలిగి ఆశ్రమంలో చేర్చుకున్నాడు

యుద్ధం ప్రారంభమైనప్పుడు ఆయన కాకారిగా మారినాడుకూడా. బ్రిటిషు సామ్రాజ్యవాదులు ఆయన్ను ఏడు దీర్ఘ సంవత్సరాలు అహమ్మద్‌నగర్ జైల్లో నిర్బంధించినారు

కొత్త జర్మనీ రాయబారులు

పశ్చిమ జర్మనీలోని మాజీ నాజీలతోపోలిస్తే యీకొత్తజర్మనీ నాయకులవీ ప్రజలవీ వ్యక్తిగత చరిత్రలూ సంప్రదాయాలూ యెంతో విన్నంగా కనపడతాయి పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు లూబ్కే మొదలుకొని ధాన్సలర్ రక్షణోద్యోగి బన పీటర్స్ వరకు దుశ్చరితులైన మాజీ నాజీలు పశ్చిమ జర్మనీ ప్రభుత్వాగా

పి. కున్హనందన్

లలో అన్నిటిలోనూ చొచ్చుకొని వున్నారు ఈ పీటర్స్ 1943 లో యూదులను హత్య చేసిన నేరాలకు ఈ మధ్య అరెస్టుచేయబడి గత ఆదివారంనాడు జైల్లో ఆత్మహత్య చేసుకున్నాడు

పశ్చిమ జర్మనీ విదేశాంగ విధానం దురాక్రమణకూ నయా వలసత్వానికి అంకితమైంది శాంతియుత సహజీవనమూ అతిక్రమణమూ, అనే సూత్రాలు కలిగిన భారత విదేశాంగ విధానంతో తూర్పు జర్మనీ విదేశాంగ విధానానికి చాలా సామ్యాలున్నాయి. తూర్పుజర్మనీ ప్రభుత్వం, జర్మనీ అణ్వాయుధ ధారణకు వ్యతిరేకం అణ్వస్త్రరహితమండలాల ఏర్పాటును ప్రతిపాదిస్తుంది, సంపూర్ణ నిరాయుధీకరణను ప్రోత్సహిస్తుంది; అంతర్జాతీయ సంస్థలలో భారత ప్రభుత్వంచేసే శాంతి ప్రయత్నాలకు తోడ్పాటు యిస్తుంది

గోవాను విముక్తి చేసినందుకు నెహ్రూను పశ్చిమ జర్మన్లు ఖండిస్తూ వుండిననాడు,గోవాను విముక్తంచేసినందుకూవలసతత్వసామ్రాజ్యతత్వ దుష్టత్వాలను భారత భూభాగం నుండి తొలగించి నందుకూ నెహ్రూను తూర్పు జర్మనీ ప్రధాన మంత్రి అభినందిస్తూ టెలిగ్రాం పంపినాడు

కాశ్మీర్ సమస్యమీద భారత దేశ అభిప్రాయాన్ని తూరుజర్మనీఖలపరుస్తున్నది మనదేశ సరిహద్దుల మీద జరిగిన చైనాదాడికి తూర్పు జర్మనీ విచారం ప్రకటించింది భారత దేశంమీద దాడి చేసినందుకు చైనాను, 1963 మహాసభలో వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ బహిరంగంగా ఖండించినాడు సోషలిస్టు వ్యవస్థలోని నాయకుల్లో చైనాను ఖండించిన మొదటివాడు ఉల్‌బ్రిక్ట్

బెర్లిన్‌లోని చైనా రాయబార కార్యాలయం భారతదేశంమీదా, యితర సోదరపార్టీలమీదా వ్యతిరేక ప్రచారం చేస్తూవుండగా, చైనా రాయబారిని తూర్పు జర్మన్ విదేశాంగమంత్రి బహిరంగంగా ఖండించినాడు భారత దేశాన్నీ, నెహ్రూనూ దురాక్రమణదారులుగా చిత్రించే రాయ్‌మెంటరీ చిత్రాన్ని చైనా దౌత్యగతనంగా తూర్పు జర్మనీలోకితెచ్చినప్పుడు,తూర్పుజర్మనీ ప్రభుత్వం దాన్ని వెంటనే బహిష్కరించింది శాంతియుతమైన భారతదేశంతో తగవు పెట్టుకున్నందుకు చైనాను విమర్శించే వ్యాసాలు తూర్పు జర్మనీలోని ప్రముఖ పత్రికలు ప్రచురించినాయి

తూర్పు జర్మనీకి సంబంధించిన యథార్థాలు యివి కానీ పశ్చిమ జర్మనీ వర్ధించే దూషణలనూ నిందలనూ భారత ప్రభుత్వం కిక్కురుమనకుండా భరిస్తున్నది పశ్చిమ జర్మనీ నుండి మనకు సహాయం వస్తున్నది గనుక యిది అవసరం అనే వాదంకూడా ఒకటి వుంది.

గత పదేండ్లలో పశ్చిమ జర్మనీతో మనం చేసిన వ్యాపారంలో, నష్టపోయిన విదేశీ మారకం. మూడు పంచవర్ష ప్రణాళికల కాలంలోనూ పశ్చిమ జర్మనీనుండి మనం పొందిన సాయానికి రెండింతలుగా ఉందనే విషయాన్ని ఎవరూ దాచలేరు.

1964 జనవరి వరకు భారత దేశం పశ్చిమ జర్మనీ నుండి అన్నులు, రుణాల రూపంలో మొత్తం 8478 మిలియన్ మార్కులసహాయం పొందినట్లు పశ్చిమ జర్మనీ అధికార వర్గాలు ప్రకటించాయి. (ఈ డబ్బులో హెచ్చు భాగం పశ్చిమ జర్మనీకి భారత ప్రభుత్వ రుణంగా నేటికి పరిణమించింది ఈ మొత్తంపై 6శాతం వడ్డీ మనం చెల్లిస్తున్నాము.

వ్యాపారంలో నష్టం

పై వర్గాల నుండే ఈ క్రింది సమాచారం కూడా తెలుస్తున్నది.

జనవరి 1954 నుండి, నవంబరు 1963 వరకూ పశ్చిమ జర్మనీతో వ్యాపార ఫలితంగా భారతదేశానికి సగటున 5881 మిలియన్ మార్కుల తరుగు లేలింది (భారతప్రభుత్వం అందనాల ప్రకారం ఈ అంకె ఇంకాహెచ్చు.)

పశ్చిమ జర్మనీతో వ్యాపారం అంతాదాదాపుగా జరుగుతున్నది తూర

రేడియో

బుధవారం, ఫిబ్రవరి 19
శక 1885 మాఘ 30

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం. 6-35 వార్త విశేషాలు. 6-40 అం వా 6-45 భక్తి 6-50 సూక్తిముక్తావళి. 7-00 తె. 7-15 చలురంగాలు 7-30 వింజమూరి 8-00 అం వా. 8-10 హై ఎలె 10 హై వలె. 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 10-40 క్రికెట్ కామెంటరీ. 12-10 ఉ॥ పాఠశాలలకు (ఉర్దూ) 12.30 వి రికే 1-00 హిందీ సంగీతం. 1-30 ఖయాల్. 1-50 హిం. వా. 1-50 తె. వా 2-00 వి వలె. 2-10 ఉ వా. 2-20 హై వి. 2-30 విరాప సంగీతం. 2-35 క్రికెట్ కామెంటరీ 3-20 సమాప్తి

4-05 క్రికెట్ కామెంటరీ 5-05 సమాప్తి సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాం. వా 6-15 ప్రస్తుతాంశం 6-20 వృద్ధ శ్రోతలకు 7-00 తె వా 7-15 గణేశ్వర్ కా ఎంట్ (ప్రసంగం, హిందీ). 7-30 హై వి. వలె. 8-00 వి. రికే 8-30 ఖాదర్ 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం వా. 9-15 ఉ. వా. 9-30 వి. రికే 9-45 నాటక (ఉర్దూ). 10-[illegible] ఖయాల్. 10-35 సమాప్తి - జనగణమన.

హైదరాబాద్ - బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-30 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై. ఎ. వలె; 7-45 సమాప్తి.

60.02 మీ (4990 కిలోసై.)

8-00 హై ఎ వలె. 9-30 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
[హైదరాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 10-40 హై ఎ వలె. 12-10 వాద్యకదంబం: 12-30 హై ఎ. 2-00 ఎస్. బాలాంబ. 2-30 హై. ఎ. 3-20 సమాప్తి

4-00 హై ఎ వలె. 5-05 సమాప్తి సాయంత్రం 6-00 హై ఎ. వలె. 6-20 పిల్లలకు. 7-00 తె. వా. 7-15 గ్రామ్ఫోన్ 7-30 వేణువు. 8-00 హై. ఎ. వలె 8-30 టి బృంద. టి ముక్త 8-55 హై వలె. 9-15 ఆంగ్లమున: 9-25 విరాప గీతం. 9-30 హై ఎ. వలె. 9-45 సంగీతం 10-35 సమాప్తి - జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ 7-00 తె వా: 7-15 వాద్యగోష్ఠి 8-00 మాతృదినాలు (రూపకం) 7-45 8-00 అం వా 8-15 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)

41.90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం 12-00 కార్మికుల కార్యక్రమం. 12-30 మ ఎ. వలె. 1-00 కదంబం. 1-40 అం. వా 1.40 గీత మంజరి. 1-50 వా: 2-00 మధురగీతం 2-10 మ. ఎ 2-35 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం. 6-00 అం. వా 6-05 మ ఎ వలె. 6-20 పరిణ సూచన. స్థానిక ప్రకటనలు జ్ఞాపకాలు (ఆంగ్లం). 6-30 కార్యక్రమం (తమిళం). 6-35 నాటిక (తమిళం) 7-00 కదంబం 7-0 తె వా 7-15 బృంద వాద్యం. 7-30 ఎమ్ ఎస్. విశ్వనాథం. 7-45 రాసవున్న మన సోదరులు కామెంగ్ పంతీయులు (ఆంగ్లం) 8-00 నిజరూపాలు (తమిళ) రచన ఎమ్ హనుమంతరావు. 9-00 ఎమ్ ఎస్ విశ్వనాథన్. 8-50 ప్రస్తుతాంశం: 9-00 అం వా 9-15 ఆంగ్లమున 9-30 వి రికే. 9-45 పాశ్చాత్యసంగీతం 10-30 అం. వా. 10-35 సమాప్తి - జనగణమన.

1964-65 విజయవాడ నగర మునిసిపల్ బడ్జెట్ : ఒక పరిశీలన

ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ రెండవ పెద్ద పట్టణం 1961 లెక్కల ప్రకారం జనాభా 233000 ఈ క్రింది లెక్కలు పట్టణ అభివృద్ధినీ జనసమ్మర్దాన్నీ తెలియజేస్తాయి.

సంవత్సరం	వైశాల్యం	జన సంఖ్య	చ॥మైలుకు జన సంఖ్య	మొత్తం ఇండ్ల సంఖ్య	చ॥ మైలుకు ఇండ్లు
1888	5 5 చ॥మైళ్లు	9 336	1 697	1,888	343
1941	9 25 చ॥మైళ్లు	92 731	10,025	—	—
1961	9 25 చ॥మైళ్లు	2,33,000	27,027	47 500	5 135

పట్టణం అభివృద్ధిచెందుతున్న దానికి తగ్గట్టు సదుపాయాలు సమకూర్చడంలో ప్రభుత్వం తోడ్పడుట లేదు పట్టణము కృష్ణా నది ఒడ్డున వున్నా, నీటికి నీటికి కరువుగా నే వుంది భూగర్భ మురుగు నీటి పారుదు సౌకర్యం లేదు. అందువలన పట్టణ మంతా దోమల మయమై బీద - బిక్కి బాధలతో వుండగా, సొమ్ము పెట్టి భవనాలు కట్టుకున్న వారుకూడా సుఖంగా నివసించవద్గి ఎర్పిస్థితు లేవు పట్టణ ప్రజారోగ్యం సన్నగిలి ప్రతి సంవత్సరం అనేక అంటువ్యాధులువస్తున్నాయి

కారణ మేమిటి ?

ఈ పరిస్థితులకు కారణం ఎవరు ?

విజయవాడ మునిసిపల్ కౌన్సిల్‌కు డబ్బు కొరత లేదు. విద్యుద్శక్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోక ముందు అప్పుబాధలువల్ల ఒక కోటి రూపాయలు ఆదాయం వచ్చేది తర్వాత ఇదూరు ఎనభై లక్షలు ఆదాయం వస్తోంది. అయినా ప్లానింగు, కార్యనిర్వహణలో ప్రభుత్వం శ్రద్ధ పరిగాలేక ఎనులు కుంటుపడుతున్నాయి

ఈ పట్టణానికి నీటి సప్లయి, భూగర్భ మురుగునీటి పథకాలు 1956 లో ప్రారంభించారు. వీటికి డబ్బేమో మునిసిపాల్టీ ఇస్తుంది. నిర్వహణేమో ప్రభుత్వప్రజారోగ్యశాఖవారిది.

కాగా ప్రజారోగ్యశాఖవారు సరైన సమర్థతతో పని జేయలేకపోయారు అనేక ప్రాజెక్టులు అనుకున్న కాలంకంటే ముందు చేస్తూవున్నా, మన పట్టణంలోని ఈ చిన్న ప్రాజెక్టును మాత్రం ఎన్నాళ్ళున్నా పూర్తి చేయలేక పోతున్నారు. చేయలేనితనము వల్లనో హెల్త్యుశాఖవారిదేకాని మునిసిపాల్టీ వారిదికాదు. ఈ సందర్భములో డాక్టర్ తెయల్ రావుగారుకూడా యీ ప్లానుల్లోని లోపాలను విమర్శించారు.

ఈ ప్లానులు ఎండుకు జయప్రదంగా అమలు జరగలేదో, మందకొడితనంగా ఎందుకు జరుగుతున్నదో విచారించడానికి అనుభవజ్ఞులతో కూడిన ఒక కమిటీని వేయవలసిందిగా మునిసిపల్ కౌన్సిలు ఏకగ్రీవ తీర్మానంద్వారా ప్రభుత్వాన్ని కోరింది ప్రభుత్వం కమిటీని నియమించి విచారణ చేయించి తప్పులు చేసినవారిమీద తప్పకర్తవ్య తీసుకోవలసిన బాధ్యత వుంది. పబ్లిక్ హెల్త్యువారు ఇప్పటికే సీటి సప్లయి పథకం కింద రు 30 లక్షలు భూగర్భ నీటి మురుగు పథకంక్రింద రు 30 లక్షలు ఖర్చు పెట్టారు. జనా, అనుకున్నవరికాలు లభించలేదు.

శ్రీ అజిత్‌సింగ్ కృషి

ఈ మధ్య కాలంలో అనగా, శ్రీ అజిత్ సింగ్ కమిషనరు, స్పెషల్ ఆఫీసరుగా పని చేసినకాలంలో, ఆయన చాలా శ్రద్ధ తీసుకొని ఆధునిక పట్టణానికి కావలసిన హంగులు సమకూర్చడంకోసం చాలా కృషి చేశారు. ముఖ్యంగా, మునిసిపల్ ఆఫీసు, పాత మునిసిపల్ ఆఫీసు స్థలములో టోకు బట్టల వ్యాపారి మార్కెట్టు, వ్యాయామ క్రీడలకు స్టేడియం కాలవకట్టలు అభివృద్ధి చేయుటకు, పేదలఇండ్లకు అతీతనగరు. ఇప్పుడున్న సర్‌పేవ్‌మెంటు రెట్టింపు చేయుట, రైల్వేలైన్లు పైన రోడ్డు వంతెన నిర్మాణంవగైరాలతో చాలాకృషిచేశారు ఆయన చేసినసేవను మనం మరవడానికి వీలుకాదు

ప్రస్తుతం వున్న కౌన్సిలు 1962 లో అవతరించింది. ఇది వచ్చేటప్పటికే స్పెషల్ ఆఫీసరు, కమీషనరు 1962-63 బడ్జెటు అందనాలు వేసి ప్రభుత్వానికి పంపారు కొత్త కౌన్సిలు దానిని అమలు చేయడం తప్ప మార్గమేమీ లేకపోయింది.

డాక్టరు కె. యల్. రావుగారు మన పట్టణఅభివృద్ధినిగురించి చాలా శ్రద్ధ తీసుకొంటున్నారు. వచ్చినప్పుడల్లా కౌన్సిలర్లను సమావేశ పరిచి సలహాలను యిస్తున్నారు, వారిసహకారాలను పూర్తిగా కౌన్సిలు పాటిస్తున్నది

మునిసిపల్ కౌన్సిలులో మొదట 18 మంది కాంగ్రెసు, 18 మంది సమితి, యిద్దరు ఇండిపెండెంట్లు ఉన్నారు ఇద్దరు ఇండిపెండెంట్లూ కాంగ్రెసులో కలిశారు. ఇదులో ముఖ్యంగా 20 వ వార్డు కౌన్సిలరు కాంగ్రెసులో పోటీచేసి గెలిచినతర్వాత కాంగ్రెసులో చేరారు. శ్రీ అబ్దుల్ జనాబ్ బుద్దూస్ వైస్‌చైర్మన్‌గా ఎన్నుకోబడ్డారు వీరు కాంగ్రెసు వైస్‌చైర్మన్ అయినా, పట్టణాభివృద్ధికొరకైన కొందరు స్వార్థపరులైన 'పెద్దమనుషుల' అనేకరూపాల్లో భయపెట్టి లొంగదీసుకోవాలని ప్రయత్నిస్తున్నా పట్టణాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అన్ని పార్టీలతోనూ కలిసి పనిచేయడానికి ఉత్సాహముతో పట్టుదలగా చూపుచున్నారు అయిన చెబుదామన్నా అ చెడును నిశితంగా విమర్శిస్తాం ఎతిఎఐలో వున్న మాకు మొహమాట మేమీలేదు రాజకీయంగా ఎవరిఎద్దతి వారిది కాగా పట్టణ అభివృద్ధికి మాత్రం మేముకూడా అన్నిపార్టీలతోనూ కలసి పనిచేస్తాం

నీటి సరఫరా అభివృద్ధి కొరకు కృషి

విజయవాడ పట్టణం ప్రజారోగ్య రంగంలో గాని మరి యితర రంగాల్లోగాని అభివృద్ధి చెందాలంటే (1) నీటిసప్లయి స్కీము (2) భూగర్భ మురుగునీటి పథకం జయప్రదం కావాలంటే, ముందు నీటి సప్లయిస్కీము జయప్రదం కావాలి అందువల్ల అందరమూ నీటి ప్రాముఖ్యతను గుర్తించాం ఈ పథకానికి ప్రాధాన్యత యివ్వడానికి సిద్ధపడ్డాం. ఈ సందర్భంలో పబ్లిక్ హెల్త్యుశాఖ వారివద్ద వున్న రు 8 లక్షలు కిమ్మతు కలిగిన నీటి గొట్టములు అప్పుగా తీసుకున్నాం. ఈ విషయంలో పబ్లిక్ హెల్త్యు చీఫ్ ఇంజనీరు శ్రీ కృష్ణారెడ్డిగారు కూడ చాలా సహాయం చేశారు చేస్తున్నారు. 1962-63 సంవత్సరములో ఎంతరపడ్డుమంచి పొదుపుచేసి కొంత సొమ్ము నీటిగొట్టాలకు కేటాయించారు

సదరు రు 8 లక్షల కిమ్మతు నీటిగొట్టాలు వేయబడ్డాయి సత్యనారాయణస్వామి దేవాలయంవద్ద రిజర్వాయరుకు డబ్బు కేటాయించబడింది. పనికూడా ప్రారంభమయింది

కృష్ణలంకలో బోరింగులద్వారా నీరు తగినంత రానందున, కృష్ణలోనుంచి నీటిని తోడి ఎరిక్షుభవరచి సప్లయి చేయాలని నిర్ణయించారు. ఈ పథకానికి 2 లక్షలు కావాలి

భూగర్భ మురుగునీటి పథకం

అలాగే భూగర్భ మురుగునీటి పథకానికి ఇదూరు 37లక్షలు కావాలి. ఎల్.ఐ.సి.కి అప్పు దరఖాస్తు పెట్టగా వారు 50లక్షల రూపాయలు మంజూరు చేశారు ఇందులో రు 20 లక్షలు కృష్ణనీటి ట్రీట్‌మెంటు సప్లయిస్కీముకున్ను, రు 30 లక్షలు భూగర్భ మురుగుపథకానికిన్ను కేటాయించబడ్డాయి నీటిపథకం ట్రీట్‌మెంటు నిన్నటినుంచి కలకత్తా పెటర్సన్‌కంపెనీ కిచ్చారు. వారు పని ప్రారంభించారు ఈ సంవత్సరం జూన్‌నెల నాటికి పని పూర్తిచేస్తారు. అప్పటికి మన పట్టణానికి సరిపోయినంతనీరు వస్తుంది.

ఐతే, నీటిసప్లయిఅభివృద్ధిచేయడంఒక్కటే చాలదు. నీటిని పట్టణానికంతటికీ ప్రెషరుతో పంపిణీ చేయవలసివుంది 'అంపే డిస్ట్రిబ్యూషన్ సిస్టం' అభివృద్ధిచేయాలి. లేకపోతే ప్రయోజనం వుండదు.

రోడ్లు

మనపట్టణంలో మొత్తం 80 మైళ్ళరోడ్లు వున్నాయి. నిడుదవరకు 35 మైళ్ళకు మాత్రం నీటిమెయిన్సు వుండేవి గత సంవత్సరం పైన చెప్పబడిన రు 8 లక్షల విలవగల గొట్టాలతో కొత్తగా బజారు మెయిన్లువేశారు ప్రస్తుతం పట్టణంలో 40 మైళ్ళ రోడ్లవెంట నీటిమెయిన్సు ఉన్నాయి 35 మైళ్ళ పాతగొట్టాలు చాలా కాలం క్రింద వేయబడినవికావటంవల్లఅందులో డ్యొతున్నవీ చెడిపోయినవీ తీసివేయాలి. చాలా భాగం పాతవి తీసేసి పెద్దగొట్టాలు వేయాలి మొత్తం మీద చూస్తే ఈ 80 మైళ్ళ గొట్టాల్లోనూ 20 మైళ్ళ గొట్టాలు పనికి రావచ్చు కాగా 50 మైళ్ళకు మెయిన్లువేయాలి ఒక సైజు మెయిను వేయడానికి ఒక లక్ష రూపాయలవుతుంది. అంటే 55 మైళ్లకూ 55 లక్షలు రూపాయలు కావాలి జూన్‌నాటికి నీటి గొట్టాలు కూడా సిద్ధంచేసుకుంటే నీరు సప్లయి అవుతుంది.

ప్రస్తుతం గ్రాంట్లద్వారాగాని, అప్పులద్వారాగాని ఇంతసొమ్ము వచ్చే మార్గాలు కనపడటం లేదు, ఈ పరిస్థితుల్లో 1964-65 బడ్జెట్ ప్రపోజల్సు తయారు చేయడానికి విజయవాడ మున్సిపల్ కౌన్సిలు ఒక కమిటీని వేసింది. ఆ కమిటీలో అన్ని పార్టీలవారూ వున్నారు ఈ కమిటీ వాస్తవ పరిస్థితులను, నీటి పంపిణీ స్కీము ప్రాముఖ్యాన్ని గుర్తించి, ఇతర ఎస్టిమేట్లు చేయడంద్వారా సుమారు 17 లక్షల రూపాయలు నీటి గొట్టములకుగాను కేటాయించింది. ఈ కేటాయింపును అటు సబ్‌కమిటీ ఇటు మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా అంగీకరించడం సంతోషించదగ్గ విషయం యల్. ఐ. సి. వారిచ్చే అప్పు లాలూకా రు 30 లక్షలు గవర్నరు పేటలోని రవిస్‌కాల్వ, బందరు కాల్వలమధ్య భూగర్భ మురుగునీటి పథకానికికౌన్సిల్ కేటాయించింది ఐతే ఈ సొమ్ము అందుకు చాలదు, రు 7 లక్షలు తక్కువవుతుంది ఈ 7 లక్షలు యిప్పించవలసిందని ప్లానింగ్ కమిషన్‌వారిని కౌన్సిలు కోరింది ఈ సొమ్మురావడానికి చాలా అవకాశంవుంది లోగడ మాదిరికాకుండా ఈ పథకం పెద్ద కంపెనీ వారికి యిచ్చి రెండు సంవత్సరములలో పూర్తియైయేటట్టుగానికి కూడా కృషి జరుగుతోంది మురుగునీటి పథకానికి సంబంధించిన స్టేజ్ ఇంజనీరు శ్రీ కృష్ణారెడ్డిగారు కూడ చాలా సహాయం చేశారు చేస్తున్నారు. 1962-63 సంవత్సరములో ఎంతరపడ్డుమంచి పొదుపుచేసి కొంత సొమ్ము నీటిగొట్టాలకు కేటాయించారు

సదరు రు 8 లక్షల కిమ్మతు నీటిగొట్టాలు వేయబడ్డాయి సత్యనారాయణస్వామి దేవాలయంవద్ద రిజర్వాయరుకు డబ్బు కేటాయించబడింది. పనికూడా ప్రారంభమయింది

కృష్ణలంకలో బోరింగులద్వారా నీరు తగినంత రానందున, కృష్ణలోనుంచి నీటిని తోడి ఎరిక్షుభవరచి సప్లయి చేయాలని నిర్ణయించారు. ఈ పథకానికి 2 లక్షలు కావాలి

భూగర్భ మురుగునీటి పథకం

అలాగే భూగర్భ మురుగునీటి పథకానికి ఇదూరు 37లక్షలు కావాలి. ఎల్.ఐ.సి.కి అప్పు దరఖాస్తు పెట్టగా వారు 50లక్షల రూపాయలు మంజూరు చేశారు ఇందులో రు 20 లక్షలు కృష్ణనీటి ట్రీట్‌మెంటు సప్లయిస్కీముకున్ను, రు 30 లక్షలు భూగర్భ మురుగుపథకానికిన్ను కేటాయించబడ్డాయి నీటిపథకం ట్రీట్‌మెంటు నిన్నటినుంచి కలకత్తా పెటర్సన్‌కంపెనీ కిచ్చారు. వారు పని ప్రారంభించారు ఈ సంవత్సరం జూన్‌నెల నాటికి పని పూర్తిచేస్తారు. అప్పటికి మన పట్టణానికి సరిపోయినంతనీరు వస్తుంది.

ఐతే, నీటిసప్లయిఅభివృద్ధిచేయడంఒక్కటే చాలదు. నీటిని పట్టణానికంతటికీ ప్రెషరుతో పంపిణీ చేయవలసివుంది 'అంపే డిస్ట్రిబ్యూషన్ సిస్టం' అభివృద్ధిచేయాలి. లేకపోతే ప్రయోజనం వుండదు.

రోడ్లు

మనపట్టణంలో మొత్తం 80 మైళ్ళరోడ్లు వున్నాయి. నిడుదవరకు 35 మైళ్ళకు మాత్రం నీటిమెయిన్సు వుండేవి గత సంవత్సరం పైన చెప్పబడిన రు 8 లక్షల విలవగల గొట్టాలతో కొత్తగా బజారు మెయిన్లువేశారు ప్రస్తుతం పట్టణంలో 40 మైళ్ళ రోడ్లవెంట నీటిమెయిన్సు ఉన్నాయి 35 మైళ్ళ పాతగొట్టాలు చాలా కాలం క్రింద వేయబడినవికావటంవల్లఅందులో డ్యొతున్నవీ చెడిపోయినవీ తీసివేయాలి. చాలా భాగం పాతవి తీసేసి పెద్దగొట్టాలు వేయాలి మొత్తం మీద చూస్తే ఈ 80 మైళ్ళ గొట్టాల్లోనూ 20 మైళ్ళ గొట్టాలు పనికి రావచ్చు కాగా 50 మైళ్ళకు మెయిన్లువేయాలి ఒక సైజు మెయిను వేయడానికి ఒక లక్ష రూపాయలవుతుంది. అంటే 55 మైళ్లకూ 55 లక్షలు రూపాయలు కావాలి జూన్‌నాటికి నీటి గొట్టాలు కూడా సిద్ధంచేసుకుంటే నీరు సప్లయి అవుతుంది.

ప్రస్తుతం గ్రాంట్లద్వారాగాని, అప్పులద్వారాగాని ఇంతసొమ్ము వచ్చే మార్గాలు కనపడటం లేదు, ఈ పరిస్థితుల్లో 1964-65 బడ్జెట్ ప్రపోజల్సు తయారు చేయడానికి విజయవాడ మున్సిపల్ కౌన్సిలు ఒక కమిటీని వేసింది. ఆ కమిటీలో అన్ని పార్టీలవారూ వున్నారు ఈ కమిటీ వాస్తవ పరిస్థితులను, నీటి పంపిణీ స్కీము ప్రాముఖ్యాన్ని గుర్తించి, ఇతర ఎస్టిమేట్లు చేయడంద్వారా సుమారు 17 లక్షల రూపాయలు నీటి గొట్టములకుగాను కేటాయించింది. ఈ కేటాయింపును అటు సబ్‌కమిటీ ఇటు మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా అంగీకరించడం సంతోషించదగ్గ విషయం యల్. ఐ. సి. వారిచ్చే అప్పు లాలూకా రు 30 లక్షలు గవర్నరు పేటలోని రవిస్‌కాల్వ, బందరు కాల్వలమధ్య భూగర్భ మురుగునీటి పథకానికికౌన్సిల్ కేటాయించింది ఐతే ఈ సొమ్ము అందుకు చాలదు, రు 7 లక్షలు తక్కువవుతుంది ఈ 7 లక్షలు యిప్పించవలసిందని ప్లానింగ్ కమిషన్‌వారిని కౌన్సిలు కోరింది ఈ సొమ్మురావడానికి చాలా అవకాశంవుంది లోగడ మాదిరికాకుండా ఈ పథకం పెద్ద కంపెనీ వారికి యిచ్చి రెండు సంవత్సరములలో పూర్తియైయేటట్టుగానికి కూడా కృషి జరుగుతోంది మురుగునీటి పథకానికి సంబంధించిన స్టేజ్ ఇంజనీరుగా ఎద్దతి పనులు పూర్తి కావడానికి కృషి జరుగుతున్నది గవర్నరుపేటవైపు మిగతా పీరియాలో మురుగు నీటి గొట్టాలు వేసి తయారుగా వున్నాయి, అలా తయారుగావున్న ప్రాంతాల్లో మురుగు నీటి పథకం 1964 తేదీ నుండి అమలులోకి వస్తుంది

ప్రభుత్వం వారు మున్సిపాలిటీ వారి ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టును స్వాధీనం చేసుకొన్నారు దానికిగాను నష్టపరిహారం యిస్తామని వుంది ఈ పరిహారం కోటీ రూపాయలు తక్కువ కాకుండా రావచ్చు వుంటుంది ఈ సొమ్ము కూడా తొందరగా రావడానికి పట్టణ పౌరులూ కౌన్సిలూ ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకురావాలి

ఎలక్ట్రిసిటీని ప్రభుత్వం తీసుకున్నందువల్ల మునిసిపాల్టీకి వచ్చే నికరాదాయం సంవత్సరానికి రు 6 లక్షలు తగ్గింది ఎప్రభుత్వము కనీసం ఈప్రతిపలంసొమ్మయినాతొందరగా యిచ్చి మున్సిపల్ పథకాలు తొందరగా జయప్రదం కావడానికి పాయం చేయవలసి వుంటుంది

ఈ సొమ్ముతో నీటి పంపిణీ స్కీముని దానికి, ఇప్పుడున్న రబ్బిషురోడ్లను కంకర రోడ్లుగా మార్చడానికి డబ్బు కేటాయించబడింది ఈ కేటాయింపువల్లవల్ల ప్రతి ఒక్కరూ హర్షించవలసిన విషయం. ఇవన్నీ ఆపినువారు 1964 నూరిళ్లోపల పూర్తిచేయవలసివుంది. వారు చురుగ్గా చేస్తేనే పూర్తి అవుతుంది. లేకపోతే కొంత కుంటుపడుతుంది.

పారశాలలు

ఈ దిగువ స్థలాలలో మిడిల్‌స్కూల్సు ఏర్పాటు చేయడానికి సొమ్ము కేటాయించబడింది.

(1) హనుమాన్‌పేట (ఆడపిల్లలకు), (2) తిలక్‌పేట, (3) 1 వ వార్డు, (4) కృష్ణలంక ఈ దిగువ స్థలములలో ఎలిమెంటరీస్కూళ్ళ స్థలాలకూ, బిల్డింగులకూ సొమ్ము కేటాయించడమైనది

(1) విద్యాధరపురం, (2) సీతన్నపేట, (3) ముత్యాలంపాడు, (4) గులాంమొహిద్దీన్ వీధి మార్కెట్ ఎలిమెంటరీ స్కూలు. (5) సౌభాగ్యరాయుడువీధి (24 వార్డు సరిహద్దు) (6) 14 వ వార్డు, (7) పూర్ణానందంపేట, (8) 3 వ వార్డు, (9) సీతారాంపురం.

నీటి రిజర్వాయర్లు

నీటి పంపిణీపద్ధతిలో దాగా ప్రెషరు తీసుకురావడానికి సత్యనారాయణపురం రైల్వేగేటు ఇంచిపేట మల్లికార్జునపేట, మాచవరం ప్రదేశాలలో రిజర్వాయర్లుకట్టడానికి రు6,15,00,000 కేటాయించబడింది

పట్టణంలో వర్షాకాలంలో కొన్ని పల్లపు ప్రాంతాలలో నీరుపోక ఆనారోగ్య పరిస్థితులకు కారణం అవుతూవున్నది ఈ ప్రాంతాలలో నీరుపోయే వనర్లు ఏర్పాటుచేయడానికి ఒకలక్ష రూపాయలు కేటాయించబడింది.

పట్టణంలోని పొరులూ, మేధావులూ, పట్టణాభివృద్ధి కాంక్షించే పెద్దలూ ఎట్టి రాజకీయ వివక్షణా లేకుండా మునిసిపల్ కౌన్సిలు తల పెట్టిన పట్టణాభివృద్ధి కార్యక్రమాలలో తగు శ్రద్ధ తీసుకొని సంపూర్ణంగా చేయూత నిస్తారని ఆశిస్తున్నాం



నర్సరావుపేట 14 వ తేదీన సత్యాగ్రహం చేసిన దళం

ఉపాధ్యాయులకు రు 10 లు కరువుభత్యం పెంచాలి

ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కౌన్సిల్ విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 13

"కరువుభత్యమును హెచ్చింపాలని ఉపాధ్యాయులు, చిన్న ఉద్యోగులు కోరుచున్నారంటే వున్న వేతనాల విలువ పడిపోకుండా అపాలని కోరడం మాత్రమే. జీవితావసర వస్తువుల ధరలు పెరిగిపోకుండా అదుపులో వుంచుటలో ప్రభుత్వం విఫలమగుచున్నది. ఈ పరిస్థితులలో కరువు భత్యమును పెంచాలని కోరడం వీరా మార్గంలేదు శాసనసభ్యుల వేతనాల హెచ్చింపు సందర్భములో మాట్లాడుతూ ఇందుకొరకు కోటి రూపాయలవరకు పెచ్చింపదగలమని ముఖ్యమంత్రి చెప్పినట్లు పత్రికా వార్తల వలన తెలిసింది. కాని ఇంత వరకు కార్యరూపం దరించనందుకు ఈ కౌన్సిల్ విచారాన్ని ప్రకటిస్తున్నది ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎన్నో వర్యాయాలు విజ్ఞప్తి చేసినా, నిర్దిష్టమైన ప్రతిపాదనలతో ప్రభుత్వం ముందుకు రానందున విరాశా నిస్పృహలు ఆవహించాయి వారి ఓర్పును పరీక్షకు పెట్టకుండా కనీసం పది రూపాయలైనా కరువు భత్యంలో పెంచాలి" అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ తీర్మానించింది

ఈనెల 8 9 తేదీలలో విజయవాడ ఫెడరేషన్ కార్యాలయంలో జరిగిన ఈ కౌన్సిల్ ఏక గ్రీవంగా పై తీర్మానాన్ని ఆమోదించింది ప్రభుత్వానికి మహజర్లు, టెలిగ్రాములు విరివిగా పంపి ఈ కోర్కెను సాధించాలని రాష్ట్రంలోని వేలాది ఉపాధ్యాయులకు విజ్ఞప్తిచేసింది

శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య యం ఎల్ సి గారి అధ్యక్షత క్రింద జరిగిన కౌన్సిల్ సమావేశమునకు వివిధ జిల్లాలనుండి 65 మంది సభ్యులు హాజరయ్యారు. ఉద్యమ నివేదికలను శ్రీ లక్ష్మయ్య, శాసనమండలిలో పాగించిన కృషిపైన, ఉపాధ్యాయ సమైక్యతా ఉద్యమంపైన, అఖిలభారత ఉపాధ్యాయ ఉద్యమాలపైన శాసనమండలి సభ్యులు శ్రీ సింగరాజు రామకృష్ణయ్య, శ్రీ పి శ్రీరామమూర్తిగార్లు నివేదికలనిచ్చారు. 'ఉపాధ్యాయ' పత్రికపైన సంపాదకుడు శ్రీ వి. విజయరామరాజుగారు నివేదిక నిచ్చారు. జిల్లా సంఘాల కార్యదర్శులు వారివారి జిల్లాలలోగల సమస్యలు - వాని పాదనకు సాగించిన కృషి, సభ్యత్వం, పత్రిక చందాలు, భవిష్యత్తులో సాధించవలసిన విషయాలపై విపులమైన నివేదికలను సమర్పించారు

చర్చల అనంతరం క్రింది తీర్మానములు యేకగ్రీవంగా ఆమోదింపబడినవి

తీర్మానాలు

కరువుభత్యమును 10 రూపాయలు హెచ్చింపాలని, అనామలిస్ కమిటీ రిపోర్టును శాసనమండలి సభ్యుల సూచనలతో పరిశీలించి ఉదార నిర్ణయాలతీసుకోవాలని, ఉపాధ్యాయనియోజకవర్గాలను రద్దుచేయరాదని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని, ఎట్టి వరతులు లేకుండా ఉద్యోగ విరమణ వయసును అన్ని గ్రేడుల టీచర్లకు 55 సంవత్సరాలుగా నిర్ణయించాలన్న అంశాలతో రాష్ట్ర ప్రభుత్వానికి మహజర్లు పంపాలని తీర్మానించడమైంది

ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న ఎయిడెడ్ పాఠశాలల టీచర్ల మొత్తం సర్వీసును లెక్కించి కామన్ సీనియారిటీ లిస్టులను తయారు చేయాలన్న అంశంపై మరో మహజరును కూడా రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని కూడా నిర్ణయించడమైంది

ఎలిమెంటరీ గ్రాంట్సు కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ నియోజకవర్గాలను రద్దు చేయరాదని దేశ మంతటాగల ఉపాధ్యాయులకు కామన్ స్కేల్సును ఏర్పాటు చేయాలని మొదలగు అంశాలతో కేంద్ర ప్రభుత్వానికి మహజరును పంపాలని తీర్మానించబడింది.

ఆటెలిగ్రాముల కాపీను ఆర్థిక శాఖ మంత్రి-హైదరాబాద్, శ్రీ యస్.రామకృష్ణయ్య యం యల్ సి, శాసనసభ్యుల కొత్త హాస్టల్, హిల్‌పోర్టు, హైదరాబాద్ లకు పంపించాలని కౌన్సిల్ కోరింది

మహజర్లలోగల అంశాలు గాక ఇతర అంశాలపై మరికొన్ని తీర్మానాలను ఆమోదించారు.

ఏకెస్సీ ప్రాంతంలోని ఎయిడెడ్ పాఠశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, ఏకెస్సీ ప్రాంతంలోగల పాఠశాలల్లోగల విద్యార్థులందరకు హాస్టలుపెట్టి, ఉచిత భోజన వసతులను ఏర్పాటు చేయాలని తీసివేసిన ప్రాంతాలలో ఉపాధ్యాయులకు స్పెషల్ అలవెన్సు నిచ్చుబొకర్యమును పునరుద్ధరించాలని, ఈ సౌకర్యమును ఎయిడెడ్ టీచర్లకు కూడా వర్తింపచేయాలని కోరారు

మూడవ తరగతి నుండి ఇంగ్లీషు భాషను ప్రవేశపెట్టిన స్కీమును ఎత్తివేయాలని రెగ్యులర్ పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా క్రాఫ్టు స్ట్రైనింగు కావాలన్న నిర్బంధాన్ని తొలగించాలని, పోలీసుల రిపోర్టులపైన ఉద్యోగావిర్భవం, తొలగింపటంవంటి చర్యలు విద్యారంగాన్ని కలుషితం చేస్తాయి గనుక విధానాన్ని ఆపివేయాలని కూడా కోరారు.

బహుమతీ ప్రదానం

రాష్ట్రంలోగల అన్ని జిల్లాలకంటె సభ్యత్వం ఎక్కువ చేర్పించినందుకు, సంవత్సర కాలంలో ఎక్కువ సంఖ్యలో చందాలను చేర్పించినందుకు 'ఉపాధ్యాయ' చందాల క్యాంపైన్‌లో ప్రథమంగా వచ్చినందుకు శ్రీకాకుళం జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘానికి ఒక రోలింగు షీల్డు మరో రెండు షీల్డులు కౌన్సిల్ సమావేశంలో బహూకరింపబడినవి.

వ్యక్తిగతంగా ఎక్కువ చందాలు చేర్పించినందుకు శ్రీ ఆకుంటి రామలింగస్వామి (శ్రీకాకుళం, జిల్లా) శ్రీ పైదరశింహరావు (కృష్ణజిల్లా) శ్రీ నాగభూషణరావు (శ్రీకాకుళం జిల్లా) గార్లకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి లివ్వబడినవి శ్రీకాక

సత్యాగ్రహోద్యమంలో పాల్గొని ఆదర్శంచూపుతున్న మహిళలకు జేజేలు

గ్రామీణ స్త్రీలలో తిరిగి నూతన చైతన్యాన్ని పెంపొందించడానికి నాంది

ఫిబ్రవరి 3 వ తేదీ నుండి ఆంధ్రదేశంలో అధికశిస్తు రద్దు, బంజర్ల సత్వర పంపకం కొరకు ప్రారంభమైన సత్యాగ్రహంలో భువనగిరి, ఇల్లెందు, మానుకోట, హుజూర్‌నగర్, ఏలూరు, హైద్రాబాద్ నూర్యాపేటల్లో పలువురు మహిళలుకూడా పాల్గొన్నారు జాతీయోద్యమ కాలంలో సత్యాగ్రహాల్లో పాల్గొన్న మహిళలు మిగిలిన స్త్రీ లందరికి ఆదర్శ ప్రాయంగా నిలబడినట్లే ఈ నాడు జరిగే సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్న మహిళలు స్త్రీ లోకానికి ఆదర్శవంత మవుతున్నారు తిరిగి గ్రామీణ ప్రాంతాలలోని స్త్రీలలో నూతన చైతన్యాన్ని కల్గించడానికి మార్గదర్శకత్వం వహించుతున్న వీరికి జేజేలు:

ఆంధ్రదేశమంతటా ఇటీవలఎన్నడూలేని విధంగా ఒక మహోద్యమం ఫిబ్రవరి 3 వ తేదీనుండి ప్రారంభమైంది అదే, అదనపు శిస్తురద్దు బంజర్ల సత్వరపంపకంకోసంజరుగుతున్న సత్యాగ్రహోద్యమం ప్రారంభమైన వారంరోజులలోనే రాష్ట్రంలోని 20 జిల్లాలలో 19 జిల్లాలకు ఈఉద్యమం వ్యాపించింది, పదివేలమంది సత్యాగ్రహంలో పాల్గొన్నారు రెండువేలమంది అరెస్టు అయ్యారు, అనేక వందలమంది లాఠీదెబ్బలుతిన్నారు

ఈ ఉద్యమం ఇంతవేగంగా, ఇంత విస్తృతంగా సాగుతుందని ప్రభుత్వం అనుకోలేదు తక్కువ అంచనావేసింది, ఇదేదో కమ్యూనిస్టుల ఎత్తుగడ అని కొట్టివేయ చూచింది.

పత్రికలు చదివేవారు, ఆయా ప్రాంతాల్లో ప్రత్యక్షంగా చూసేవారు ఈ ఉద్యమం నిజమైన ప్రజల ఉద్యమంగా చూసేఉంటారు

ఈ అదనపుశిస్తు రద్దు ఎందుకు, ఈ బంజర్ల పంపకం సమస్య ఏమిటి, ఈ సమస్యలకి, మహాత్యుదియానికి సంబంధం ఏమిటి, స్త్రీలోకం ఈవిషయం ఎందుకు తెలుసుకోవాలి?

ఈ అన్ని ప్రశ్నలకి సమాధానం తెలుసుకొనేముందు నేడుజరుగుతున్న చరిత్ర ఏమిటో ముందు తెలుసుకోవాలి

మహిళల ముందంజ

ఫిబ్రవరి 3 వ తేదీని నల్లగొండ జిల్లా భువనగిరిలో శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకురాలు శ్రీమతి అరుట్ల కమలాదేవి, మరో ఎనిమిది స్త్రీలు సత్యాగ్రహం ప్రారంభించారు అనాడు భువనగిరిలో పెద్ద సంచలనం బయలుదేరింది. పట్టణమంతా ఊరేగుతూ మహిళా సత్యాగ్రహులు "అదనపు శిస్తు రద్దుచేయాలి బంజర్లను సత్వరం పంపకం చేయాలి దరలను తగ్గించాలి, వ్యాధులను జాతీయం చేయాలి' మొదలైన నినాదాలిస్తుంటే ప్రజలు ఎంతో ఆసక్తితో విన్నారు, చూశారు. స్త్రీలు కూడ ఈ విధంగా ఎందుకని కోరుతున్నారు? అనే ఆలోచన సహజంగానే కలిగింది.

ఫిబ్రవరి 5 వ తేదీన శ్రీమతి సావిత్రమ్మ మొదలైన నలుగు రైదుగురు స్త్రీలు నాయకత్వం వహించగా మానుకోటలో సత్యాగ్రహం జరిగింది ఇల్లెందులో కూడా స్త్రీల సత్యాగ్రహం చేశారు సూర్యాపేటలో శ్రీమతి స్వరాజ్యం నాయకత్వాన 20 మంది స్త్రీలు సత్యాగ్రహం చేశారు హైద్రాబాద్‌లో శ్రీమతి కోళ్ళ భద్రమ్మ తదితరులు సత్యాగ్రహంలో పాల్గొన్నారు హుజూర్‌నగర్‌లో శ్రీమతి దివ్యాదత్త నాయకత్వం వహించారు ఇల్లెందులో శ్రీమతి పుష్ప మల్లికాంబ నాయకత్వం వహించారు.

అదే విధంగా వట్టిమర్రిదేవరిపల్లి చింతలపూడిలో, శ్రీకాకుళంజిల్లాలో, నల్లగొండజిల్లా హుజూర్‌నగర్‌లో ఆ తరువాత పార్లమెంటు కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి విమలాదేవి నాయకత్వాన ఏలూరులో మహిళల సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్నారని పేపర్లలో వార్తలు వచ్చాయి హుజూర్‌నగర్ మొదలైన చోట్ల వందలమంది తల్లులమీద పోలీసులు లాఠీల ప్రయోగించారనికూడా విన్నాము

ఇళ్ళలో ఉండే స్త్రీలు ఈ విధంగా పోలీసు లాఠీలనుకూడా లక్ష్యం చేయకుండా ఎర్రని ఎండలో ఎప్పుడూ తాము వెళ్ళని ప్రభుత్వ కార్యాలయాలవద్దకు వెళ్ళి ఎందుకు వీరీ విధంగా సత్యాగ్రహం చేస్తున్నట్లు?

ఈ విషయాన్ని, ఈ జరుగుచున్న చరిత్రను అన్ని తరగతుల స్త్రీలు – పట్టణాలలో ఉండే విద్యార్థినులైన స్త్రీలు, టీచర్లు డాక్టర్లు, ఉద్యోగినులు, లెక్చరర్లు మొదలైన వారందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

వ్యవసాయ సమస్య

మనదేశం పూర్తిగా వ్యవసాయదేశమని చదువున్న స్త్రీలందరికి తెలుసు నూటికి డెబ్బయి మంది వరకూ వ్యవసాయం మీద ఆధారపడి యున్నారు 100 కి 80 మంది గ్రామాల్లోనే నివసిస్తున్నారు. వీరు రైతు కుటుంబాలకూ వ్యవసాయ కార్మిక కుటుంబాలకూ చెందినవారు. మిగిలినవారు చేనేత, వడ్రంగి, కుమ్మరి కమ్మరి తదితర చేతివృత్తులతో జీవించే కుటుంబాల స్త్రీలు.

గ్రామాలలో ఉండే వీరందరి యొక్కస్థితి వ్యవసాయం, అభివృద్ధి చెందడం మీద ఆధారపడి ఉంది.

మన దేశ వ్యవసాయం అభివృద్ధి లేక పోవడంలోఏటా రెండువందలకోట్ల రూపాయలు విలువగల ఆహార ధాన్యాలు విదేశాలనుండి తెప్పించుకొంటున్నాము. చాలమంది చదువుకొన్న స్త్రీలకుకూడా ఈ విషయం తెలియకపోవచ్చు కాని,ఇది గత పదిహేను సంవత్సరాలుగా అంటే మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ జరుగుతున్న విషయం ఇది మనకే తగినంతసంట ఉంటే ఈ విధంగా మనం దిగుమతి చేసుకోనక్కరలేదు అయితే ఎందుకు పండటం లేదు? మనకు భూమికొదువా? నీరు కొదువా? రెండూ కొదువలేదు

కొదువ అయిందల్లా మనభూమి వ్యవస్థలో కాలానికి అనుగుణమైన మార్పు రాకపోవటమే ప్రధాన కారణం ఏమిటీ మార్పు?

వ్యవసాయ విప్లవం

కష్టించి పండించే రైతు, వ్యవసాయకూలీలకు ఈనాడు భూమిపై హక్కులేదు, భూమి అంతా కొద్దిమంది చేతులలో పోగుపడింది. వందలాది ఎకరాలు కలవారు ఒక ప్రక్కన, సంవత్సరం పొడుగునా రాత్రిపగలు పొలంలో కష్టించినా కడుపునిండని పేదరైతులు, వ్యవసాయ కార్మికులు మరొక వైపున ఉన్నారు గర్భదారిద్ర్యంతో పీడ బాధపడుతున్నారు గ్రామాలలో ఎక్కువసంఖ్య వీరే కడుపునిండా తిండి కట్టుకోవడానికి గుడ్డ ఉండడానికి ఇంత యిల్లు వీరికి లేవు.

ఇదేదో కమ్యూనిస్టుల ప్రచారమని అనుకోకుండా భారతప్రభుత్వం తయారు చేయించిన "వ్యవసాయ కార్మికుల స్థితిగతుల" నివేదికచూస్తే ఈ విషయాలన్నీ అందులో ఉన్నాయి కాని సర్వసాధారణంగా ఈనాటి చదువుకున్న స్త్రీలకుఎక్కువమందికి తెలియవు, చూడరు

మనదేశంలో 100 కి డెబ్బైమంది ప్రజలు ఈ స్థితిలోఉంటే అదేశం ఎన్నటికీ ముందుకు వెళ్ళలేదు, ఎందుకంటే ఈ 100 కి డెబ్బై మంది ప్రజల ఆదాయాలు పెరిగి, కొనుగోలుశక్తి పెరిగి వారుకూడ కనీస జీవితావసరాలను కొనుక్కోగలిగినప్పుడే దేశం విద్యావిజ్ఞానాలతో పరిశ్రమలతో, కళలతో అభివృద్ధి చెందుతుంది

దేశంలో కోట్లకొద్దీ గజాల బట్ట తయారవుతోంది కాని కొనుగోలుశక్తిలేని ప్రజలు దేశంలో ఎక్కువమంది ఉండడంవలన దేశంలో ఆ బట్ట విడుదలకాక, లక్షలకొద్దీ జేళ్ళు నిలువబడిపోతున్నాయి

నిర్బంధ ప్రాథమిక విద్య అమలుజరపాలని ప్రభుత్వం పథకాలు వేసి ఏ లాభం కడుపునిండా తిండిలేనివాళ్ళు తమ పిల్లలను కూలి నాలి పనులకు పంపిస్తారుగాని బడులకు ఎక్కడ పంపిన గలుగుతారు?

దేశంలో నిరుద్యోగం ఎందుకుంది? పరిశ్రమలుఅభివృద్ధిచెందితే పదిమందికిఉద్యోగాలు దొరుకుతాయి పరిశ్రమలు అభివృద్ధి పొందాలంటే ప్రజల కొనుగోలుశక్తి అభివృద్ధిచెందాలి ఈ విధంగా భూమి సమస్యకు, అంటే వ్యవసాయ సమస్యకూ, అన్నిరంగాలలో అభివృద్ధికీ అవినాభావ సంబంధం ఉంది.

పదిహేను సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా భూమి సమస్య పరిష్కారం కాలేదు, భూమికి గరిష్టపరిమితులను నిర్ణయించి ఆ మిగిలిన భూమిని పేదలకు పంచాలన్న ప్రణాళికల లక్ష్యం నెరవేరలేదు, ఆంధ్రదేశంలో ఒక్కయేకరం మిగులు భూమిలేదు అన్నిరాష్ట్రాలలోనూఅంతే అందుచేతనే ఈ భూసంస్కరణలన్నీ ఆదరణలో నిలవక పోయాయి అందుకు ఒక్కటే ప్రత్యక్ష సాక్ష్యం గ్రామీణ ప్రజలలో అధిక సంఖ్యాకులు భూమిలేని పేదవారు ఉండటమే వ్యవసాయం, మెదలో గుదిబండవేసిన పశువులవలె ముందుకు సాగలేక పోవడమే, ఏటా 200 కోట్లవరకు ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవలసి రావడమే.

అంతేకాదు. రిజర్వ్‌బ్యాంకు ప్రకటించిన రిపోర్టులప్రకారం గ్రామాలలోని నూటికి 60 మంది ప్రజలు ఋణభారంతో కృంగిపోతున్నారు పట్టణాలలో కనీ 100/- తెచ్చుకొనే మధ్యతరగతి కుటుంబంలో గృహానికి అప్పుబాధ బాగా తెలుస్తుంది అదే విధంగా ఎల్లటూర్సులో నూటికి పదిమి పదిహేను మంది సుఖంగా జీవిస్తున్నారు గాని మిగిలిన వారందరూ హీన జీవితం గడుపుచున్నారు

భూమికలిగిఉన్నవారిలోకూడా అయిదు ఎకరాలోపు గలినవారు ఎక్కువమంది అందుచేత వారి పరిస్థితులు అధ్వాన్నంగానే ఉన్నాయి

అదనపు శిస్తు

గ్రామీణ పరిస్థితులు ఇలా ఉండగా గోరుచుట్టుమీద రోకటిపోటులా ప్రభుత్వం రైతాంగంపైఅభివృద్ధి ప్రణాళికల కోసమని అదనపు శిస్తు విధించింది. ఆ తరువాత చైనా ప్రమాదంవల్ల దేశానికి అత్యవసర పరిస్థితి ఏర్పడింది

దేశరక్షణ కోసం సకల సన్నాహాలు జరుపవలసి వచ్చింది అందుకు దేశంలో ప్రజలు తప్పక త్యాగం చేయవలసిందే అయితే దేశరక్షణనిధికి కోటీశ్వరులు, పెద్దపెద్ద టాస్వాములమీద కంటే ప్రభుత్వం ఆధారాన్నంతనూ నిర్బంధ పొదుపు పథకం ద్వారా, పట్టణ సామాన్య ప్రజలమీద, అదనపు పన్నులు గ్రామీణ ప్రజల మీద పడవేసింది ఇదికాక దరలను పెంచివేసి సామాన్య ప్రజలను దోచుకొనడం జరుగుతూనే ఉంది చైనాదాడి ప్రమాదం కొంత తగ్గినవెంటనే మహా విజ్ఞానసోద్యమం ద్వారా నిర్బంధక పొదుపు పథకాన్ని, బంగారం కంట్రోలు ఉత్తమవును కేంద్రప్రభుత్వం సవరించుకొనేటట్లు చేశారు

గ్రామీణ ప్రాంతాలలో అదనపు భూమి శిస్తు రద్దుకొరకు గత నవంబరు నెలలోనే పెద్ద ఆందోళన ప్రారంభమైంది కాని దేశానికి అత్యవసర పరిస్థితి ఏర్పడడంవల్ల అప్పుడు ఉద్యమాన్ని విరమించారు.

అదనపుశిస్తువల్ల రెట్టింపు పైగా శిస్తులు పెరిగిపోయాయి. కాని నూటికి 55 వంతులుమాత్రమే పెరిగిందనీ, పైగా పట్టణంలోనివారే ఎక్కువ వన్నులు చెల్లించు తున్నారని పట్టణంలోని వారికి పల్లెటూళ్ళలోని వారికి మధ్య తంపులు పెట్టాలని ప్రభుత్వం విపరీతంగా ప్రయత్నించింది తెలంగాణారైతాంగం ప్రధమ శ్రేణిలో విశదపడి సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించింది, వారం రోజులలో యించుమించు అన్ని జిల్లాలకు వ్యాపించింది కమ్యూనిస్టులు, ప్రజాపార్టీ కాంగ్రెస్‌వాదులు, ఇండిపెండెంట్లు, సర్వోదయ వాదులు, చివరకు స్వతంత్రపార్టీకి చెందిన కిసాన్ సమ్మేళన్ మున్నగు పక్షాలవారు పాల్గొన్నారు.

మంగళ సూత్రాలు సైతం జప్తు

ఐకాయిలు, అదనపుశిస్తు చెల్లింపలేకపోతే ప్రభుత్వోద్యోగులు స్త్రీల మంగళసూత్రాలదగ్గర నుండి గతసంవత్సరం జప్తులు చేశారు. ఈసారి తిండిగింజలు, పశువులు, పనిముట్లు అన్నీ జప్తులు మొదలుపెట్టారు పండినగింజలు పాపుకారు ఋణాలకు, శిస్తులకుపోగా తిండికి గూడా గింజలులేని గ్రామాలు రాష్ట్రంలోని అనేకచోట్ల ఉన్నాయి వేలు, లక్షలది రైతులు అట్టి స్థితిలో ఉన్నారు

ఇంట్లో తిండికి గింజలు లేకపోతే మొదట తల్లడిల్లేది స్త్రీ. వండటానికి, తన పిల్లలకు, భర్తకు వడ్డించడానికి చేని స్త్రీ హృదయం ఎంత కకావికలై అనుభవించుతుందో స్త్రీలకు తెలిసినంతగా మరెవరికీ తెలియదు అదనపు శిస్తుబట్టం తెచ్చి పెట్టిన ఈ దుర్భర పరిస్థితులవలన రైతాంగం స్త్రీలలో ఏర్పడిన అసంతృప్తికి ప్రతిబింబంగానే ఈనాడు అనేక ప్రాంతాలలో స్త్రీలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఎకిటింగ్ సాగించడానికి కారణం.

మన రాష్ట్రంలో 40 లక్షల ఎకరాల బంజర్లు వున్నవని రాష్ట్రప్రభుత్వం అర్థిక గణాంక సంస్థ అంచనా. 20 లక్షల ఎకరాలు పంచిపెట్టినట్టు ప్రభుత్వం చెబుతూంది మరి మిగిలిన 20 లక్షల ఎకరాలను కొంత వైనికుల కుటుంబాలకు వదలి మిగిలిన బంజరు భూములను పేదలకు పంచవచ్చు అందువలన పంటలూ అధికమవుతాయి వ్యవసాయ కార్మికులకు జీవనోపాధి కల్గుతుంది. కాని ప్రభుత్వం లోగడచేసిన వాగ్దానాలను మర్చిపోయింది సాగుచేసినవానికి పట్టాలివ్వక, సెటిల్‌లు విధించి వారిని అనేక యిబ్బందులపాలిస్తూంది అంటుచేత ఈ బంజర్లనువెంటనే పంచాలన్నదికూడా ఈ ఉద్యమం నినాదం ఇదికూడా గ్రామీణప్రజల, బలమైనకోర్కె. భూమిచేని పేదరైతుల, వ్యవసాయ కార్మికులకోర్కె. గ్రామీణస్త్రీలను ఈ సమస్యకూడా ఎంతగానో కదిలించుతుంది

ఉద్యమాలలో స్త్రీల పాత్ర

పురుషులు సంపాదించితే యింట్లో హాయిగా ఉన్నంతవరకు స్త్రీలకు ఆర్థిక సాంఘిక సమానత్వం రానన్నవిషయం అందరికీ తెలుసు అదేవిధంగానే ఈనాడు వ్యవసాయ సంస్కరణలకోసం, లేదా అదనపు శిస్తు తగ్గింపుకోసం, బంజర్ల పంపకంకోసం ఉద్యమం సాగుతుంటే రైతు వ్యవసాయ కార్మిక స్త్రీలు తమకు నిమిత్తంలేదని కూర్చుంటే, సమాన భాగస్వాములు కాకపోతే తమ వారసీస్థితిని తాము స్థిరపరచుకున్నవారపుతూరు అందుచేతనే వారు కదిలి ముందుకు వస్తున్నారు

జాతీయోద్యమంలో ఆనాడు స్త్రీలు కూడా పాల్గొని దేశస్వాతంత్ర్యానముపార్జనలో తమవంతు పాత్రకూడా వహించి, ఉప్పుసత్యాగ్రహంలోను విదేశీవస్త్ర బహిష్కరణలలోను పాల్గొనడం ద్వారానే అనాడు ఒక నూతన చైతన్యం కల్గింది

అదేవిధంగా ఈనాడు అదనపుశిస్తు రద్దు, బంజర్ల పంపకం కోసం జరిగే ఉద్యమంలో పాల్గొనడం ద్వారా స్త్రీలు తమ సమాన ప్రతిపత్తిని నిలబెట్టుకొనడమేకాక, వ్యవసాయ రంగంలో తీసుకురావలసిన మార్పులకోసం కూడా పోరాడిన వారవుతున్నారు.

స్త్రీ లోకానికి ఆదర్శం

ఈ సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్న మహిళలు సమాజంలో మిగిలిన స్త్రీ అందరికీ ఆదర్శవంత మవుతున్నారు.

పట్టణాలలోని ఫ్యాక్టరీలలో, ఆఫీసులలో పనిచేస్తున్న కార్మిక, మధ్యతరగతి మహిళలు తమ వేతనాల పెంపుదలకు, ఉద్యోగ రక్షణకు, ప్రమోషనులకు మొదలైన ప్రత్యేక సౌకర్యాలకోసం పోరాడుతున్నారు. అయితే ఈ సత్యాగ్రహోద్యమంలో పాల్గొని గ్రామీణ మహిళలు జరుపుతున్న నేటి పోరాటం అధికశ్రమర్దడ్డు, బంజర్లపంపకం, తద్వారా తమ జీవిత సమస్యలను కొంతవరకు పరిష్కరించుకోడానికేకాక, ఈనాడు మన వ్యవసాయ రంగంలో ఏర్పడిన పెద్ద ప్రతిష్టంభనను తొలగించడానికి కూడా ఉపయోగ పడుతుంది

నేటి పోరాటం అదనపు శిస్తు తగ్గింపు, బంజర్ల పంపకం కార్యక్రమంతోనే ఆగదు, ముందుకు సాగనలేదు. గ్రామీణ ప్రజలలో నూటికి 80 మందిని ఆకర్షించి, వారి ప్రధాన సమస్య – భూమి పంపకం సమస్యను ముందుకు తీసుకొనివస్తుంది. భూమి సమస్య పరిష్కారమే గ్రామీణ ప్రజల ఆర్థికస్థాయి పెంపుదలకు, వారి కొనుగోలుశక్తి పెంపుదలకు దోహదిస్తుంది. అప్పుడే దేశ పారిశ్రామిక కాలివృద్ధికి, విద్య విజ్ఞానాలు, ఉద్యోగావకాశాల అభివృద్ధికి దారితీస్తుంది

ఇట్టి ఉద్యమానికి నాయకత్వంవహించుతున్న/ మహిళలకు జేజేలు:

—హితైషి

భీమవరంలో సత్యాగ్రహం చేసిన వేంద్ర గ్రామ మహిళా దళం

పెద్దముష్టి

ఒక అర్థణా ధర్మంచేయవలసిందని అడుగుటకు మీ గుమ్మంలోనికి ఎవరైనా వస్తే వానిని వెంటనే ముష్టివానిగా జమకట్టి గెంటివేస్తారు కాని కట్నరూపేణా వేలకువేల రూపాయలు కావాలని అడిగే వారిని ఏమని పిలవాలి? ఇది పెద్ద ముష్టికాదా? రోడ్లపై ప్రక్కన ముష్టివాళ్ళు ఉంటకూడదన్నపుడు యీ పెద్ద ముష్టి యింకా మన సంఘంలో ఉండవచ్చునా? కావున వరకట్న దురాచారం వెంటనే నశించాలి

—తిలక్ స్వామీజీ

వివాహంలో స్వేచ్ఛ: నేటి పరిస్థితులు

వివాహమనే పవిత్ర శబ్దానికి అర్థమేమిటి? వివాహ సమస్య సమాజానికి సంబంధించినదా? జీవితానికి సంబంధించిన దా? లేక అర్థికానికి సంబంధించినదా? అసలు వివాహ మాడుట యెందుకొరకు? వివాహానికి అర్థికానికి సంబంధ మెందుకు? అంటే పథమవరులు పురుషులూ ధర్మార్థ కామాల్లో సమాన హక్కులు కలిగి ఆజన్మాంతం విడిపోకుండా ప్రేమానుబంధంతో కట్టుబడి గృహస్థధర్మాన్ని చక్కగా నిర్వర్తించగలందులకు

అగ్నిసాక్షిగా ధర్మేవ, అర్థేవ, కామేవ, నాతిచరామి అని ప్రామాణికం చేసుకొని (వివాహై గృహమేధినాన్) అన్నట్లు కేవలం కామోపభోగములనుభవించుటకే కాకుండా, సత్సంతానాన్ని పొందవంశం నిలబెట్టి పితృఋణ విముక్తులు కావడంకొరకు వివాహమాడేవారు (యీ విషయం మన పూర్వుల సంగతను కొంది) యిహపోతే, యిప్పటి అధునాతనుల విషయంలో యిది పూర్తిగా విరుద్ధం వీరు కేవలం ఐహిక చింతతోటే కాకుండా అర్థిక సమస్యలు కూడా వివాహంతో ముడిపెట్టి కేవలం అర్థిక దృష్టితోటె ఆలోచిస్తూన్నారు తలపెట్టిన మేరకు కనీసం వందరూపాయలు తగిలా ఆ పెండ్లి అంతటితో ఆగిపోవలసిందే వదువుయొక్క గుణగణాలతోటి పాండిత్యాంతోటి, విద్యా వివేకాలతోటి, వారికి నిమిత్తంలేదు. కేవలం డబ్బే ప్రధానం

బహుశా యిందువేతనే అన్నాడేమో భర్తృహరి "విఖ్యాత గుణాఢ్యులెల్ల తృణ కల్పము లొక్క ధనంబులేమికిన్" అని ఈ విషయాలో యువకుల కన్నా తలిదండ్రులే ఎట్టుడు యెక్కువ తమ పుత్రుని చదువుకు ఎన్నివేలు ఖర్చుపెట్టారో అంతకు రెట్టురెట్లుగా కన్యాదాతను పీడించి వసూలుచేయడమే వారి వంతు కట్నం పుచ్చుకోవడమే గాకుండా వివాహం వైభవంగా, ఆడంబరంగా జరిపించాలని వరతులు కూడా వుంటాయి పాపం కన్యాదాతకు కట్నం కన్నా పెండ్లి ఖర్చులు రెండు రాలకు పోకుండా, నూతన వస్త్రములతో నిరాడంబరమైన ఆదర్శ వివాహాలు యెందుకు జరుపగూడదు?

వైవాహిక సమస్యా పరిష్కారానికియువతీ యువకులకు కొంత స్వాతంత్ర్యమిచ్చినయెడల కట్నాలసమస్య సమసిపోవచ్చు.

ప్రస్తుత పరిస్థితుల్లో వధూవరులు పూర్వంలాగే తమ జీవిత భవిష్యత్తును గూర్చి నిర్ణయించలేనంత చిన్నవారు కాదు వారి వారి కోరికలకు అనుగుణమైన వారిని యెన్నుకొని అనుకూల దాంపత్యంతో కట్టు రహితంగా నిరాడంబర వివాహం జరుపుకొని ఆదర్శవంతులవడానికి అవకాశ ముంది. ఈ అవకాశాన్ని పెద్దయిన తలిదండ్రులు అనుమతి లేనిదే అటు వరని యువతీయువకులు ముందుకు రాలేరు ఇలా కాకుండా యువతీ యువకుల అభిప్రాయానికి వ్యతిరేకంగా వివాహాలు జరించినవారు, వారి కోర్కెలను దమ్ముకు బలితీసుకొనడమే జరుగుతుంది వీటిపరిణామం ఎందరో యువతీ యువకులు ఆత్మహత్యకు గురిఅవుతున్నారు యెన్నో కాపురాలు విచ్ఛిన్న మవుతున్నాయి తలిదండ్రుల కన్నీటి బిందువులతో నిత్యయుద్ధపడుతూ కల్యాణవేదికపైనుండి వరుడు కన్నా యీనాటి యువతులు తదుపరి ఆర్థికసమస్యలలో తలిదండ్రులను సుఖపెట్టి తమ కాళ్ళమీద తాము నిలబడటమే పుత్రధర్మమూ, శ్రేయోదాయకమూను.

ఈ విషయంలో తలిదండ్రులని వ్యతిరేకించి, పూర్ణ స్వాతంత్ర్యమైన కన్న ప్రియునికి పంపిన సందేశాన్ని గూర్చిన పురాణ గాథ వుదహరిస్తూ రుక్మిణీ కల్యాణ పద్యంలోని పద్యం

అన్నతలంపు తానెరిగి, యన్నవ నీరజగంధిలోన వన్నతనొంది యాప్తుడగు, బ్రాహ్మణు నొక్కని జేరి గర్భ సంపన్నుడు, రుక్మి నేడు నను చైద్యున కిచ్చెదనంచు నున్నవా, దెన్ని విధంబులందని బదేశ్వర చక్రికి విన్నవించవే

అని కొన్ని రహస్య వచనాలుకూడాచెప్పి పంపుతూ 'వనిత, తనంత తావలచి' రావడంవల్ల అన్యథా భావించి నిరాకరించినప్పటికీ కోరడం తప్పుకాదని సమర్థిస్తుంది. ఈ విషయంలో యింకొకవద్యంకూడా వుదహరిస్తున్నాను

దమ్యన్తి, లోకమనోభిరాము, కుచ, విద్యా, రూప భాగ్యాన్య, సౌజన్య, స్త్రీలల దానశౌర్య కరుణ సంశోభితున్, నిన్ను నేకస్వరల్‌కోరుగ కోరదే మును రమాకాంతాలలామంబు, రాజనేకసింహా! నావలననే జన్మించెనే మోహముల్

కులము, విద్య, రూపము, తరుణత్వమూ సుజనత్వము సంపద, బలము వితరణ కరుణ, శూరదయ, యిన్ని గుణముతో శోభించుకూ సర్వ లక్షణ సంపన్ను డవయిన నిన్ను యేకస్వరల కోరదు?

యెవరయినా కొదుకొంటారు. అలా కోరడంలో తప్పులేదు. లలనారత్న మచుల లక్ష్మి పూర్వం పాలసముద్రం నుంచి పుష్పదామంలో రాగానే దేవేంద్రాదిదేవతలంతా నన్నేవరిస్తుందని అల్లుడుచాచి చూస్తూండగా స్వయంగా విష్ణువునే వరించలేదా? ఈ మోహము నావల్లనే జన్మించలేదని సమర్థిస్తూ సౌశీల్యతాపాసులేనోలిగా పెట్టి నన్ను నీ అర్ధాంగిని చేసుకొమ్మని, నూపజన్మలయినా నిన్నే చింతిస్తూ ప్రాణాలు వదులుతానని చెప్పి వంపుతుంది ఇన్ని విషయాలు యింత వివరంగా ప్రయనికి సందేశాన్నంపి తండ్రిని సోదరులనూ వ్యతిరేకించి తమ కోరిన భర్తను పొందగలిగిన యువతి అనాటి సమాజంలోనే వుండంటె యెంతో ఆశ్చర్యంగా వుంది

పాతివ్రత్యమంటే అర్థమేమి?

పాతివ్రత్యమంటే కేవలం భర్తచెప్పుచేతల్లో అణగిపోవడంకాదు విది వశాత్తు భర్త అడ్డతోవత్రొక్కినప్పటి సన్మార్గంలో పెట్టవలసిన బాధ్యతకూడా వుందని నిరూపిస్తున్నాయి మన పురాణాలు అనాటి నలదమయంతుల విషయం తీసుకొందాం దుర్యోధనానికితోడు జూదంలో రాజ్యాన్ని కోల్పోవడమేకాకుండా కట్టుకొన్న భార్యను నట్టడవిలో వదిలివెళ్ళిపోతే అయిల్లాలి గతి యేమవాలి? పాపం ఆ పతివ్రతాలోపమే ఎన్నో తిప్పలుపడి తండ్రి యిల్లు చేరుకొని ద్వితీయ స్వయంవరమను మిషతో భర్తను రప్పించి, అనునయ వాక్యాలతో భర్తను

(మిగతా 6 వ పేజీలో)

శ్రీమతి ఖండవల్లి లక్ష్మీకాంతమ్మ

స్త్రీలు - ఉన్నతవిద్య

మన దేశములో అతిశోచనీయ స్థితిలోవున్న మహిళల నుద్ధరించటానికి జరుగుచున్న కృషి యీనాటిదికాదు షుమారు నూరు సంవత్సరాలక్రితం రాజా రామమోహనరాయ్ సహగమన నిరోధకంతో ప్రారంభింపబడి, దినదినాభివృద్ధి చెందుచునే యున్నది. కందుకూరి వీరేశలింగం వంటలుగాయి మహిళల బాధలు చూడలేక వితంతు వివాహోద్యమం బాల్యవివాహ నిషేధం స్త్రీ విద్యావశ్యకత మొదలైన సమస్యలపై ఆంధ్రప్రజానీకాన్ని మేలుకొలిపి మహిళోద్ధరణకు అవిరామమైన కృషిసల్పి యెనలేని కీర్తినార్జించినారు.

ఇట్టి మహనీయుల కృషి ఫలితముగానే మహిళాలోకం కళ్ళుతెరిచి మహిళా సంఘాలు నిర్మించుకొని తమ ఆర్థిక, సాంఘిక హక్కులకై పోరాడి ఫలవరకు ముందంజ వేసినదని చెప్పవచ్చును అయితే మహిళలు తాము సాధించవలసినదానికన్నా సాధించుకొన్నది చాల స్వల్పమేనని యిప్పుడు నొక్కిచెప్పవలసి యున్నది. బుద్ధిమంతులైన సంఘసంస్కరణాభిలాషులైన పురుషులు కొంతమంది మహిళల శ్రేయస్సుకొరకు కృషి చేయుచున్నప్పటికీ, ముఖ్యముగా మహిళలే తమ కాళ్ళపై తామని నిలవడి తమ హక్కులకై పోరాడవలసియున్నదనే విషయం మహిళలు గుర్తించవలసియున్నది. మహిళలు తమ హక్కులేవో గుర్తెరింగి వాటిని సాధించుకొన వలయునంటే కుండా మానివేసినందున పై మూడు నేడియూ పూర్తిచేయలేకపోవుచున్నా

ప్రపంచ జనాభాలో దానపు సగం స్త్రీలే యున్నారు ప్రపంచమానవశక్తికలవారుతమబుద్ధిజ్ఞానమును శక్తిసామర్థ్యములను సేవకై వినియోగించినంతనే దేశమును సంపూర్ణాభివృద్ధియును జరుగుతాయి రెండు చేతులున్నను ఒక చేతితో మాత్రమే పనిచేసినట్లు మాత్రము పనిచేయగలరో, సగము స్త్రీలుకూడ తమ శక్తిని సంపూర్ణముగా వినియోగించినందున సంఘాభివృద్ధికు మాత్రమే పుండగందు అంతేకాకుండా కొంతవరకు స్వయంకృషివల్ల చేయలేనంతకాలము జీవనోపాధికై మీద యాధారపడి స్వతంత్ర జీవనం జరుపుటపడకాలదు అట్లు బరుపడడానం స్త్రీలు యోన్నత్యము పొందకాలరు. యము నిర్వివాదాంశము.

ఆర్థిక స్వాతంత్ర్యం

నేటి స్త్రీలు సమాజములో ఎదుగు సమానత్వము పొందవలెనని ఆర్థికసమపరమా ఆర్థిక స్వాతంత్రమనే యాస్థిలో కొడుకులతోపాటు కూడ సమాన భాగము కలిగి యుండ మాత్రమే కాదు ప్రతి స్త్రీకూడ తన శక్తిపై యాధారపడి సమపార్జనన

పెండ్యాల కామేశ్వరి (II బి. ఎ.)

ముందు మహిళలలో విద్యా ప్రబోధము జరుగవలసియున్నది

మహిళలలో విద్యావ్యాప్తి కొరకు మన ప్రభుత్వము స్త్రీల కళాశాలలను పైతమ స్థాపించియు విద్యార్థినులకు జీతములు తగ్గింపు, స్కాలర్‌షిప్పులు వగైరాల నిచ్చియు అనేక విధముల ప్రోత్సహించుచున్నది. ఇట్లు తల్లి దండ్రులుకూడ విద్య చెప్పించుచు ముందుకు వచ్చుచుండుట ముదావహమైన విషయము.

ఇదివరకు నాల్గు వివాహములు జరిపే కాలంలో స్త్రీ విద్య యనేది నామమాత్రముగానే యుండేదని చెప్పవచ్చును. ఎందుకనగా యెనిమిది సంవత్సరములకే బాలికలకు, వివాహము చేయుటవల్ల అప్పటినుండి తమ బాలికల యెడల బాధ్యత తీరిపోయినదనే భావము యేర్పడి బాలికలచేత నోములు వ్రతములు చేయించుట అత్త యింటి పుట్టింటి రాకపోకలు, వేడుకలు జరపటం, రజస్వల కాగానే అమ్మాయిని అత్తగారి యింటికి పంపటము అనే కార్యక్రమంతో ఆడపిల్లలకు దడువు చెప్పించుచుమనే అవకాశమునకే యవకాశము ఉండెడిదికాదు.

నూతన శకం

కాని సంఘ సంస్కరణము మరికొంత ముందుకేగి కారదావట్టము రావటముతో స్త్రీ జాతికి వివాహకరమైన బాల్య వివాహము అంతరించి మహిళా లోకములో నూతన శకమారంభమయిన తర్వాత స్త్రీ విద్యను గురించి యాలోచించుటకు తల్లిదండ్రులకు కొంత యవకాశమేర్పడినది తల్లిదండ్రులు తమ

ప్రవక్త శిరోజాన్ని దొంగిలించిన వ్యక్తుల పేర్లు వెల్లడి

లోక్‌సభలో శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

జమ్మూ కాశ్మీరు రాష్ట్రంలోని హజరత్‌బాల్ మసీదు నుండి ప్రవక్త మహమ్మద్ పవిత్ర శిరోజ అపహరణ సందర్భంగా అరెస్టయిన ఐగుగురు వ్యక్తుల పేర్లను హోమ్ మంత్రి శ్రీ నందా నేడు లోక్‌సభలో బయటపెట్టారు

వారు, అబ్దుల్‌రహీంబంధే (శిరోజ సంరక్షకుడు), అబ్దుల్ రషీద్, గులాంమహమ్మద్‌బట్ శిరోజం అపహరణ కేసుకు సంబంధించి సంతవరకు కొంతమందివ్యక్తులపైన ప్రాథమిక ఆరోపణలు చేయబడ్డాయని హోంమంత్రి తెలియజేశారు ఇంకా విచారణ జరుగుతుందనీ, కొంతమంది అనుమానితులను ఇంకా విచారణ జరుపవలసి ఉందని ఆయన అన్నారు

జమ్ము - కాశ్మీరు రాష్ట్రానికి చెందని న్యాయమూర్తి ఈ అపహరణ కేసును విచారిస్తారని శ్రీ నాద్‌పాయ్ ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

రాజ్యసభలోకూడా శ్రీ నందా ఇదే ప్రకటన చేశారు.

అబ్దుల్ రషీద్ బాలుడని, ప్రవక్త శిరోజాన్ని తిరిగి యథాస్థానంలో ఉంచి పారిపోతుండగా అతన్ని పట్టుకున్నారని శ్రీ నందా తెలియజేశారు.

గులాం మహమ్మద్ కేసులో ముఖ్యమైన వ్యక్తని, పాకిస్తాన్‌తో అయనకు సంబంధాలు ఉన్నట్టు అనుమానాలున్నాయని శ్రీ నందా అన్నారు పాకిస్తాన్‌కు ఆయన వెళ్ళటం రావటం జరుగుతుందని, అందుచేత ఏదో ఒక సంబంధం లేకపోలేదని భావింపబడుతుందని శ్రీ నందా తెలియజేశారు

ఒంగోలు అఖిలపక్ష కార్యాచరణ కమిటీ

శ్రీ బి. వి. ఎల్. నారాయణ అధ్యక్షతన

ఒంగోలు, ఫిబ్రవరి 18

ఒంగోలులో ప్రథమ సత్యాగ్రహదీక్షకు పన్నాసం జరిగిన సందర్భంలో తాలూకా అఖిలపక్ష కార్యాచరణ కమిటీని ఎన్నుకొన్నారు.కమిటీకి శాసనసభ్యులు శ్రీబి.వి ఎల్ నారాయణ అధ్యక్షులుగానూ, శాసనసభ్యులు శ్రీ పాటిబండ్ల రంగనాయకులు ఉపాధ్యక్షులుగానూ, శ్రీ బోడపాటి లక్ష్మయ్య కార్యదర్శిగాను ఎన్నికయ్యారు

కమిటీ సభ్యులు శ్రీయుతులు చదలవాడ ఆంజనేయులు, చెరుకూరి వెంకటేశ్వర్లు, తొనిసేని నారయ్య, కల్లూరి సోమయ్య, కటారి రాపువులు, కరవది వెంకటేశ్వర్లు షేక్ మొహిద్దీన్ ఇలానీ బోగిరెడ్డి స్వామిరెడ్డి, [illegible] రామిరెడ్డి, అన్నా[illegible]తి వెంకటసుబ్బయ్య టి. అనంత[illegible]ష్టయ్య

(8 వ కాలం తరువాయి)

[illegible]గాంది.

ఖమ్మం

ఖమ్మం, ఫిబ్రవరి 17

[illegible]దుమూరు గ్రామానికి చెందిన 30 మంది [illegible]ట్ల ఒకజట్టు, శ్రీయుతులు గాజుల [illegible]య్య, నాగశేషదాసుగారల నాయకత్వాన [illegible]క్కడ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు [illegible]గ్రహం చేసింది వారిని పోలీసులు [illegible] చేశారు.

విశాఖపట్టణం

విశాఖపట్టణం ఎప్రవరి 17

[illegible]శాఖజిల్లా కమ్యూనిస్టు నాయకులు [illegible] వి కె వల్లభరావు పోతిన సత్యనారాయణ శాసనసభ్యులు శ్రీ కోడుగంటి గోవింద [illegible]రావులతోసహా నేడిక్కడ పదిమంది సత్యాగ్రహం ఒక జట్టుగా దీక్షకు జిల్లాకలెక్టర్ కార్యాలయంముందు సత్యాగ్రహం చేసింది వారిని పోలీసులు [illegible] చేశారు.

నెల్లూరు

నెల్లూరు, ఫిబ్రవరి 17

[illegible]న సభ్యులు శ్రీ సర్వర్ పేమయ్యగారి [illegible]త్వాన 17 మంది వలంటీర్ల ఒక జట్టు [illegible]డ సత్యాగ్రహం ప్రారంభించింది.

కొత్తగూడెం

కొత్తగూడెం, ఫిబ్రవరి 17

[illegible]శనసభ్యులు శ్రీ ఎర్రా సత్యనారాయణ [illegible]నాయకత్వాన గంగపాలు, కొత్తగూడెం [illegible]కొండ మొదలు గ్రామానికి చెందిన 20 [illegible]వలంటీర్లు నేడు ఖమ్మంజిల్లా కొత్త[illegible]లోని ఆర్ డి ఓ కార్యాలయం [illegible] సత్యాగ్రహం చేశారు.వీరిని పోలీసులు [illegible] చేశారు

[illegible]తకు ముందు 2000 మంది ప్రజలు [illegible]ళ్కొలిచారు

సల్లగొండ

[illegible]యులు సైదా మల్లారెడ్డి, పి. సత్యం [illegible]

పర్జీనియా పుగాకు ఉత్పత్తి,కొనుగోలు దార్ల సమావేశం

గుంటూరు, ఫిబ్రవరి 16

ఫిబ్రవరి 19 వ తేదీ సాయంత్రం 4 గంటలకు గుంటూరులో వ్యవసాయ శాఖామంత్రి శ్రీ బలరామిరెడ్డిగారి అధ్యక్షతన వర్జీనియా పుగాకు ఉత్పత్తి, కొనుగోలు దార్ల సమావేశం జరుగుతుంది ధరలు ఎడిపోయినపరిస్థితి ఏర్పడ్డ పరిస్థితులనుగురించి కూలంకషంగా చర్చింపబడును గాన, పుగాకు పుత్పత్తిదారుల ప్రతినిధులుపాల్గొని సమావేశము జయప్రదము చేయవలసిందిగా శ్రీ పంచుమర్తి లంగారావుగారు కోరుచున్నారు (ఏ వి)

పోస్టు, టెలిగ్రాఫ్ ఉద్యోగులకు ఓవర్ టైమ్ ఎలవెన్సులు

హైద్రాబాద్, ఫిబ్రవరి 16

పోస్టు టెలిగ్రాఫ్ డిపార్టుమెంటులోని ఓవర్ టైమ్ ఎలవెన్సు పథకాన్ని అదనంగా అనేక రకాల ఉద్యోగులకు విస్తరింపజేస్తూ పోస్టు, టెలిగ్రాఫ్ డిపార్టుమెంటు ఒక కొత్తపథకాన్ని తయారుచేసింది

ఈ ఎత్తరం, 1964 మార్చి 16 తేదీనుండి అమలులోకి వస్తుంది. పోస్టాఫీసులలోని సిబ్బంది మెయిల్ - మోటారు ఆర్గనైజేషన్ సిబ్బంది కాల్ డ్యూటీ స్టాఫ్, ఇంజనీరింగ్ బ్రాంచిలో సబ్‌యిన్‌స్పెక్టర్, లైన్‌మన్ వగైరా ఉద్యోగులక తప్పకుండా వర్తించుతుంది ఇప్పటివరకూ ఓవర్‌టైము ఎలవెన్సు సౌకర్యం లేని, డివిజనల్ మరియు ఎడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాలలోని గెజిటెడ్ ఉద్యోగులు కానివారికి ఈ ఎత్తరం వర్తించుతుంది

ఆదివారం, వారాంతపు సెలవులు, సెలవు దినాలలో పనిచేసినందుకు ఎక్కువ ఎలవెన్సు వుంటుంది

సెలవునాడు పోస్టుమన్ ఓవర్‌టైము రేటు రూపాయినుండి రెండురూపాయలకు పెరుగుతుంది.

కమ్యూనిస్ట్-డెమొక్రటిక్ ఫ్రంట్ సర్వసభ్య సమావేశం

హైద్రాబాద్, ఫిబ్రవరి 16

కమ్యూనిస్టు డెమొక్రటిక్ లెఫ్ట్‌నేదర్ ఫ్రంట్ సర్వసభ్య సమావేశం ఈ నెల 20వ రాత్రి 8గంటలకు జరుగుతుందనీ,సభ్యులందరూ ఉదయానికే హైద్రాబాదు చేరుకోవాలని ఫ్రంట్ నాయకులు శ్రీ సుందరయ్య వ్రాస్తున్నారు. సమావేశంలో చర్చనీయాంశాలు : (1) గవర్నరు ప్రసంగం, (2) సత్యాగ్రహం, (3) బడ్జెట్

సత్యాగ్రహం వార్తలు

కార్యకర్తలకు ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి సూచన

హైద్రాబాద్, ఫిబ్రవరి 13

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యాలయం యీ దిగువ ప్రకటన చేస్తున్నది

'రాష్ట్ర సమితి కార్యాలయానికి సత్యాగ్రహ వార్తలు పరిగ్గా వెంటనే అందుటలేదు ప్రతిదినము కార్యకర్తలు తప్పనిసరిగా సమాచారం పంపించాలి

1 కేంద్రం పేరు
2. పాల్గొన్న సత్యాగ్రహుల సంఖ్య
3, దళ నాయకుని పేరు
4 అరెస్టులు (ఏమైనా వుంటే)
5. ప్రదర్శనలు ఊరేగింపులలో సంఖ్య
6. ఇతర ముఖ్యమైన వివరాలు వుంటే.

ప్రతిదినము హైద్రాబాదు సమీపములో వున్న జిల్లాలనుండి టెలిఫోను చేయువారు 32473 నెంబరుకు మధ్యాహ్నము 3 గంటలలోపున వీలైనంత వరకు ఫోను చేయాలి మారుపు ప్రాంతమువారు, ఫోను చేయుటకు అవకాశము లేనివారు ప్రతిదినము 12 గంటలకు (మధ్యాహ్నం) విధిగా రాష్ట్ర సమితి కార్యాలయానికి టెలిగ్రామ్ పంపించాలి టెలిగ్రామ్ కమ్యూనిస్టు హైద్రాబాదు" అని మాత్రమే ఇవ్వాలి రోజూ వార్తలు పంపకపోతే ప్రభుత్వం ఇచ్చే పాక్షిక వార్తలే పత్రికలలో పడతాయి

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యాలయం, హైద్రాబాద్.

పెంచిన కరువుభత్యం బహుస్వల్పం

జీవనవ్యయసూచికీ, దీనికీ పొత్తులేదని ఐ. యన్. టి. యు. సి. విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

ప్రభుత్వం పెంచిన కరువుభత్యం, జీవనవ్యయసూచీ పెరుగుదలతో పోల్చినపుడు అతిస్వల్పమనీ, జీవనవ్యయసూచీతో కరువుభత్యాన్ని జతపరచాలని స్టాండింగ్ లేబర్‌కమిటీ తీర్మానాల అమలుకు ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలనీ, బోనస్ కమిషన్ నివేదికను ప్రభుత్వం వెంటనే ఆమోదించి, ఆ సిఫారసుల అమలుకు పూనుకోవాలని జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గం ప్రభుత్వాన్ని కోరింది

ఇంజనీరింగ్, రసాయనాలు కాగితంవంటి పరిశ్రమలకు వెంటనే వేతనాల బోర్డులను నియమించేందుకు అవసరమయిన చర్యలను సత్వరం తీసుకోవాలని కోరింది

ఈ పరిశ్రమలకు వేతనాలబోర్డులను నియమించటంలో జాప్యం చేస్తున్నందుకు తన నిరసనను వ్యక్తంచేసింది

కట్టడ, నిమింటు పరిశ్రమకు రెండవ వేతనాల బోర్డును నియమించాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకున్నందుకు అభినందించింది

బోనస్ కమిషన్ సిఫారసులకు ప్రభుత్వం ఆమోదించి, అన్నిపక్షాలు ఆమోదించేటట్లు చేయాలనీ, ముఖ్యంగా బోనస్‌కు సంబంధించిన వివాదాలలో ఆ సిఫారసులను అధికారులు అమలు జరిపేటట్లు చూడాలనీ కోరింది.

జీవనవ్యయసూచిక, కరువుభత్యంలో జతపర్చాలని స్టాండింగ్ లేబర్ కమిటీ ఆమోదించిందనీ, ఆ తీర్మానం అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకోవాలనీ మరో తీర్మానంతో కోరింది

కేంద్రప్రభుత్వం పెంచిన కరువుభత్యం, జీవనవ్యయం పెరుగుదలతో పోల్చితే అతి స్వల్పమని విమర్శించింది. నిజవేతనాల స్థాయి నైనా 1949 స్థాయిలో నిలపడానికి చర్యలు తీసుకోమని కోరింది,

ప్రభుత్వం పెంచిన 2 లేక 5 రూపాయలు పెరిగిన ధరలవల్ల వచ్చేనష్టాన్ని పూడ్చగలవని ప్రభుత్వం వాదిస్తే, ఈ పెరుగుదలకంటే, వేతనాల కమిషన్ నివేదికనాటి రేటుకు తమకు వస్తువులను సప్లయి చేయమని ఉద్యోగులు కోరుతారని హెచ్చరించింది

300 మంది కంటే ఎక్కువ కార్మికులున్న ఫ్యాక్టరీలలో సంస్థలో చౌక డిపోలను ఏర్పరచాలని, కైరోపాక్షిక మహాసభ నిర్ణయించిన యజమానులు ఆ నిర్ణయాన్ని నాలికి వదిలారని మరోతీర్మానంలో విమర్శించింది

శ్రీనివాసరెడ్డి, గారల నాయకత్వాన 166 గురు సత్యాగ్రహులు నేడు నల్లగొండజిల్లా కలెక్టర్ కార్యాలయం ముందునా గ్యగ్రహం ప్రారంభించారు

4 గురు సభ్యులతో కూడిన చైనా సాంస్కృతిక ప్రతినిధివర్గం ఢాకానుండి నేడు కొత్తింపుడు చేరుతుంది

సర్కస్ గ్యాలరీ కూలి, ప్రేక్షకులకు గాయాలు

హైద్రాబాద్‌లో దుర్ఘటన

హైద్రాబాద్, ఎప్రవరి 16

ఈరోజ హైద్రాబాద్‌లో ప్రారంభమయిన సోవియట్ సర్కస్ గ్యాలరీ కూలి అనేక మంది ప్రేక్షకులకు గాయాలు తగిలాయి

ఈ ప్రమాదంలో ఎవరూ చనిపోలేదు.

ప్రదర్శన ప్రారంభం అయిన గంటతర్వాత గ్యాలరీ కూలింది

గుఱ్ఱంపై ఒక రౌతు ఫీట్సు ప్రారంభించటం తోటే వెనుకనుండి ఒక పెద్ద శబ్దం అయి గ్యాలరీ కూలింది తా గ్యాలరీ గడలతో కట్టారు. లైట్లు ఆరిపోయాయి

కాని వెంటనే వాటిని వెలిగించగలిగారు గాయపడ్డవారికి అక్కడే ప్రథమ చికిత్స చేశారు.

పోలీసు నేడియంలో సర్కస్ ప్రదర్శనకు అనుమతించక పోవడంవలన ఈ నేడియం వెనుక వెదుళ్ళతో ఈ గ్యాలరీని నిర్మించారు ఎ డజ్జు. కాళ అజమాయిషీక్రింద ఈ నిర్మాణం జరిగింది, ప్రదర్శనం ప్రారంభించిన గంటకే గ్యాలరీ కూలిపోవడం చూస్తే ఇది అజాగ్రత్తగాను నిర్లక్ష్యంగాను నిర్మించారని అక్కడ భావించుతున్నారు.

ఉత్తర కొరియాతో అరబ్ రిపబ్లిక్ దౌత్యసంబంధాలు

కైరో, ఫిబ్రవరి 16

ఉత్తరకొరియాతో ఐక్య అరబ్ రిపబ్లిక్ త్వరలో దౌత్యసంబంధాలను ఏర్పరచుకోనున్నట్లు విశ్వసనీయవర్గాలవారి ద్వారా తెలుస్తున్నది.

ఉత్తర కొరియా గత అక్టోబరులో ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో దౌత్యసంబంధాలను ఏర్పరచు కున్నది

గ్రామోద్యోగుల సమ్మె విరమణ

రాష్ట్రసంఘం నిర్ణయం

హైద్రాబాద్, ఫిబ్రవరి 16

గత 10 రోజుల నుండి సాగుతున్న గ్రామోద్యోగుల ఉద్యమం నేడు విరమించినట్లు గ్రామోద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గం ప్రకటించింది ముఖ్యమంత్రితోనూ రెవిన్యూమంత్రితోనూ, రెవిన్యూశాఖ ఉన్నతాధికారులతోనూ జరిపిన సంభాషణల తదనంతరం కార్యవర్గ సభ్యులు ఈ నిర్ణయాన్ని ప్రకటించారు

ఫిబ్రవరి 7 వ తేదీన గ్రామోద్యోగుల ఉద్యమం ప్రారంభ సయినది లగాయితూ పర్కాలజిల్లాలోని 40 వేల మంది గ్రామోద్యోగులలో 16 వేల మంది ఇప్పటికి తమ రికార్డులను స్థానికాధికార్లకు అప్పగించి వేతరని రాష్ట్రసంఘం అధ్యక్షులు శ్రీ కె వీరభద్రరావుగారు తెలియచేశారు.

తిరిగి ఎనలు ప్రారంభించవలసిందిగా గ్రామోద్యోగులందరికీ టెలిగ్రాములు పంపుతామని ఆయన చెప్పారు

ఆందోళనను విరమించినందుకు ప్రభుత్వం తన సంతృప్తిని వెల్లడించుతూ రికార్డులు అప్పగించిన గ్రామోద్యోగులను తిరిగి ఎనిలోకి చేర్చుకోవలసిందిగా కలెక్టర్లను ఆదేశాలిచ్చింది ఆదేసందర్భంలో తరచు పని నిలుపుదలకు వాడుకునే దొరజీ గ్రామోద్యోగుల సంఘానికి ఉచితం కాదని ప్రకటించింది.

న్యాయమైన కోర్కెల ఎరీలనకు అన్ని స్థాయిలలోనూ ప్రభుత్వం సిద్ధమైనదనీ, కాని వెదరింపులకు లొంగదని అధికార ప్రకటనలో ప్రభుత్వం పేర్కొన్నది,

ముఖ్యమంత్రి రెవిన్యూమంత్రి, ఇతర ఉన్నతాధికారులతో సమావేశం జరిపిన తరువాత గ్రామోద్యోగుల రాష్ట్ర కార్యవర్గం ఆందోళనను విరమించడానికి నిర్ణయించింది

తమ డిమాండ్లలో కొన్నింటిని ప్రభుత్వం అమోదించిందనీ, మిగతావాటి ఎరీలనకు అంగీకరించిందని రాష్ట్ర సంఘం అధ్యక్షులు అన్నారు

గ్రామీణ పరిపాలన విషయమై తుది నిర్ణయం తీసుకొనేముందు తమతో సంప్రతించడానికి ప్రభుత్వం అంగీకరించిందన్నారు. గ్రామోద్యోగులను, నౌకర్లను తొలగించటోనని ప్రభుత్వం హామీ యిచ్చిందని కూడా అన్నారు.

కంకిపాడు ఉపఎన్నిక పోలింగ్ సరళి

విజయవాడ ఫిబ్రవరి 16

కృష్ణాజిల్లా కంకిపాడు నియోజకవర్గ ఉపఎన్నికలో నేడు సాయిత్రి 60 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నట్లు అంచనా వేస్తున్నారు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

వ్యవసాయ తరుణం అవడంవలన ఉదయం పోలింగ్ మందకొడిగా సాగింది సూటికి 25 నుండి 30 వరకు మాత్రమే ఓటర్లు పోలైనాయి. స్త్రీలు చాలా హెచ్చు సంఖ్యలో పోలింగ్‌కు వచ్చారు

నియోజకవర్గంలో జరిగిన ఈ ఉపఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థిగా శ్రీ పైనేని లక్ష్మణస్వామి, కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు ఇండిపెండెంట్ అభ్యర్థిగా శ్రీ ఎస్ లక్ష్మీనారాయణ పోటీచేశారు

నీగ్రో పౌరహక్కులకై వాషింగ్‌టన్‌లో మరో ప్రజా ప్రదర్శన

మార్టిన్‌లూథర్ పెల్లడి

లాస్‌ఏంజిల్స్, ఫిబ్రవరి 16

నీగ్రో పౌరహక్కులకొరకు మరొకసారి వాషింగ్‌టన్‌కు ప్రజాయాత్ర నడపటం అవసరం కావచ్చునని నీగ్రో నాయకుడు మార్టిన్ లూథర్ కింగ్ గతరాత్రి ఇక్కడ అన్నారు.

నీగ్రోలకు సమాన పౌరహక్కులుండాలని గత ఏడాది వాషింగ్‌టన్‌లో లక్షలాది నీగ్రోలు, తెల్లజాతీయులు బ్రహ్మాండమయిన ప్రదర్శన జరిపారు నీగ్రోల సమానత్వంకోసం జరిపిన ప్రదర్శనలలో యిది చాలపెద్దది

పౌరహక్కుల చట్టం పార్లమెంటు ముందు వుంది. అధ్యక్షులు జాన్సన్‌పై దక్షిణాది ప్రతినిధులుతీసుకువస్తున్న ఒత్తిడి కారణ అందోళన కల్పిస్తున్నది అని ఆయన అన్నారు

ఈ చట్టాన్ని అడ్డుపరుచే, మరో ప్రజాయాత్ర జరపవలసి వుంటుందని అన్నారు

'ఇది నిజమయిన పరీక్ష కాగలదని ఆయన చెప్పారు.

సత్తెనపల్లిలో 20 న సత్యాగ్రహం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 16

సత్తెనపల్లితాలూకా అఖిలపక్ష కార్యాచరణ సమితి నాయకత్వాన 20 వ తేదీన సత్యాగ్రహం జరుగుతుంది. 19న పగలు ఒంటిగంటకు హార్నాటాకీస్‌లో అఖిలపక్ష సదస్సు జరుగుతుంది

, కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ మాకినేని బసవపున్నయ్య పార్లమెంటు సభ్యులు శ్రీ కొల్లా వెంకయ్య, శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సత్యాగ్రహ దళ నాయకులు శ్రీఅమ్‌చినరసింహారావు మొదలగువారు ప్రసంగిస్తారు

సాయంత్రం ఆపగటంకు ఊరేగింపు బహిరంగసభ జరుగుతుంది

20 వ తేదీ ఉదయం 9-30 గంటలకు తాలూకాకేంద్రవద్ద ఎకెటింగ్ జరుగుతుంది.

అప్పాంశాసనసభ ఇండిపెండెంటుసభ్యులు శ్రీ ఎస్‌వెల్ పోస్నా తన యింటిపై రెండు చేతిబాంబులు విసరటం వలన గాయపడ్డారు.

రాజీనామాకు శ్రీ చాకో సంసిద్ధత

తిరువనంతపురం, ఫిబ్రవరి 16

పీడ్ ఉద్యమంతో అప్రతిష్ఠపాలైన, కేరళాలోని మంత్రి శ్రీ పి టి చాకో నిన్న యిక్కడ జరిగిన రాష్ట్ర పార్లమెంటరీ పార్టీ సమావేశంలో రాజీనామా చేయడానికి తన సంసిద్ధతను వెల్లడించినట్లు తెలియ వచ్చింది. రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ఆర్ శంకర్ మొన్న చేసిన ఒక ప్రసంగంలో తనపై విశ్వాసంలేదని ప్రకటించిన దృష్ట్యానే తాపీ నిర్ణయానికి వచ్చినట్లు శ్రీ చాకో చెప్పుకున్నారు

పార్టీ పార్లమెంటరీ కార్యవర్గ సమావేశం నాలుగుగంటలసేపు జరిగింది అయినా యీ సమస్యపై వారు ఒక నిర్ణయానికి రాలేక పోయారు

ముఖ్య మంత్రి భవనంలో జరిగిన యీ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మాధవన్ నాయర్ గూడా హాజరైనారు.

సమావేశానికి ముందు, శ్రీ చాకో, శంకర్ గారలు రాష్ట్ర గవర్నర్‌తో విడివిడిగా సంభాషణలు జరిపారు

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ విస్తృత సమావేశం యీ రోజున జరుగుతుంది. ఈ వ్యవహారం తుదిగా ఆ సమావేశంలోనే నిర్ణయమౌతుందని భావిస్తున్నారు.

శ్రీ చాకో నిర్వహిస్తున్న హోంశాఖను ముఖ్యమంత్రికి బదలాయించినట్లు నిన్ననే రాష్ట్ర గెజిట్‌లో ప్రకటించారు. అయితే, మిగతా శాఖలు మాత్రం ప్రస్తుతానికి ఆయనకే వుంటారు

ఫిబ్రవరి 11 వ తేదీన ఢిల్లీలో సమావేశమైన కేంద్ర పార్లమెంటరీబోర్డు ఆదేశం మేరకే ఈ శాఖల మార్పిడి జరిగింది.

ఫిబ్రవరి 13 వ తేదీన ఢిల్లీ నుండి తిరిగి రాగానే శ్రీ చాకో లోపాయికారీగా సాగుతున్న ఈ వ్యవహారాన్ని కొంత మేరకు బహిర్గతం చేశారు. 'పీడ్ ఉద్యమం' జరిగిన దరిమిలా ముఖ్యమంత్రి తన శాఖ లన్నింటినీ తమకు దఖలు పరిచవలసిందిగా కోరినట్లు ఆయన చెప్పుకున్నారు. కేంద్ర హోంమంత్రి శ్రీ నందా స్వయంగానే ఈ ప్రతిపాదన చేసినట్లు ముఖ్యమంత్రి తనకు ఆకస్మికంగా కల్పించారని గూడా శ్రీ చాకో చెప్పారు అయితే తనకు మాత్రం నేరుగా ఆలాంటి ఆదేశమేది అంద లేదని ఆయన చెప్పుకున్నారు.

అవనిగడ్డలో సత్యాగ్రహం

అవనిగడ్డ, ఫిబ్రవరి 17

శ్రీ మండవ వెంకటేశ్వరరావుగారి నాయకత్వాన ఈ నెల 13 వ తేదీన పెద్దప్రోలు గ్రామానికి చెందిన 21 మంది సత్యాగ్రహుల జట్టు అవనిగడ్డ తాలూకా ఆఫీసు ముందు ఎకెటింగ్ జరిపింది.

ఈ సత్యాగ్రహుల దళానికి మాపేదేవి, పులిగడ్డ, అవనిగడ్డ గ్రామాలలో ప్రజలు ఊరేగింపులు జరిపి ఆదర సత్కారాలతో వీడ్కోలిచ్చారు.

విజయవాడలో మరో సత్యాగ్రహ దళం

విజయవాడ, ఫిబ్రవరి 17

అఖిలపక్ష కార్యాచరణ సమితి పిలుపు మనుసరించి ఆదివారం శిస్తురద్దుకు, బందర్ల ఎంపిటీకి ఈ నెల 19 వ తేదీన విజయవాడ పట్టణ యువజన సంఘాధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ శివరావు అప్పారావు నాయకత్వాన 25 మంది సత్యాగ్రహం చేస్తారు ఈ దళం అరండల్‌పేట రామాలయం వద్ద గల కార్యాలయం నుండి బయలుదేరుతుంది

సర్వరాపుపేట

సర్వరాపుపేట, ఫిబ్రవరి 16

తాలూకా వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ దిట్టల మునలయ్య, రైతు సంఘ కార్యకర్త శ్రీ కాట్ర శేషయ్య గార్ల నాయకత్వాన 14 న సర్వరాపుపేట డి వ్యూటీ కలెక్టరు ఆఫీసు ముందు సత్యాగ్రహం జరిగింది ఎవరినీ అరెస్టు చేయలేదు సత్యాగ్రహంలో పాల్గొన్న మిగతా సభ్యులు పేరు హుశేను కట్టా కోటేశ్వరరావు కేతా నారాయణ జూలూరి భూషణం, బద్దూరి వెంకటరెడ్డి

సభలు- సమావేశాలు

తణుకు తాలూకాలోని అన్ని గ్రామముల వంచాయతీల అధ్యక్షులు, రైతులు, రైతు సేవకులు, పట్టాదార్ల సమావేశం 19-2-64 మధ్యాహ్నం 12 గంటలకు తణుకు టౌన్ హాలులో జరుగుతుంది తాలూకాలో ఇంతవరకు జరిగిన రైతు సత్యాగ్రహపోరు సమీక్షించుకొని నూతనకార్యక్రమంలో రైతాంగం పాలుపంచుకుగా జరుపుటకు నిర్ణయించుకోబడునని అఖిలపక్ష రైతు సంఘ కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

సత్యాగ్రహం

(1వ పేజీ తరువాయి)

పేకా రామకోటేశ్వరరావుగారు తాలూకావ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ చేతపూడి దుర్గారావుగార్ల నాయకత్వాన తాలూకా ఆఫీసు ముందు సత్యాగ్రహం జరిగింది.

ఈసత్యాగ్రహులతో మున్సిపల్ కౌన్సిలర్స్ శ్రీయుతులు సాదు హనుమంతరావు, బొరకపూడి దేవదాసు కారుమూరు సుబ్బారావుగార్లు వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ కనుర్తి వెంకటసుబ్బయ్యగారు వున్నారు

ఇసుకపల్లిలోని అపరవీరుల స్తూపంనుండి సత్యాగ్రహులను 500 మంది ఊరేగింపుతో తీసుకువెళ్ళారు వీరితో 50 మంది స్త్రీలు కూడా ఉన్నారు

శాసనసభ్యులు శ్రీ ఈపూరి సుబ్బారావు, శ్రీ కొరటాల సత్యనారాయణ, శ్రీ ఉత్తులెడ్డి శ్రీ రాములుగార్లు ఊరేగింపుకునాయకత్వం వహించారు

గన్నవరం

తాలూకా కమ్యూనిస్టు నాయకుడు, ఆర్యాపురం పంచాయితీ అధ్యక్షుడు శ్రీ అట్లూరి శ్రీమన్నారాయణ నాయకత్వాన 43 గురు గన్నవరం తహసీలు కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు పెదఅవుటపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెసువాది శ్రీ బోయపాటి పాపారావుకూడ ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు వీరితోపాటు ఆ గ్రామ పంచాయితీ అధ్యక్షులు శ్రీ ఇబ్రహీం, మృతవీరులు శ్రీ అన్నే రామారావుగారి భార్య ఆయన సోదరి ఈ సత్యాగ్రహం చేసినవారిలో ఉన్నారు

అంతకుముందు అఖిలపక్ష కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ వై వి కృష్ణారావు సత్యాగ్రహులకు వీడ్కోలు చెప్పారు.

మానుకోట

కాంగ్రెసు నాయకులు శ్రీ పులి పాపిరెడ్డి, కమ్యూనిస్టు నాయకులు శ్రీ వంగ రామయ్య నాయకత్వాన 57 మంది నేడు మానుకోట తహసీలు కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు

అంతకుముందు మానుకోటలో ఊరేగింపు

(మిగత 1 వ కాలంలో)

18 న భీమవరంలో సత్యాగ్రహం

భీమవరం, ఫిబ్రవరి 15

భీమవరంతాలూకాలో మోగల్లు పాలకోడేరు గ్రామాలలోని రైతాంగమంతా ఒక్కరాత్రిన నిలబడి, 18 వ తేదీ లగాయతు భీమవరంలో తాలూకా ఆఫీసు వద్ద సత్యాగ్రహం చేయడానికి సమకట్టారు

మద్యనిషేధానికి ప్రజల అండకలదట

శ్రీ దేశాయ్, దేబర్ ప్రసంగాలు

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 16

మద్యనిషేధానికి దేశంలోపూర్తి ప్రజా సహకారం ఉందని మాజీ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్, మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యు యన్. ధేబర్ నేడిచ్చట ఒక సభలో మాట్లాడుతూ చెప్పారు

అహమ్మదాబాద్ జిల్లా మద్యనిషేధ కార్యప్రచారకుల సమావేశంలో మాట్లాడుతూ యీ విషయం చెప్పారు

దేశంలో మద్యనిషేధంపై పైలిపైటు తీసుకుంటే 80 నుండి 90 శాతం ప్రజలు మద్యనిషేధానికి అనుకూలంగా ఓటు వేస్తారని శ్రీ మొరార్జీ అనగా. మద్యనిషేధానికి మెజారిటీ ప్రజలు అనుకూలంగా ఉన్నారనటంలో తనకు సందేహంలేదని శ్రీ ధేబర్ తెలియజేశారు

మద్యనిషేధాన్ని సడలించాలని కొన్ని రాష్ట్రాలు చేస్తున్న ఆలోచనలను యిద్దరూ విమర్శించారు.

మద్యనిషేధ విరుద్ధనలను కొంతమంది ఉల్లంఘించారని చెప్పి మద్యనిషేధాన్ని రద్దు చేయాలనటంలో అర్థంలేదని శ్రీ దేశాయ్ అన్నారు.

మద్యనిషేధాన్ని సడలించాలని కోరేవారు గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి, పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేయాలనీ, మద్య నిషేధ చట్టం రద్దు చేయడం ద్వారా వారి పరిస్థితులను మరింత అధ్వాన్నపరచటం కోరదగిన దేమో జాగ్రత్తగా ఆలోచించాలనీ, మద్యనిషేధం మూలంగా దేశంలోని మహాళలకానికి జరిగిన మేలును గురించి కూడా పరిశీలించాలనీ శ్రీ ధేబర్ చెప్పారు

మద్యనిషేధం విషయంలో ఉన్నతవర్గాలు సరిగా అర్థం చేసుకోకపోవటంవలన ప్రజల మనస్సులలో గందరగోళం ఏర్పడుతోందని కూడా శ్రీ ధేబర్ చెప్పారు.

మద్య నిషేధం తమకు ఒక ముఖ్య సూత్రమనీ, దేశంలో పూర్తిగా గట్టిగా అమలు జరిపుతామని రాజకీయ కార్యకర్తలు, ప్రజా నాయకులు, అధికారంలో ఉన్నవారు ఒకేగొంతుకతో ప్రకటించటం అవసరమనికూడా శ్రీ ధేబర్ చెప్పారు ఇది చేసినట్లయితే మద్యనిషేధ చట్టం అమలు జరపటంలో ప్రస్తుతం వస్తున్న అనేక సమస్యలు తేలికగా పరిష్కారం కాగలవనికూడా చెప్పారు.

మద్యనిషేధం ఒక నైతిక సమస్యే కాదనీ ప్రజా ఆరోగ్యం, పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి సంబంధించిన విషయమనీ శ్రీ దేశాయ్ చెప్పారు

మద్యనిషేధం ప్రాముఖ్యతను కొంతమంది గుర్తించనందుకు తన విచారాన్ని వ్యక్తపరచి స్వాతంత్ర్య సంపాదనాన

సర్వే డిపార్ట్‌మెంట్ కాంపిటీషన్ టెస్ట్

హైద్రాబాద్, ఫిబ్రవరి 17

సర్వేడివార్డ్‌మెంట్ కాంపిటీషన్ టెస్ట్‌లో ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు

252 478 478 620 634 638 639 644 1037 1062 1488 1673 1681 1682 1683 1875

వేలం నోటీసు

1964-65 వ సంవత్సరంనకు పశ్చిమ గోదావరిజిల్లా పీలేరు ఎంపాయితీ వారపు సంత మరియు రోజువారీసంతలు తి29-2-64వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పంచాయితీ ఆఫీసులో ఎదట ఎంపాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని వేలం చేయబడును వారపుసంత మార్కెట్టుకు రు 500/- రోజువారీ మార్కెట్టుకు రు 100/- ధరావతు కట్టవిదే ఎవరున్నూ పాటలో పాల్గొనవారు మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకోనగలను

(సం) కె వెంకట ఎబ్బయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

నేలు నోటీసు, మరియు కెండరు నోటీసు

ఉండి ఎంపాయితీ తాలూకు మంగళవారం వారపుమార్కెట్టు రోజువారిమార్కెట్టు కాట్లు స్టాండు, స్లాటర్ హౌస్, వారపు సంతలోని దుకాణ, పేడ పాలుపరి పాలు 1964-65 సంవత్సరం దస్తుదువసూలుచేయు హక్కును తి 27-2-64 సంగరం గురువారం మధ్యాహ్నం 2-0 గంటల లగాయతు పంచాయితీఆఫీసులో బహిరంగవేలము చేయబడును. సదరు కాలం వరకుల వగయిరాలు ఆఫీసు పనిచేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

2. ఉండి పంచాయితీకి రబ్బిష్‌కాట్టుకు 1964 సం॥ రం ఏప్రిల్ 1 నుండి 1965 సం॥ రం॥ మార్చి 31 వ తేదీ వరకు యెద్దును పల్లలు చేయుటకు నెలవరి రేటుకు సదరు 27-2-64 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు పంచాయితీ ఆఫీసులో ఈ దిగువ పంకతము చేసిన వారివలన నీట్టు కెండర్లు తీసుకొనబడును. కెండరు ధరావతు రు 10/- లు.

3. ఉండి పంచాయితీ ఆర్డినరీ స్ట్రీటు టైటింగునకు తి 1-4-1964 నుండి తి 31-3-1965 వరకు తెల్లకిర్సనాయిలు, అగ్గిపెట్టెలు (సుర్రపుతెక్కి) హోత్సలబట్టలు పల్లయిచేయుటకు, కెండరు ధరావతురు10/లు

నోటు పై రెండుమూడు అంశములకు కెండరు వివరములు కావలసినవారు పంచాయితీ ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును సదరు కెండర్లు ఆదేరోజున సాయంత్రం 4-30 గంటలకు అప్పటికి హాజరైన కెండరుదారుల యెదుట తెరువబడి పల్లిషీ చేయబడును.

(Sd) ఆర్. వి యస్. కృష్ణంరాజు
యెగ్జిక్యూటివు ఆఫీసరు

పింప్రి మందుల ఫ్యాక్టరీలో సామూహిక నిరశనవ్రతం

నిర్వాహకుల అక్రమ వైఖరికి నిరసన

పూనా, ఫిబ్రవరి 17

పింప్రిలోని హిందూస్థాన్ యాంటిబయోటిక్స్ ప్రభుత్వ రంగంలోని ఔషధాల పరిశ్రమలోని 13,000 మంది కార్మికులు నిన్న ఇక్కడ 12 గంటలపాటు సామూహిక నిరాహార వ్రతం జరిపారు

హిందుస్తాన్ యాంటి బయోటిక్స్ మజ్దూర్ సంఘ్ (ఇంటిపెండెంటు సంస్థ) నాయకత్వాన యీ కార్మికులు కొద్దిమాసాలుగా తమకోర్కెల కోసం ఆందోళన చేస్తున్నారు

100 మంది స్త్రీలతో సహా, పూనాలోని వివిధ కార్మికసంఘాల ప్రతినిధులుగూడా యీ సామూహిక నిరశనవ్రతంలో పాల్గొన్నారని సంఘ్ కార్యదర్శి ప్రకటించారు

బొంబాయి పారిశ్రామిక ట్రిబ్యునల్ పంపే కార్మికుల వేతనాల స్కేళ్లు, అధికదరల అలవెన్సుల విషయంలో యిచ్చిన తీర్పుపై కంపెనీ నిర్వాహకులు సుప్రీంకోర్టుకు అపీల్‌చేశారు

12 గంటలపాటు సాగిన నిరాహార వ్రతం అనంతరం యూనియన్ ఆధ్వర్యాన ఒక పెద్ద బహిరంగసభ జరిగింది. ఈ సభకు అధ్యక్షత వహించిన శ్రీ కె ఎన్ ఎడ్కె తమ ప్రసంగంలో ప్రభుత్వరంగంలోని పరిశ్రమలన్నింటి కంటే చాలా బాగా నిర్వహించబడుతున్నట్లు పింప్రీ ఫ్యాక్టరికి పేరు ప్రతిష్ఠ లొచ్చాయని, ఇందుకు పనివారు తమ విధులను గుర్తించి, అత్యంత బాధ్యతతో తమ పాత్రను నిర్వర్తించడమే కారణమని అన్నారు.

పూనా ప్రాంతంలోని యితర కార్మికఇతర కార్మిక సంఘాల ప్రతినిధులుగూడా పింప్రి నిర్వాహకుల అక్రమ వైఖరిని నిరసిస్తూ మాట్లాడారు.

కార్యవర్గ నిర్ణయంపై మెహతా అనుకూల వర్గంవారి వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

పి. యస్ పి లో ఆశోకమెహతా సభ్యత్వానికి జాతీయ కార్యవర్గం స్వస్తిచెప్పినా ఆయన లేవనెత్తిన సమస్యలు అంతం కాలేదని ఆశోకమెహతా అనుకూలవర్గానికి చెందిన 7 గురు ముఖ్యులు నేడొక ప్రకటన చేశారు

జాతీయ కార్యవర్గంచేసిన నిర్ణయం ఫలితంగా, ఆశోక మెహతా పార్టీ సభ్యత్వంకంటే అతి ముఖ్యమయిన సమస్యలు తలెత్తాయని వారి ప్రకటనలో పేర్కొన్నారు

జాతీయ కార్యవర్గ సమావేశానంతరం మెహతా అనుకూలురయిన సభ్యుల సమావేశం ఈనేలఉదయం జరిగింది

ఆయన లేవనెత్తిన దేశసమస్యలు అలాగే వున్నాయి ఆ సమస్యలు నిజానికి తీవ్రమయ్యాయి.

రాజకీయంగా రెండు ధోరణుల వెనుక ప్రజలు కేంద్రీకృత మవుతున్నప్పుడు కాలం తీరిన సిద్ధాంత వైఖరులను అంటిపెట్టుకొని ఆ ఎరిణామాన్ని ఆపుచేయగలమా అనే దానికి సమాధానం ఏమిటని వారు ప్రశ్నించారు

ప్రస్తుత పరిణామదశలో ప్రజాస్వామిక సోషలిజంపట్ల విశ్వాసమున్న వారందరిమధ్య ఫలప్రదమైన చర్చలు అవసరమనీ, ఆటువంటి ఆశయసాధనకు అవసరమయిన మంచి పరిపాలన యంత్రాంగాన్ని దేశంలో నెలకొల్పవలసిన అవసరం గలదని వారు పేర్కొన్నారు. . . .

ఈ విషయమై అన్ని స్థాయిలలో పార్టీ సభ్యులు చర్చలు జరిపి, ప్రస్తుత పరిస్థితులలో కాలానుగుణమైనట్టి, గణనీయమైన పాత్రను వహించాలని కోరారు.

శ్రీ సి.పి. తైవారి రాజీనామా

అశోకమెహతాపార్టీ సభ్యత్వానికి స్వస్తి చెప్పనందుకు నిరసనగా, మధ్యప్రదేశ్ శాసన సభ సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ చంద్రప్రకాశ్‌తైవారి తన పదవికి రాజీనామా యిచ్చారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యత్వానికికూడా ఆయన రాజీనామా యిచ్చారు. ఈ నిర్ణయాన్ని ఆయన ప్రకటిస్తూ అశోక మెహతా పార్టీ సభ్యత్వానికి స్వస్తి చెప్పటంవల్ల పార్టీకి పెద్ద దెబ్బతగిలిందన్నారు

బేషర్తుగా పి.యస్‌పి. సోషలిస్టు పార్టీల లీనం ప్రతిపాదనకు పి. యస్. పి. కార్యవర్గం హర్షం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

తమ ఉభయపార్టీలు బేషర్తుగా విలీనంకావడానికి సమ్మతిస్తూ సోషలిస్టుపార్టీ చేసిన ప్రతిపాదనకు నిన్న యిక్కడ సమావేశమైన ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం తన హర్షాన్ని ప్రకటించింది

అయితే, యీ విలీనీకరణను తుదిగా ధృవీకరించే బాధ్యత ఉభయ పార్టీల జాతీయ మహాసభలదే కాగలదని కూడా స్పష్టం చేసింది.

తమ పార్టీ చైర్మన్ శ్రీ యస్ యం జోషీ సమావేశకర్తగా యీ సమస్యపై సంప్రదింపులు కొనసాగించేటందుకు కార్యవర్గం ఒక ఉపసంఘాన్ని యేర్పాటు చేసింది

ఈ వారం లోగ్నో లో సమావేశమైన సోషలిస్టుపార్టీ కార్యవర్గం, బేషర్తుగా తమ ఉభయ పార్టీలు విలీనం కావాలంటూ శ్రీ లోహియా చేసిన ప్రతిపాదనను ఆమోదించింది. ఇందుకోసం వారుగూడా ఒక ఉపసంఘాన్ని నియమించారు.

విలీనీకరణకు ముందుగా రెండుపార్టీలు రద్దుకావాలంటూ ప్రజాసోషలిస్టుపార్టీ యింతకు ముందు సూచిస్తూ వచ్చింది ఉభయపార్టీల నియమావళులద్వైస్థ్యా యిదే సబబైన సాదనఅనీ, అలా చేసినప్పుడు ఒకపార్టీ మరోపార్టీలో విలీనం చెందడంఅనే సమస్యఉత్పన్నం కాదని పోగలదని ఎరిలీకలు భావిస్తున్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ మహాసభ ఏప్రిల్‌మాసంలో రాయ్‌పూర్‌లో జరుగనున్నది.

గత చరిత్ర

1962 లో జరిగిన సాధారణ ఎన్నికలలో ఉభయ పార్టీలు బాగా దెబ్బతినడంతో ఐక్యత కోసం ప్రతిపాదనలు ప్రారంభమైనవి.

1962 సంవత్సరం చివరలో ఉత్తరప్రదేశ్ శాసనసభలోని ఉభయ పార్టీల శాసనసభ్యులు యునైటెడ్ సోషలిస్టు పార్టీ అని పేరుతో వ్యవహరించ నారంభించారు అయితే, సోషలిస్టు పార్టీ ఈ సభ్యతను నిరాకరించింది తమ పార్టీ ఎన్నికల ప్రణాళిక ఆధారంగా మాత్రమే ఐక్యత సాధ్యమని పట్టుదల వహించింది.

ఆ తదుపరి ఉభయ పార్టీల మధ్య వివిధ దశలలో సంప్రతింపులు జరిగాయి భాషా సమస్యపైన, రిజర్వేషన్‌ల సమస్యపైన ఏకీభావానికి రాలేకపోవడంతో గత సంవత్సరం ఫిబ్రవరిలో యీ సంప్రతింపులు భగ్నమైనాయి

అంతకు ముందు 1957లో శ్రీ జయప్రకాష్ నారాయణ్‌కూడా ఈ సమస్యపైనే డాక్టర్ లోహియా రాయబారాలు జరిపారు అదేలో శ్రీ లోహియా, తమపార్టీ విధాన ప్రకటనను, కార్యక్రమాన్ని ప్రజాసోషలిస్టుపార్టీఆమోదించి తీరాలని పట్టుబట్టడంతో ఆ కృషి విరమించింది.

సైప్రస్‌కు బ్రిటన్ అదనపు బలాలు

లండన్ ఫిబ్రవరి 16

బుల్‌పోర్టులోని సైనిక స్థావరం నుండి బ్రిటన్ తన సైనిక బలాలను సైప్రస్‌కు ఎంపటం రేపటి నుండి ప్రారంభమవుతుందని రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధి నేడు తెలియచేశారు

కల్లోలిత ప్రాంతాలలో సత్వర చర్యలు గైకొనేందుకు వీలుగా సైప్రస్‌లోని అనేక ప్రాంతాలలో సైనిక శిక్షణలను ఏర్పాటు చెయ్యనున్నట్టుకూడా ఆయన తెలియచేశారు

సైప్రస్‌లో బ్రిటిష్ సైనిక సంచారాన్నిగ్యారంటీ చేసేందుకు అదనంగా టాంకులను ఎంపనున్నట్టు ఆ ప్రతినిధి చెప్పారు

ఇస్కెందరన్‌లో టర్కీనానికి విన్యాసాలను కొనసాగిస్తున్నట్టు అ దేశరక్షణ మంత్రి ఇస్మాయిల్ సాంఎన్ నేడు తెలియచేశారు. ఎంత కాలం వరకు ఈ విన్యాసాలు జరుపుతారన్న ప్రశ్నకు, అది పరిస్థితిపైన ఆధారపడిఉంటుందని ఆయన సమాధాన మిచ్చారు

మకారియోస్ హెచ్చరిక

బెదరింపులకుగాని ఒత్తిడులకుగాని, బెదరించి లొంగదీసుకోవాలనే విధానానికిగాని సైప్రస్‌లోని గ్రీకు జాతీయులు లొంగరని, ఎటువంటి దుర్మార్గమణనైనా ధైర్యంతో, కృతనిశ్చయంతో పోరాడితీరుతారని సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ నేటిరాత్రి ఉద్ఘాటించారు

విదేశ సైనికశక్యం ప్రమాదం వున్నదని, దేశంలో అరాజక కార్యకలాపాలు సాగుతున్నాయని ఆయన తన రేడియో సందేశంలో తెలియజేశారు

సైప్రస్‌లో శాంతి పునరుద్ధరణకుగాను కొన్ని నిర్దిష్ట చరతులతో సైనిక బలాలను సైప్రస్‌లో ఉంచటానికి తనకు అభ్యంతరం లేదని అయితే గ్రీకు, టర్కీ జాతీయులకు సామరస్యంగా జీవించాలనే కోరిక లేనపుడు ఎంతటి సైనిక బలమైనా తన కర్తవ్యాన్ని నిర్వహించలేదని ఆయన అన్నారు.

బలప్రయోగంతో ఒక పక్షంవారు మరొక పక్షంపై తమ అభిప్రాయాలను రుద్దటం అసాధ్యమని మకారియోస్ అన్నారు.

భద్రతా సంఘంలో సైప్రస్ సమస్యను ప్రవేశపెట్టాలనే బ్రిటన్ ప్రయత్నాన్ని టర్కీ బలపరచవచ్చునని తెలుస్తూంది.

యూథాంట్ ప్రకటన

సైప్రస్ సమస్యకు సంబంధించిన అన్ని దేశాలు బరాన నిర్వహించవలసిన కర్తవ్యంపై తమలో తాము ఒక అంగీకారానికి రాకుండా సైప్రస్ సమస్యను భద్రతా సంఘం ముందుకు తీసుకుపస్తారని తాను భావించటంలేదని బరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్ నేడు పత్రికా విలేకరులకు తెలియచేశారు.

ఇప్పటికి తన కందిన సమాచారాన్నిబట్టి సైప్రస్‌లోని పరిస్థితి ఎలా ఉందన్న ప్రశ్నకు యూథాంట్ సమాధాన మిస్తూ ఉద్రిక్తతగా ఉన్నదని అన్నారు.

ఎకోషియాకు 28 మైళ్ళ దూరంలో సైప్రస్‌లో గ్రీకు, టర్కీజాతీయుల మధ్య నేడు కూడ కాల్పులు జరిగాయి.

ఇంతకు ముందు ఇదే గ్రామంలో ఘర్షణలు రేగగా గతరాత్రి సంప్రతింపులుద్వారా కాల్పుల విరమణ జరిగింది. తిరిగి నేడు కాల్పులు ప్రారంభమయ్యాయి.

మంగుళూరులో 144 వ సెక్షన్

మంగుళూరు, ఫిబ్రవరి 16

మంగుళూరు పట్టణంలోని హంపన్‌కట్ట చుట్టుపట్ల రెండువందల గజాలదూరంలో సభలు, సమావేశాలు నిషేధిస్తూ మజిస్ట్రేట్ నేడు 144 సెక్షన్‌క్రింద ఉత్తరువు జారీచేశారు. ఈ ఉత్తరువు వారంరోజులపాటు అమలులో ఉంటుంది

మంగుళూరులోని పెద్ద హోటల్‌లో పనిచేసే కార్మికులు గత కొద్ది రోజుల నుండి సమ్మె చేస్తున్నారు ఈ హోటల్‌కు ఎట్టణంలో వివిధ ప్రాంతాలలో 8 బ్రాంచీలు ఉన్నాయి ఈ హోటల్ హంపన్ కట్టా కేంద్రంలో ఉంది

ఈ హోటలువద్ద నినాదాలిస్తూ గత శుక్రవారంనాడు ప్రదర్శన చేసినందుకు 57 గురు కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు

ఈ ఉత్తరువు జారీచేసినందుకు నిరసనగా మునిసిపల్ కౌన్సిలర్, జిల్లా జనసంఘ్ అధ్యక్షులు శ్రీ సి కె కామత్ నేడు నిరశనవ్రతం ప్రారంభించారు.

కాశ్మీరు సమస్యపై పాక్ మంకుపట్టు

బరాస ఫిబ్రవరి 16

అన్ని పక్షాలకు ఆమోదకరంగాఉండే అభిప్రాయానికి అచ్చి భద్రతాసంఘంలో కాశ్మీరుపై సాగుతున్న ప్రస్తుత వాదోపవాదాలను అంతం చేయాలన్న భద్రతాసంఘ సభ్యదేశాల ప్రయత్నాలను పాకిస్తాన్ ద్రోహించింది

భద్రతా సంఘ అధ్యక్షుడు తదితర సభ్య దేశాల ప్రతినిధులు తమ సంప్రదింపులలో చేసిన సూచనలు తమకు ఏమాత్రం ఆమోదకరంకాదని పాకిస్తాన్ తెలియచేసినట్టు విశ్వసనీయ వర్గాలు తెలియచెప్తున్నాయి

భద్రతాసంఘ పాత తీర్మానాల ప్రాతిపదికగా భారతదేశంతో సంప్రదింపులు జరపాలనే పాకిస్తాన్ మంకుపట్టు అందరినీ సంతృప్తిపరచలేకపోయింది. చివరి నిముషంలో ఏదో హామీ పుట్టిస్తే తప్ప పాకిస్తాన్ చిట్టి తీర్మాన్నిక దానికిప్రదేశపెట్టవచ్చునని తెలుస్తూంది ఓటింగుకు పెట్టవలసిందిగా తన స్నేహితులలో ఒకరిని పాకిస్తాన్‌కోరుతుంది

కాదనీ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం అవటం మూలకంగా మొత్తం భారత దేశానికి సంబంధించిన విషయమని కూడా శ్రీ పరూకీ తెలియజేశారు.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఆధునికీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

ఖాదీ గ్రామీణ పరిశ్రమల్లో అధునాతన సాంకేతిక పద్ధతులను ఉపయోగించవలసిన అవసరం ఎంతైనా కలదని కేంద్ర మంత్రి లాల్ బహదూర్‌శాస్త్రి నేడిక్కడ నొక్కి చెప్పారు

కళాత్మకవృత్తిలో, గ్రామీణ పరిశ్రమలు అభివృద్ధి విషయంలో పోటీపడలేవని స్వల్పాదాయ వర్గాలకు ఉపయోగకారిగాఉండే గ్రామీణ పరిశ్రమలపట్ల చిన్నచూపు తగదని అన్నారు.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ప్రదర్శనకొక దానికొక్కడ ఆయన ప్రారంభోత్సవంచేస్తూ 'ఖాదీ, గ్రామీణ పరిశ్రమలకిచ్చే ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం తమకిస్తే, తాము ఉత్పత్తిని బాగా పెంచగలమని మిల్లు యజమానులు అనటం వారి పొరబాటు ఆలోచనకు తార్కాణమని అన్నారు

ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు కల్పిస్తున్నటువంటి ఉద్యోగవసతిని ఫ్యాక్టరీలుకల్పించలేవని ఆయన అన్నారు

తణుకు శానిటరీ ఇన్‌స్పెక్టరుచర్యలు

తణుకు, ఫిబ్రవరి 17

ఈనెల 15 వ తేదీన మున్సిపల్ వర్కర్సు డ్యూటీలో చేరుటకు 6 గం॥ లకే వచ్చి మస్తరు వేయించుకొనుచుండగా కొంతమందికి మస్తరు వేయ నిరాకరించగా యూనియన్ అధ్యక్షులు శ్రీ పెదిరెడ్ల భూలోకంగారు వెళ్ళి ఇన్‌స్పెక్టరు శ్రీ నాదెళ్ళ సుబ్రహ్మణ్యం గారిని ఇటువంటి అక్రమాలు చేయవద్దు అని చెప్పారు. అప్పుడు శానిటరీ ఇన్‌స్పెక్టరు అధ్యక్షుని దూషించాడు. దీనికి మున్సిపల్ వర్కర్స్ 100 మంది నిరసన ప్రదర్శన చేయగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారు కలుగజేసికొని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌చే క్షమాపణ ఇప్పించగా వర్కర్స్ శాంతియుతంగా ఎవరి పనులకు వారు వెళ్ళిపోయినారు.

సరిహద్దు పోరాటాన్ని విరమిస్తూ సోమాలియా ప్రకటన

మొగదిషు, ఫిబ్రవరి 16

ఇథియోపియా సరిహద్దు పొడవున పోరాట విరమణకు సోమాలియా ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసిందని అధికార ప్రకటన వెలువడింది.

ఇథియోపియా దాడులకు వ్యతిరేకంగా రక్షణ సందర్భంలో మినహా ఎట్టి పరిస్థితులలో కాల్పులు జరపరాదని సరిహద్దు సైనికులను సోమాలియా ప్రభుత్వం ఆదేశించింది.

వెనువెంటనే పోరాట విరమణ జరపవలసిందిగా ఇథియోపియా, సోమాలియా దేశాలకు దార్ - ఇ - సలాంలో సమావేశమవుతున్న ఆఫ్రికా సమైక్య సంస్థ మంత్రులు శుక్రవారం రాత్రి ఏకగ్రీవంగా విజ్ఞప్తిచేశారు.

కొంత కాలంగా ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు తీవ్రమయ్యాయి.

శనివారం రాత్రినుండి ఇథియోపియాలోని సోమాలియా సరిహద్దులలో ఏ విధమయిన పోరాటంజరగలేదు పోరాటవిరమణను ఉభయ ప్రభుత్వాలు అంగీకరించాయి

సోమాలియా రాజధాని మొగదిషులో నేడు అమెరికా వ్యతిరేక నినాదాలతో పెద్ద ప్రదర్శన జరిగింది. ప్రదర్శనను చెదరగొట్టటానికి ప్రభుత్వం పోలీసులను పిలిపించింది 20 మంది ప్రదర్శకులను పోలీసులు అరెస్టు చేశారు

పోరాటవిరమణ జరగబోయేముందు పాధ్యమయినంత ఎక్కువగా సోమాలియాను నష్టపరచటానికి ఇథియోపియాఒడిగట్టుతున్నట్టు సోమాలియా అధికారవర్గాలు తెలియచేస్తున్నాయి.

స్త్రీలకు ఉచిత సెకండరీ విద్య

భోపాల్, ఫిబ్రవరి 16

స్త్రీ విద్య వెనుకబడి ఉండటానికి కారణాలను పరిశీలించే కేంద్రప్రభుత్వంకమిటీ, ఇతర విషయాలతోబాటు సెకండరీవిద్యావిధానంవరకు ఉచితంగా స్త్రీ విద్య గరపాలనే సూచన చేసినట్లు కమిటీ అధ్యక్షులు శ్రీ ఎం. భక్తవత్సలం నేడిచ్చట వెల్లడించారు

ఈ కమిటీ తన వివేచికను వచ్చే మాసంలో సమర్పిస్తుందినుమంటున్నట్లు కూడా ఆయన తెలియజేశారు

రెండురోజులపాటు జరిగే మధ్యప్రదేశ్ ఉన్నత సెకండరీ విద్యాబోర్డు మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ, స్త్రీలకు ఉచితంగా విద్య గరపటానికి వనరులు చూడవలసిఉందని శ్రీ భక్తవత్సలం చెప్పారు దెబ్బై శాతంమంది స్త్రీలకు ఉచిత సెకండరీ విద్యా విధానం కలిగించాలంటే అనేక లక్షల రూపాయలు అవసరమవుతున్నాయి

ప్రాథమిక దశలో బాలురకు, బాలికలకు వ్రత్యేక పాఠశాలలు ఉండటం మంచిదేనని, పై స్థాయిలో మాత్రం సహవిద్య అనుమతించవచ్చునన్నారు

ఉన్నత సెకండరీ విద్యావిధానానికి మద్రాసు ప్రభుత్వం సమస్యలేదని మద్రాసు రాష్ట్రంలోని విద్యార్థులలో మూడో వంతు విద్యార్థులు మాత్రమే ఉన్నత విద్యకు వెళ్తారనీ, అందువలన వారిపై భారంచేయటం ఎందుకుకని శ్రీ భక్తవత్సలం ప్రశ్నించారు.

ప్రభుత్వమూకీభావం

(2 వ పేజీ తరువాయి)

బ్బంగా వుండి దానికి ఆమోదం తెలుపడం విదేశాలలో మన ప్రతిష్ఠను నష్టపరుస్తూంది

మనం ఈ విషయంతో పూరుకోకపోతే భద్రతా సమితిలో కాశ్మీర్ సమస్య చర్చకు వచ్చినప్పుడు సామ్రాజ్య వాద ప్రభుత్వాలు మనమీదదెబ్బ తీస్తాయనీ, అందుచేత పూరుకుండామని సలహాలిచ్చేవారు ప్రభుత్వానికి సన్నిహితులయిన వర్గాలలో కొందరున్నారు.

నిజానికి జరిగిందేమి, హిందూ మహాసముద్రంలోకి నౌకాదళాన్ని పంపేటందుకు అమెరికా తీసుకొన్న నిర్ణయాన్ని గట్టిగా కాదనలేక పోవడంచేత సామ్రాజ్యవాదులకు అమాయి చిక్కింది. భద్రతా సమితిలో గతంలో కన్న గిట్టిగా మనని దుయ్యబట్టారు.

వాయిస్ ఆఫ్ అమెరికా

ఆలిండియారేడియో - వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం మూసిపోయింది. "ఆ వ్యవహారం ఇంచుమించు ముగిసినట్లే 'నని వార్తా-ప్రచారశాఖామంత్రి ప్రకటనకూడా చేశారు.

ప్రజావాణి విజయం పొందింది ఈ వ్రాస్మిషనుమీద వాయిస్ ఆఫ్ అమెరికా ప్రసారాలు జరగని పద్ధతిలో తప్ప ఆ ఒప్పందం విషయం ఆలోచించదలచనట్లు భారత ప్రభుత్వం అమెరికాకు తెలిపిందని కూడా ఆయన అన్నారు

సరి అంతతో ఆ వ్యవహారం ముగిసింది."

కాని ఈ అవమానకరమయిన ఒప్పందం చేసుకోడానికి కారకులైన పుద్యోగులనూ, ఇతర బాధ్యులనూ శిక్షించాలని పార్లమెంటులోకోరారు.

తటస్థవిధానాన్ని కాపాడుకోవడం ఈనాడు భారత ప్రజల కర్తవ్యం. వారు వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందాన్ని త్రోసివేయగలిగారు హిందూ మహాసముద్రంలోకి సప్తమ నౌకాదళాన్ని పంపించేటందుకు అమెరికా చేసిన నిర్ణయం మన తటస్థ విధానానికి ఎంతో పెద్ద ప్రమాదం తెచ్చి పెడుతుంది

వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందాన్ని భగ్నపరచడం వలన కలిగిన ఉత్సాహంతో సప్తమ నౌకాదళం రాకకు వ్యతిరేకంగా ప్రజాపుద్యమాన్ని నిర్మించాలి.

తటస్థ రాజ్యాల సభ

ఈ ఏడాది సెప్టెంబరు ప్రాంతంలో తటస్థ రాజ్యాల సమావేశం జరుగుతుందని అధికారిత్యా ప్రకటించబడింది సన్నాహక కార్యక్రమం ప్రారంభ మయింది ఇకో శుభసూచన మనదేశంయొక్క తటస్థ విధానాని కిది ఎంతో ప్రోత్సాహకరం.

ఈ సమావేశాన్ని భారత ప్రభుత్వం గట్టిగా బలపరుస్తూంది. బల్గేరియా, యుగోస్లావియాకూ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ వెళ్ళారు. అసమావేశం ఎందుకు ఎవరుపాల్గొనాలి:-అనే సమస్యలపై స్థూలంగా ఒక అభిప్రాయానికి రాగలిగారు

మరో బాండుంగ్ సమావేశం జరగడానికి భారతదేశం వ్యతిరేకంకాదని, రెండో బాండుంగ్ సభ తటస్థ రాజ్యాల సభకు పోటీకాదని ప్రభుత్వంచేసిన విస్పష్టమైనప్రకటన హర్షదాయకం. ఆఫ్రికా - ఆసియా దేశాలలో భారతదేశం యొక్క స్థితి బాగుపడడానికి ఆ విధానమే అనుసరణీయమని న్యూఏజ్ ఇతఃపూర్వమే వ్రాసింది.

[న్యూఏజ్, ఫిబ్రవరి 16]

పెండ్లి కానుక

ఏలూరు తూర్పువీధి యువజనసంఘ కార్యకర్త శ్రీ మహూరుతు తరరావు వివాహ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ నిధికి రు 15 ల కానుకను యిచ్చారు

ఈ సామెత విన్నారా?

స్థూళ్లులేని పూళ్లెందుకు?
శ్రీ గిరిజాగైడ్సులేని
స్కూళ్లెందుకు?

ఆటోమోటివ్

పార్లో 1906 మోడలు, మంచి కండిషన్‌లో వున్న 193 వీల్‌బేస్ బస్ మద్రాసులో అమ్మకమునకు వున్నది. సంప్రతించండి: త్యాగరాజన్, 1/30 వీరప్పన్ వీధి మద్రాసు-1.

ఏజెంట్లు కావలెను

మా యొక్క 'వెనీస్' వాచీలు, స్టైంపీసులకు అర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లుకావలెను. ప్రతివాచీకి రు 20/- కమీషను యివ్వబడును ఉచిత క్యాటలాగు మరియు కమీషను షరతులకు వ్రాయండి.

VENICE WATCH SERVICE
P B No 3623
Girigaum, Bombay-4

INSIST ON GEECO MOTORS TRADE MARK

మా ఉత్పత్తులు

మోటార్లు.
సింగిల్‌ఫేజ్ - ¼ నుండి 2 హెచ్. పి.
త్రీ ఫేజ్ - 1 నుండి 20 హెచ్ పి
(అన్ని ఆర్. పి యం)
సెంట్రి ఫ్యూగల్ పంపులు
మోటారు మరియు బెల్ట్‌డ్రైవ్ రిలీఫ్ ఫుల్లీలు పారిశ్రామిక అవసరాలకు
సింగిల్ & డబుల్ ఆరమ్
రిప్రజెంటేటివులు లేనిచోట్ల ఏజెంట్లు కావలయును.
తయారీదారులు
సెంట్రల్ ఇంజనీరింగ్ వర్క్స్
వాకర్ రోడ్, కోయంబత్తూరు - 9
బ్రాంచి: 316, తంబుచెట్టివీధి, మద్రాసు

హెచ్చుపంటలు పండించి

బహుమతులను పొందండి

మాచే తయారు చేయబడిన రసాయనపు ఎరువుల మిశ్రమాలను వుపయోగించి హెచ్చు పంటలు పండించిన పశ్చిమగోదావరి జిల్లాలోని రైతులకు పాండ్రవ్యవసాయ (I A D. P) శాఖవారి శిఫార్సుపై బహుమతుల నివ్వడానికి నిర్ణయించినామని తెలుపుటకు సంతోషపడుచున్నాము

ఇట్లు,
పశ్చిమగోదావరిజిల్లా కో - ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్, ఏలూరు.



ఇంక యథావిధిగా వర్షాలు కురియును!

భాను! సహజంగా వర్షాకాలం వక్రమంగా అరంభ మగును కాని ఒక్కొక్క స్థలమందు సకాలంలో కావలసినప్పుడు వర్షముకురిస్తేనే వ్యవసాయానికి లాభకరం కిర్లోస్కర్ ఎన్ డబ్లియు 2 పంపు సహాయమున మీ అగత్యకాలపారం పీటి వరవరవేసి రూడిగా పంట సమృద్ధిని పొందండి ఈ పంపు ఎక్కువ పీటిని పీల్చగలిగినప్పటికిన్ని విద్యుచ్ఛక్తిగాని లేక మానెగాని అర్థు తక్కువ యగును కి హెచ్ పి ఇంజన్ జోడించిగాని లేక బెల్టువల్ల నడపబడిగాని దీని వాడవచ్చును

ఎన్ డబ్లియు 2 పంపు
సైజు 3"x 2½"
మోటార్ 3 మరియు 5 హెచ్ పి

STUSA KTI 12/63

కిర్లోస్కర్

కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్‌వాడి జిల్లా సాంగ్లి.

బ్రాంచి ఆఫీసు
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్ 338/2&3, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ (ఆం. ప్ర)

"అర్థరహితమైన కామన్‌వెల్త్ సంబంధాలు"

కాశ్మీర్ సమస్యపై బ్రిటిష్ వైఖరికి పి. యస్. పి. ఖండన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

ప్రస్తుతం భద్రతా సంఘంలో కాశ్మీరు సమస్యపై జరుగుతున్న చర్చలో బ్రిటిష్ బోర్డు ప్రభుత్వం తీసుకున్న భారత వ్యతిరేక విధానం పట్ల, నేడిచ్చట సమావేశమైన ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో తమ తీవ్ర అసమ్మతిని తెలియ జేశారు కామన్‌వెల్తు సంఘం అర్థంలేని సంబంధం అని కూడా వర్ణించారు

భారతదేశం మీద పాకిస్తాన్ దురాక్రమణ జరిపిందని ఏడు సంవత్సరాల క్రితం భారత దేశం భద్రతా సంఘానికి ఫిర్యాదు చేసినప్పటికి, కొన్ని దేశాలు అవలంబించిన అసహాయ విధానాల వలన పరిష్కారమార్గం కనుగొనటంలో ప్రపంచ సంస్థ విఫలమైనందుకు కార్యవర్గం మరొక తీర్మానంలో తమ విచారాన్ని వ్యక్త పరిచింది

శ్రీనగర్‌లో ఇటీవల మహమ్మద్ ప్రవక్త పవిత్ర శరీరం అంతర్ధానమయిన విషయం ప్రస్తావించి, ఈ సంక్షోభం పరిష్కరించటంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబించిన వి